సాక్షి 24|7

సిద్దిపేట

మంగళవారం 2-1-2018



కోమటి చెరువు వద్ద యువతుల సెల్ఫీ

సాగర తీరంలో..

సాయంత్రం వేళ బోట్ షికారు

జిల్లాలో నూతన సంవత్సర వేడుకల సంబరం అంబరాన్ని అంటింది. సిద్దిపేట మినీట్యాంక్ కోమటిచెరువు వద్దకు ప్రజలు భారీగా తరలివచ్చి సందడి చేశారు. సెల్ఫీలు తీసుకుంటూ.. శుభాకాంక్షలు చెప్పకున్నారు. - ఫొటోలు: కె.సతీష్, స్టాఫ్ ఫొటోగ్రాఫర్, సిద్దిపేట



వాహనాన్ని పరిశీలిస్తున్న ఏఎన్ఎం(ఫైల్)

కొత్త రెక్కలు

- ఏఎన్ఎంలకు త్వరలో ద్విచక్రవాహనాలు
- 'రెక్కలు' పథకం ద్వారా సబ్సిడీపై ప్రభుత్వం అందజేత
- జిల్లాలో 304 మందికి లబ్ధి
- వాహనాల బుకింగ్ ప్రారంభం

సిద్దిపేటకమాన్: ఏఎన్ఎంలు సొంత వాహనాలపై సమయానికి డ్యూటీకి చేరుకునే రోజులు దగ్గర్లో ఉన్నాయి. అంతేకాకుండా ప్రజలకు వైద్య సేవలు మరింత అందుబాటులోకి తీసుకొచ్చేలా వారికి వాహనాలు సమకూర్చాలని రాష్ట్ర వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమశాఖ నిర్ణయించింది.

కొత్త పథకానికి శ్రీకారం


గ్రామీణ ప్రాంతాలు, తండాల్లో పనిచేసే ఏఎన్ఎంలు సమయానికి డ్యూటీకి వెళ్లాలంటే అష్టకష్టాలు పడాల్సిందే. బస్సులు, ఆటోలు టైంకు లేకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఉదయం 9 గంటలకు విధులకు హాజరు కావాల్సి ఉండగా.. ఒక్కోసారి డ్యూటీ ముగిసే సమయానికి వెళ్లే పరిస్థితులు కనిపిస్తున్నాయి. అయితే, ఇకపై అలాంటి సమస్యలు ఉండబోవని ప్రభుత్వం భరోసా ఇస్తోంది. ఏఎన్ఎంలకు టూవీల్లరు ఇచ్చేందుకు రాష్ట్ర వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమశాఖ 'రెక్కలు' అనే కొత్త పథకానికి శ్రీకారం చుటింది.

194 కేంద్రాల్లో 304 మంది

జిల్లావ్యాప్తంగా ఉన్న 194 ఆరోగ్య ఉప కేంద్రాల్లో 304 మంది ఏఎన్ఎంలు విధులు నిర్వర్తిస్తున్నారు. అందులో 139 మంది ఫస్ట్ ఏఎన్ఎంలు, 165 మంది రెండో ఏఎన్ఎంలుగా పనిచేస్తున్నారు. ఒక్కో ఏఎన్ఎం పరిధిలో 3 నుంచి 4 గ్రామాలు ఉంటాయి. ఆయా గ్రామాల్లో తిరుగుతూ ప్రజలకు వైద్య సేవలు అందించడంతో పాటు వైద్య ఆరోగ్య శాఖ ప్రవేశపెట్టే పథకాలపై అవగాహన కల్పించాల్సి ఉంటుంది. అయితే, ఇంతకాలం ఏఎన్ఎంలు తమ పరిధిలో ఉన్న గ్రామాల్లో తిరిగేందుకు వారి కుటుంబ సభ్యుల సహకారమో.. లేక ఆటోలను ఆశ్రయించేవారు. అయితే, రెక్కల పథకం అమలుతో

- మిగతా 2లో▶

లక్ష్యంపై గురి



2 లో

ధాన్యాన్ని బియ్యంగా మార్చడంతో పాటు అనుకున్న లక్ష్యాన్ని సాధించేలా రాష్ట్ర ప్రభుత్వం.. జిల్లా యంత్రాంగానికి టార్గెట్ పెట్టింది. అయితే, భారీ ఎత్తున లక్ష్యం ఉండటంతో పాటు ఇప్పటి వరకు స్వల్ప మోతాదులో కస్టమ్స్ మిల్లింగ్(సీఎంఆర్) జరిగిన నేపథ్యంలో అధికార యంత్రాంగం ప్రత్యేక దృష్టి పెట్టింది. కాగా, మార్చి నాటికి లక్ష్యాన్ని చేరుకోవాల్సి ఉండగా.. మరో 30 రోజుల్లో వంద శాతం కస్టమ్ మిల్లింగ్ జరిగేలా ప్రభుత్వం ప్రణాళిక రూపొందించింది. దీంతో కొన్ని రోజులుగా మిల్లర్లపై ఒత్తిడి పెంచిన ప్రభుత్వం.. మౌలిక వసతుల సమస్య ఉత్పన్నం కాకుండా గోదాముల సమీకరణలో నిమగ్నమైంది. – సిద్దిపేటజోన్

మాయం

తల్లీబిడ్డల సంపూర్ణ ఆరోగ్యంతో పాటు పూర్వ పాఠశాల దశలో విద్యార్థులను పాఠశాలకు సన్నద్ధం చేసేందుకు ఏర్పాటు చేసిన అంగన్‌వాడి కేంద్రాల్లో ఆరోగ్యలక్ష్మి పథకానికి గండి పడుతోంది. మూడు నెలలుగా జిల్లాలోని సిద్దిపేట ప్రాజెక్టు పరిధిలో పూర్తిగా, ఇతర ప్రాంతాల్లో పలు చోట్ల కోడిగుడ్ల సరఫరా లేదన్న ఫిర్యాదులు ఉన్నాయి. ఇప్పటికే గర్భిణులు, బాలింతలకు అందచేసే పౌష్టికాహారంతో పాటు పాలు, గుడ్లు పక్కదారి పడుతున్నాయనే విమర్శలు ఉన్నాయి. అంగన్‌వాడి జిల్లా ప్రాజెక్టు అధికారి లేకపోవడంతో పర్యవేక్షణ కొరవడింది. పలు కేంద్రాలు నామమాత్రంగా పనిచేస్తున్నాయన్న విమర్శలు లేకపోలేదు. ఇలాంటి పరిస్థితుల్లో ఇప్పుడు ఏకంగా కోడిగుడ్ల సరఫరా నిలిపివేయడం జిల్లాలో చర్చనీయాంశంగా మారింది.

- సాక్షి, సిద్దిపేట

ప్రాజెక్టులు సిద్దిపేట, గజ్వేల్, దుబ్బాక, చేర్యాల, హుస్నాబాద్

- ప్రధాన అంగన్‌వాడీలు 1,085
- మినీ కేంద్రాలు 65
- 6నెలలు-సంవత్సరం లోపువారు 6,890
- 1-3 సంవత్సరాల లోపు వారు 22,084
- 3-6 సంవత్సరాల లోపువారు 19,128
- గర్భిణులు 7,478
- బాలింతలు 6,335



అంగన్‌వాడి కేంద్రంలో పిల్లలు

- అంగన్‌వాడి కేంద్రాలకు మూడు నెలలుగా గుడ్ల సరఫరా బంద్
- పోషకాహారం అందించడంలో అధికారుల నిర్లక్ష్యం
- కాంట్రాక్టర్లకు అందని బిల్లులు.. పట్టించుకోని దుస్థితి

జిల్లావ్యాప్తంగా సిద్దిపేట, గజ్వేల్, దుబ్బాక, చేర్యాల, హుస్నాబాద్ ప్రాజెక్టుల పరిధిలో 1,085 అంగన్‌వాడి కేంద్రాలు, 65 మినీ అంగన్‌వాడి కేంద్రాలు ఉన్నాయి. వీటిల్లో 6 నెలల నుంచి సంవత్సరం లోపు పిల్లలు 6,890 మంది, 1 సంవత్సరం నుంచి 3 సంవత్సరాల లోపు పిల్లలు 22,084 మంది, 3 సంవత్సరాల నుంచి 6 ఏళ్ల లోపువారు 19,128

- మిగతా 2లో▶

'స్త్రీ'వరం ✦ స్త్రీ నిధి రుణాలతో మహిళలకు స్వయం ఉపాధి ✦ స్త్రీల ఆర్థిక స్వావలంబనకు వరంగా..

వివరాలు 11లో ▶

సీఎంను కలిసిన జిల్లా రెవెన్యూ సంఘం



సిద్దిపేటఅర్బన్: సీఎం కేసీఆర్‌ను జిల్లా రెవెన్యూ సంఘం అధ్యక్షుడు వంగం రవీందర్‌రెడ్డి ఆధ్వర్యంలో సభ్యులు సోమవారం హైదరాబాద్ ప్రగతిభవనంలో కలిశారు. ఈ సందర్భంగా సీఎంకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో సంఘం కార్యదర్శి రెహ్మాన్, కోశాధికారి పి.రాజేశం, ఉపాధ్యక్షుడు శ్రీనివాస్‌రావు, భిక్షపతి, నాయకులు నరేందర్, కృష్ణ, హరీశ్‌బాబు తదితరులున్నారు.

నేడు జిల్లాస్థాయి క్రికెట్ టోర్నీ ప్రారంభం

బెజ్జంకి(సిద్దిపేట): ఎంపీ, ఎమ్మెల్యే ట్రోఫీ జిల్లాస్థాయి క్రికెట్ టోర్నమెంట్‌ను నేడు(మంగళవారం) బెజ్జంకిలో ప్రారంభం కానుందని టీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు రావుల రామకృష్ణారెడ్డి సోమవారం తెలిపారు. ప్రారంభ కార్యక్రమానికి మానకొండూరు ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ హాజరవుతారన్నారు. కార్యక్రమానికి క్రీడాకారులు, క్రీడాభిమానులు, నాయకులు, ప్రజాప్రతినిధులు తరలిరావాలని కోరారు.

రాజకీయ శిక్షణకు రండి



పోస్టర్ ఆవిష్కరిస్తున్న సంఘం నేతలు

సిద్దిపేటకమాన్: నాగార్జున సాగర్‌లో ఈ నెల 6, 7 తేదీల్లో నిర్వహించే రాజకీయ శిక్షణ తరగతులకు మాదిగ, ఉపకులాలు పెద్ద ఎత్తున తరలిరావాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి గుర్రాల శ్రీనివాస్ పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక అంబేడ్కర్ చౌరస్తాలో శిక్షణకు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించి, మాట్లాడారు. మాదిగ, ఉపకులాల పట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలను ఎండగడుతూ రాజకీయంగా మాదిగలను చైతన్యం చేసేందుకు శిక్షణ తరగతులను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కార్యకర్తలంతా ఈ నెల 5వ తేదీ సాయంత్రం వరకు సాగర్‌కు చేరుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సంఘం నేతలు డప్పు శివరాజ్, రాజేందర్, కొమ్ము కిషన్, రాజు, బైరి కనకయ్య, శేఖర్, శ్రీశైలం, రాములు, శంకర్ పాల్గొన్నారు.

యువకులపై దాడి

హుస్నాబాద్‌రూరల్: మండలంలోని పొట్లపల్లి గ్రామంలో ఆదివారం ఇద్దరు యువకులపై అదే గ్రామానికి చెందిన వారు దాడి చేయగా శ్రీనివాస్, శ్రీకాంత్‌లకు తీవ్రగాయాలయ్యాయి. గ్రామస్తుల కథనం ప్రకారం వివరాలిలా ఉన్నాయి. ఇద్దరు యువకులపై పాత కక్షలు దృష్టిలో పెట్టుకొని రాత్రి బీరు సీసాతో దాడి చేసినట్లు చెప్పారు. గాయపడిన యువకులను హుస్నాబాద్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతున్నారు. దీనిపై ఎస్సై సంజయ్‌ని వివరణ కోరగా దాడి ఘటనపై ఎలాంటి ఫిర్యాదు రాలేదని, యువకుల మధ్య గొడవ జరిగిన విషయం వాస్తవమేనని అన్నారు. గ్రామంలో విచారణ జరుపుతున్నామని, బాధితుల నుంచి ఫిర్యాదు తీసుకొని కేసు నమోదు చేస్తామని చెప్పారు.

సమాజాన్ని సంస్కరించేలా సాహిత్యం



సమ్మేళనంలో పాల్గొన్న కవులు

హుస్నాబాద్: సాహిత్యం సమాజాన్ని సంస్కరించేదిగా ఉండాలని సీనియర్ కవి, పద్య కవితాభూషణ నారోజు రాజమౌళి అన్నారు. సోమవారం శ్రీదాస్యం నిలయంలో హుస్నాబాద్ ప్రాంత కవుల సమ్మేళనం నిర్వహించారు. పలువురు కవులు మాట్లాడుతూ హుస్నాబాద్ నుంచి ప్రతి కవి రాసిన రచనలను అచ్చు రూపంలోకి తేవాలన్నారు. ప్రతి కవి అధ్యయనం బాగా చేయాలని, పుస్తకం చదివితేనే అనేక విషయాలు మస్తకంలోకి వస్తాయన్నారు. విషయాలను ఆకలింపు చేసుకొని స్వంత నిర్ణయాలు తీసుకునే స్థాలో వెలువరించాలని కవులు తమ అభిప్రాయాలను వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కవులు దాస్యం లక్ష్మయ్య, వడ్డెపల్లి మల్లేశం, పోరండ్ల సత్యనారాయణ, వేముల తిరుపతిరెడ్డి, నాదమునుల రామారావు, కల్లెం లక్ష్మణ్, శ్రీహరి, చాడగొండ తిరుపతిరెడ్డి, బూర్ల నారాయణ, వీర సోమయ్య, మాదాసు సత్యనారాయణ. జంగ వీరయ్య ఉన్నారు.

'లక్ష్యం'పై గురి

- ధాన్యం కస్టమ్స్ మిల్లింగ్‌పై అధికారుల దృష్టి
- 62 వేల మెట్రిక్ టన్నుల సేకరణే లక్ష్యం
- ఇప్పటికి వచ్చింది 18 వేల మెట్రిక్ టన్నులే
- మరో 30 రోజుల గడువు విధించిన ప్రభుత్వం
- మిల్లర్లపై పెరుగుతున్న ఒత్తిడి



సిద్దిపేటజోన్: జనవరి నాటికి మిల్లర్ల నుంచి 44 వేల టన్నుల కస్టమ్ మిల్లింగ్ లక్ష్యాన్ని చేరుకునేందుకు ప్రభుత్వం కసరత్తు వేగవంతం చేసింది. ఈమేరకు రబీలో జిల్లా వ్యాప్తంగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి 9.40 లక్షల క్వింటాళ్ల ధాన్యం సేకరించింది. ఈ క్రమంలో సంబంధిత ధాన్యాన్ని కస్టమ్ మిల్లింగ్(ధాన్యంను బియ్యంగా మార్చడం) చేసేందుకు జిల్లాలోని 62 రైస్ మిల్లులకు బాధ్యతలు అప్పగించింది. నిర్ణీత గడువులోగా కస్టమ్ మిల్లింగ్ చేసి ఇవ్వడంలో జాప్యం, ధాన్యాన్ని పక్కదారి పట్టించే ప్రక్రియలకు జిల్లాలో ఆస్కారం లేకుండా జేసీ ఆధ్వర్యంలో ముందస్తు ప్రణాళిక రూపొందించారు. ఆ దిశగా జిల్లాలోని 62 రైస్ మిల్లర్లకు 67 శాతం రా–రైస్ ఇచ్చే విధంగా లక్ష్యాన్ని నిర్ధేశించారు. కాగా, జనవరి చివరి నాటికి 62 వేల మెట్రిక్ టన్నుల కస్టమ్ మిల్లింగ్ చేయాలని మిల్లర్లకు ప్రభుత్వం ఆదేశాలు సైతం జారీ చేసింది. ఈ ప్రక్రియలో జాప్యం జరగకుండా గత నెల నుంచి పటిష్టమైన చర్యలు చేపడుతున్నా.. ఇప్పటి వరకు కేవలం 18 వేల మెట్రిక్ టన్నులు మాత్రమే సీఎంఆర్ కింద రైస్ మిల్లర్లు ఇచ్చారు. ఇంకా 44 వేల మెట్రిక్ టన్నుల బియ్యం రావాల్సి ఉంది. సీఎంఆర్ చేసి ఇవ్వడానికి అధికారికంగా మార్చి నాటికి గడువు ఉన్నప్పటికీ ప్రక్రియలో జాప్యం జరగకుండా జనవరి ఆఖరున లక్ష్యాన్ని పూర్తి చేయాలని నిర్ణయించింది. ఆ దిశగా సీఎంఆర్‌ను వేగవంతం చేసేలా అధికారులు మిల్లర్లపై ఒత్తిడి తెస్తున్నారు.

గోదాములేవి?

గోదాముల సమస్య సీఎంఆర్‌కు ప్రతిబంధకంగా మారింది. ఈ విషయాన్ని గుర్తించిన జేసీ, డీఎస్‌ఓలు మిల్లర్లతో ప్రత్యేకంగా నాలుగు రోజుల క్రితం సమావేశాన్ని నిర్వహించారు. ప్రధానంగా కస్టమ్ మిల్లింగ్ నిర్ధేశిత లక్ష్యం, రా–రైస్, బాయిల్డ్ రైస్ తదితర అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. గోదాముల సమస్యను తాత్కాలికంగా అధిగమించేలా సిద్దిపేటలోని కేంద్ర గిడ్డంగుల సంస్థ, ఏఎంసీ గోదాములతో పాటు దుబ్బాక, హుస్నాబాద్ గోదాములు కూడా ప్రభుత్వం సేకరించింది. అన్ని వసతులు కల్పిస్తున్నామని, సకాలంలో సీఎంఆర్‌ను పూర్తి చేయాలని ప్రభుత్వం మిల్లర్లకు ఆదేశాలు జారీ చేసింది.

మాయం

▶మొదటిపేజీ తరువాయి

మంది ఉన్నారు. అదేవిధంగా 7,478 మంది గర్భిణులు, 6,335 బాలింతలు అంగన్‌వాడి కేంద్రాల్లో ఉన్నారు. అయితే, సిద్దిపేట ప్రాజెక్టు పరిధిలో అధికారులతో సమన్వయం లేక.. నాలుగు నెలలుగా బిల్లులు రాలేదనే నెపంతో సదరు కాంట్రాక్టర్లు గుడ్ల సరఫరా నిలిపి వేసినట్టు సమాచారం.

నీరు గారుతున్న ప్రభుత్వ లక్ష్యం

తల్లీపిల్లల ఆరోగ్యం కోసం ప్రభుత్వం అంగన్‌వాడి కేంద్రాల ద్వారా పౌష్టికాహారం అందించేందుకు కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తోంది. గర్భిణులు, బాలింతలకు వన్‌ఫుల్ మీల్స్ కింద నిత్యం పప్పు, ఆకుకూరలతో కూడిన అన్నం, గుడ్డు, 200 గ్రాముల పాలు అందచేస్తారు. 6 నెలల నుంచి 3 సంవత్సరాల లోపువారికి నెలకు 16 గుడ్లు, బాలంమృతం, 3 సంవత్సరాల నుంచి 6 ఏళ్ల లోపువారికి రోజుకో గుడ్డు, అన్నం అందిస్తారు. అయితే, వీటిల్లో గుడ్లు చిన్నవిగా ఉండటం, పలు కేంద్రాల్లో పాలు సక్రమంగా సరఫరా చేయడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. అదేవిధంగా సెంటర్లు సక్రమంగా తీయకపోవడంతో లబ్ధిదారులు కేంద్రాల చుట్టూ తిరగాల్సి వస్తుందని వారు ఆవేదన చెందుతున్నారు. అదేవిధంగా సెంటర్‌లో పిల్లలు లేకున్నా.. సిబ్బంది బినామీ పేర్లతో గుడ్లు, పాలు, ఇతర ఆహార పదార్థాలు కాజేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి.

అధికారుల సమన్వయ లోపం

సిద్దిపేట ప్రాజెక్టు పరిధిలో 260 సెంటర్లలో గత అక్టోబర్ నుంచి కోడి గుడ్ల సరఫరా లేదు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం కోడిగుడ్ల సరఫరాను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలి. కానీ, కాంట్రాక్టర్ పలుకేంద్రాలకు నెలవారీగా గుడ్లు సరఫరా చేయకపోవడం, పై ఆయా వివరాలకు ఆన్‌లైన్ చేయకపోవడం, బిల్లులు చేసే సందర్భంలో కంప్యూటర్ ఓటీపీలో చూపించకపోవడంతో బిల్లులు నిలిచిపోయాయి. ఇలా సుమారు రూ.20 లక్షల మేర బిల్లులు ఆగిపోయాయి. అయితే, వీటిని అధికారులు సరిచేయకపోవడంతో బిల్లులు అందక కాంట్రాక్టర్ గుడ్ల సరఫరా నిలిపివేశారు. ఉన్నతాధికారులు ఈ విషయంపై స్పందించి లోపాలను సరిదిద్దాలని ప్రజలు కోరుతున్నారు.

ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం



సిద్దిపేట ప్రాజెక్టు పరిధిలో మూడు నెలలుగా కోడిగుడ్ల సరఫరా సక్రమంగా జరగడంలేదనే ఫిర్యాదులు ఉన్నాయి. కాంట్రాక్టర్ బిల్లులు రాలేదని సరఫరా నిలిపివేశారు. ఈ విషయంపై బిల్లులను పరిశీలించాం. ఓటీపీ సక్రమంగా లేని కారణంగా బిల్లులు రావడం లేదు. వీటిపై ప్రాజెక్టు అధికారిని వివరణ కోరాం. ఈ విషయాన్ని జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరిస్తాం. ఒకటి రెండురోజుల్లో కోడి గుడ్ల సరఫరా యధాతథంగా జరిగేలా చర్యలు తీసుకుంటాం.

– జరీనాబేగం,
జిల్లా శిశుసంక్షేమశాఖ అధికారి

కొత్త 'రెక్కలు'

▶మొదటిపేజీ తరువాయి

వారికి రవాణా సమస్యలు తీరనున్నాయి. ఇప్పటికే జిల్లాలో ఈ పథకం కింద 263 మంది ఏఎన్‌ఎంలు వాహనాల బుకింగ్‌ను సైతం చేసుకున్నారు.

పథకం అమలు ఇలా...

రాష్ట్ర వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్.. ఒక్కో ఏఎన్‌ఎంకు రూ.10 వేల సబ్సిడీ అందిస్తున్నారు. టూవీలర్లు ఇచ్చేందుకు సుజుకీ, యమహా, హీరో, హోండా, టీవీఎస్ కంపెనీలు ముందుకు రాగా.. రుణ సౌకర్యం కల్పించేందుకు ఐసీఐసీఐ బ్యాంక్ సిద్ధమైంది. అంతేకాకుండా కొన్ని జిల్లాల్లో కలెక్టర్లు రూ.10 వేలు, మరి కొంత మంది రూ.7 వేలు అందించారు. సిద్దిపేట జిల్లా కలెక్టర్.. ఏఎన్‌ఎంల వాహనాల కోసం రూ.10 వేల సబ్సిడీ ఇచ్చేందుకు సుముఖంగా ఉన్నట్టు సమాచారం.

కొనసాగుతున్న బుకింగ్‌లు..

రెక్కల పథకం ద్వారా ఏఎన్‌ఎంలు నచ్చిన వాహనాన్ని బుక్ చేసుకోవచ్చు. అయితే, శాఖ ఇచ్చే రూ.10 వేల సబ్సిడీ పోగా.. బ్యాంకుల నుంచి తీసుకున్న రుణానికి ఈఎమ్‌ఐలు చెల్లించాల్సి ఉంటుంది. వాహనం బుకింగ్ చేసుకునేందుకు రెండు పాస్‌పోర్టు సైజు ఫొటోలు, ఐడీకార్డు జిరాక్స్, పాన్‌కార్డు, ఓటర్ ఐడీ జిరాక్స్, రెసిడెన్స్ ప్రూఫ్, ఆధార్‌కార్డు జిరాక్స్, మూడు నెలల బ్యాంక్ స్టేట్‌మెంట్ లేదా పాస్‌బుక్ జిరాక్స్ కాపీ, వేతన కాగితం వెంట తెచ్చుకోవాలి.

ప్రభుత్వ చొరవ సంతోషకరం



ఒకేసారి డబ్బులు చెల్లించి వాహనం కొనుగోలు చేయాలంటే ఇబ్బందే. కానీ, ప్రభుత్వం చొరవ తీసుకుని రూ.10 వేల సబ్సిడీతో పాటు బ్యాంక్ ద్వారా రుణ సదుపాయం కల్పించడం సంతోషకరం. ప్రభుత్వానికి మా కృతజ్ఞతలు. **–బి.పద్మ, మర్పడగ**

మెరుగైన వైద్యం కోసం..



వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ తీసుకున్న నిర్ణయంతో వైద్య సేవలు మరింత అందుబాటులోకి రానున్నాయి. ఏఎన్‌ఎంలకు టూవీలర్‌లు ఇస్తే వారికి ప్రయాణభారం తగ్గుతుంది. సకాలంలో గ్రామాలకు చేరుకుంటారు. ఏఎన్‌ఎమ్‌లు ప్రజలకు అందుబాటులో ఉండాల్సిన అవసరం ఉంది.

– డాక్టర్ అమర్‌సింగ్‌నాయక్, డీఎంఅండ్‌హెచ్‌ఓ

ఆన్‌లైన్ జూదంతో చిత్తు

- అత్యాశతో జేబులు ఖాళీ చేసుకుంటున్న యువత
- వస్తే రూ.వందల్లో.. పోతే రూ. వేలల్లో
- సరదాగా ఆరంభమై వ్యసనంగా మారుతున్న వైనం



అక్కన్నపేట(హుస్నాబాద్): ఇంటర్నెట్ కేంద్రాలు.. పర్సనల్ కంప్యూటర్లు.. ల్యాప్‌టాప్‌లు.. ట్యాబ్‌లు ఇలా అందుబాటులో ఉన్న సాధనాలను ఉపయోగించుకుని ఆన్‌లైన్ జూదమాడుతున్న యువత చిత్తవుతోంది. ఆన్‌లైన్ జూదంలో డబ్బు సంపాదిద్దామని అత్యాశతో సొమ్ములు పోగొట్టుకునే వారి సంఖ్య నానాటికీ పెరిగిపోతోంది. సులభంగా డబ్బు సంపాదించుకోవాలని ఆశించేవారు ఈ మాయలో పడిపోతున్నారు. సరదాగా ఆరంభమయ్యే ఆన్‌లైన్ జూదం చివరికి వ్యసనంగా.. ఓ వ్యాపకంగా మారిపోవడంతో కుమిలిపోతున్నవారు ఎందరో ఉన్నారు. ఫోన్లలో, ఫేస్‌బుక్, వెబ్‌సైట్లకు వెళ్లినా దర్శనమిచ్చే ప్రకటనలు అన్నివర్గాల వారిని ప్రలోభాలకు గురి చేస్తున్నాయి. సరదాగా ఆరంభమయ్యే ఆన్‌లైన్ రమ్మీ ఆట వ్యసనంగా మారి జేబులు ఖాళీ చేస్తోంటే అనేక మంది తేలుకుట్టిన దొంగలా తల్లడిల్లిపోతున్నారు. చేతులారా చేసుకుంటున్న తప్పిదం కావడంతో బయటికి చెప్పలేక తమలో తామే మధనపడుతున్నారు.

కాలక్షేపం పేరుతో..

పెద్ద చేపలను పట్టడానికి చిన్న చేపను ఎర వేసిన చందంగా ఆన్‌లైన్ రమ్మీ పేకాట ఆరంభంలో సులభంగా రూ.వందల్లో సంపాదన తెచ్చిపెడుతోంది. అదే పనిగా ఆన్‌లైన్ రమ్మీ ఆడి ఆడి రూ. వందల్లో ఆదాయం పొందడానికి బదులు వేలు, లక్షల్లో డబ్బులు పోగొట్టుకుంటున్నారు. కాలక్షేపంతోపాటు మొదట్లో కాసులు కురిపించిన రమ్మీ మెల్లమెల్లగా జనం జేబులు ఖాళీ చేస్తోంది. కాలక్షేపం నుంచి వ్యసనంగా మారి రూ.వేలల్లో జేబులు ఖాళీ అవుతున్నా ఆట మానుకోలేని దుస్థితి చాలా మందిలో కనిపిస్తోంది.

కనిపించని నిఘా వ్యవస్థ..

సమాజంలో ఇతర నేరాలకు జవాబుదారీతనం వహించే శాఖలు, విభాగాలు యంత్రాంగాల తరహాలో ఆన్‌లైన్ మోసాలను నియంత్రించే వ్యవస్థ ప్రత్యేకంగా లేకపోవడంతో మోసాలు పెరిగితున్నాయి. సామాన్యుల్లో ఉండే ఆశను ఆసరాగా చేసుకుని వల విసిరే ఈ ఆన్‌లైన్ రమ్మీ తరహా మోసాలపై ఎవరికి ఫిర్యాదు చేయాలో కూడా తెలియని పరిస్థితి ఉంది. సైబర్ నేరాలకు సంబంధించి ఫిర్యాదు చేసేందుకు ఫోన్ నంబర్లు తప్ప ప్రత్యేక విభాగం లేకపోవడంతో మోసాలకు మరింత దారి తీస్తోంది.

చట్టబద్ధత లేకున్నా..

ఈ ఆన్‌లైన్ జూదానికి ఎలాంటి చట్టబద్ధత లేకపోయినా యథేచ్ఛగా దాని హవా కొనసాగుతూనే ఉంది. లెక్కకు మించిన వెబ్‌సైట్ల పేరుతో పుట్టుకొచ్చే ఆన్‌లైన్ రమ్మీ ఆకర్షణలు దర్జాగా జేబులు ఖాళీ చేస్తున్నాయి. ఆన్‌లైన్ రమ్మీ, జూదాల్లో సొమ్ములు పోగొట్టుకుంటున్న వారు దాన్ని మోసంగా కాక తమ దురదృష్టంగా భావించడం ఒక కారణమవుతోంది. అదే వారిని మళ్లీ మళ్లీ మోసపోయేలా చేస్తోంది.

అవగాహన లేకపోవడంతో..

అత్యాశతోపాటు ఆన్‌లైన్ నిబంధనలపై ప్రజలకు అవగాహన లేకపోవడం కూడా సొమ్ములు గుల్ల చేసే కార్యక్రమానికి పెద్ద ఆసరాగా నిలుస్తోంది. ఆన్‌లైన్ ద్వారా తమ బ్యాంకు ఖాతాలను అనుసంధానం చేసే ప్రక్రియలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు దాదాపు అధిక సంఖ్యంలో ఇంటర్నెట్ వినియోగదారులకు తెలియడం లేదు. దీంతో తాము నష్టపోతే ఏం చేయాలో తెలియని అయోమయం చాలా మందిలో ఉంది.

అనుమతి లేదు..

ఆన్‌లైన్ డబ్బుతో ఆడే పేకాటకు చట్టబద్ధత లేకపోవడంతోపాటు అనుమతి లేదు. ఇలా ఆన్‌లైన్‌లో పేకాట ఆడడం చట్టరీత్యా నేరమే. అత్యాశతో ఆన్‌లైన్ రమ్మీ ఆడి జేబులు ఖాళీ చేసుకోకుండా జాగ్రత్త వహించాలి. ఇలాంటి చెడు వ్యసనాలపై యువత మక్కువ పెంచకోకుండా ఉండాలి.

– ఏసీపీ మహేందర్, హుస్నాబాద్

ఆటోలోంచి జారిపడి యువకుడి మృతి



సాయికుమార్‌గౌడ్ (ఫైల్)

నంగునూరు(సిద్దిపేట): ఆటోలోంచి జారి పడి యువకుడు మృతి చెందిన సంఘటన ఆదివారం రాత్రి నంగునూరులో చోటు చేసుకుంది. మద్దూర్ మండలం జాలపల్లి గ్రామానికి చెందిన ఐలేని సాయికుమార్‌గౌడ్ (19) స్వంత పనిపై నంగునూరు వచ్చాడు. పనులు ముగించుకొని ఆటోలో ఇంటికి వెళ్తున్న క్రమంలో గ్రామ శివారులోని తెల్లకుంట బావి వద్ద ఆటోలో నుంచి జారి కింద పడడంతో సాయికుమార్‌గౌడ్ అక్కడికక్కడే మృతి చెందాడు. అన్న రాజ్‌కుమార్ ఫిర్యాదు మేరకు రాజగోపాల్‌పేట ఏఎస్‌ఐ శంకర్‌నాయక్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

గుర్తు తెలియని వాహనం ఢీకొని యువకుడి దుర్మరణం

మృతుడు మరిముచ్చాల వాసి

కొమురవెల్లి(సిద్దిపేట): సిద్దిపేటలో గుర్తు తెలియని వాహనం ఢీకొని మండలంలోని మరిముచ్చాలకు చెందిన చదరపల్లి యాదగిరి(26) మృతి చెందాడు. ఈ సంఘటన ఆదివారం అర్ధరాత్రి చోటు చేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం వివరాలిలా ఉన్నాయి. మరిముచ్చాలకు చెందిన చదరపల్లి యాదగిరి సిద్దిపేటలో ఓ ప్రైవేట్ పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్నారు. పాఠశాలలో డిసెంబర్ 31న జరిగిన కార్యక్రమం ముగిసిన తర్వాత సిద్దిపేట నుంచి మరిముచ్చాలకు బైక్‌పై వస్తున్నాడు. ఈ క్రమంలో వెనుకాల నుంచి గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో మృతి చెందాడు. మృతుడికి భార్య, కుమారుడు ఉన్నారు. మృతుడి కుటుంబాన్ని సర్పంచ్ వంగ రాణి, ఎంపీటీసీ సభ్యురాలు పుల్లం అనురాధ, మాజీ సర్పంచ్ పుల్లం భిక్షపతితో పాటు పలువురు గ్రామస్తులు పరామర్శించి నివాళులర్పించారు.

ఒకరిని బలిగొన్న గుర్తుతెలియని వాహనం

సంగారెడ్డి రూరల్: గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని కవలంపేట శివారులో సోమవారం చోటు చేసుకుంది. రూరల్ ఎస్‌ఐ యాదవరెడ్డి కథనం ప్రకారం పుల్‌కల్ మండలం వెండికోల్‌కు చెందిన తలారి వీరేశం(48) సోమవారం తెల్లవారు జామున రుద్రారం నుండి వెండికోల్‌కు బైక్‌పై వెళ్తున్నాడు. ఈ క్రమంలో బైక్ డివైడర్‌ను ఢీకొంది. వెంటనే దూసుకువచ్చిన గుర్తు తెలియని వాహనం వీరేశం పైనుంచి వెళ్లింది. దీంతో అతడు అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడి భార్య జ్యోతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

వెండికోల్‌లో విషాదం

పుల్‌కల్(అందోల్): సంగారెడ్డి మండల పరిధిలోని కవలంపేట శివారులో సోమవారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో పుల్‌కల్ మండలంలోని వెండికోల్‌కు చెందిన యువకుడు మృతి చెందాడు. దీంతో ఆ గ్రామంలో విషాదం అలుముకుంది. దీంతో గ్రామానికి చెందిన యువకులు సంగారెడ్డి ప్రభుత్వ ఆస్పత్రి వద్ద మృతుడు తలారీ వీరేశం(25) మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించే ప్రదేశానికి తరలి వెళ్లారు. అనంతరం గ్రామంలో అంత్యక్రియలు నిర్వహించిన క్రమంలో గ్రామంలో కొత్త సంవత్సరం సందడి కనిపించలేదు. వీరేశం గ్రామంలో అందరితో కలుపుగోలుగా ఉండేవాడు. హత్నూర మండలంలోని అర్చీ ఫార్మా పరిశ్రమలో దినసరి కూలీగా పనిచేస్తున్నాడు. దీంతో ఆదివారం డ్యూటీకి వెళ్లిన వీరేశం తన స్నేహితులతో కలిసి గ్రామానికి రాకుండా రుద్రారంలోని బావ వద్దకు వెళ్లాడని మృతుడి స్నేహితులు తెలిపారు. రాత్రి అక్కడే ఉండి ఉదయం ఇంటికి వచ్చే క్రమంలో రోడ్డు ప్రమాదం జరిగిందన్నారు. అతడి మృతితో గ్రామంలో విషాదం అలుముకుంది. మృతుడికి భార్య, ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నాడు.

సంగారెడ్డి జిల్లాలో 97 డ్రంకెన్ డ్రైవ్ కేసులు

సంగారెడ్డి జోన్: నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని ఎలాంటి అపశృతులు, ప్రమాదాలు చోటుచేసుకోకుండా జిల్లా వ్యాప్తంగా పోలీసులు సోమవారం రాత్రి డ్రంకెన్ డ్రైవ్ కార్యక్రమాన్ని చేపట్టారు. రాత్రి 10 గంటల నుంచి ఉదయం 5 గంటల వరకు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి బ్రీత్ అనలైజర్ ద్వారా పరీక్షించి మద్యం తాగి వాహనాలు నడిపే వారిపై కేసులు నమోదు చేసినట్లు జిల్లా ఎస్పీ చంద్రశేఖర్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 97 కేసులు నమోదు కాగా అత్యధికంగా సంగారెడ్డి సబ్ డివిజన్‌లో 50, పటాన్‌చెరు సబ్ డివిజన్ పరిధిలో 47 కేసులు నమోదయ్యాయన్నారు. అవి జోగిపేటలో 5, సంగారెడ్డి టౌన్ 5, సంగారెడ్డి రూరల్ 2, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ పరిధిలో 25, కొండాపూర్‌లో 7, సదాశివపేట పరిధిలో 6 కేసులు నమోదు అయ్యాయన్నారు. పటాన్‌చెరు సబ్ డివిజన్ పరిధిలో పటాన్‌చెరు 1లో 10, బీడీఎల్ భానురులో 10, హత్నూరలో 7 కేసులు నమోదు అయ్యాయి.

రెండు ద్విచక్రవాహనాలు ఢీకొని వ్యక్తి మృతి




పంపాడు ఈశ్వరప్ప(ఫైల్)

సదాశివపేట(సంగారెడ్డి): ఎదురెదురుగా వస్తున్న రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొన్న ప్రమాదంలో పంపాడు ఈశ్వరప్ప (47) అనే వ్యక్తి మృతి చెందాడు. ఈ సంఘటన ఆదివారం సాయంత్రం 7 గంటల ప్రాంతంలో పట్టణ పరిధిలోని బైపాస్ రోడ్డు వైజంక్షన్ వద్ద చోటుచేసుకుంది. ఇన్‌స్పెక్టర్ సురేందర్‌రెడ్డి కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. రాయికోడ్ మండల కేంద్రానికి చెందిన మృతుడు ఈశ్వరప్ప వృత్తి రీత్యా వంట మనిషి. ఆదివారం ఉదయం అందోల్‌లో జరిగే శుభకార్యంలో వంట చేసేందుకు వెళ్లి తిరిగి సాయంత్రం రోయికోడ్ పయనమయ్యాడు.

ఈ క్రమంలో సదాశివపేట పట్టణ పరిధిలో ఎదురెదురుగా రెండు బైక్‌లు ఢీకొనడంతో ప్రమాదం జరిగింది. ప్రమాదంలో తీవ్ర గాయాల పాలైన ఈశ్వరప్పను చికిత్స కోసం 108 వాహనంలో సంగారెడ్డి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మరణించాడు. మృతుడికి భార్య నలుగురు కుమారులు ఉన్నారు. మృతుడి కుమారుడు వినోద్‌కుమార్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ తెలిపారు. సంగారెడ్డి ఆస్పత్రిలో పోస్టుమార్టం నిర్వహించి మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించామని ఆయన చెప్పారు.

ప్రమాదవశాత్తు వాగులో పడి..

వివాహిత బలి



వాగులో తేలియాడుతున్న యశోద మృతదేహం

హవేళిఘణాపూర్(మెదక్): ప్రమాదవశాత్తు ఓ వివాహిత వాగులో పడి మృతి చెందిన సంఘటన సోమవారం వెలుగు చూసింది. పోలీసుల కథనం ప్రకారం దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. హవేళిఘణాపూర్ గ్రామానికి చెందిన యశోద (26)ను మండల పరిధిలోని సర్దన గ్రామానికి చెందిన పిల్లి గోపాల్‌కు ఇచ్చి పెళ్లి చేశారు. కాగా వీరికి ఐదేళ్లలోపు ఇద్దరు సంతానం. యశోద ఆదివారం మధ్యాహ్నం సర్దన గ్రామ శివారులోని ఐలేరు వాగులో బట్టలుతికేందుకు వెళ్లింది. కాగా సాయంత్రం అయినా ఇంటికి తిరిగి రాకపోవడంతో గ్రామ పరిసర ప్రాంతాల్లో వెతికారు. సోమవారం ఉదయం ఐలేరు వాగులో యశోద నీటిపై తేలియాడుతుండడాన్ని గమనించిన గ్రామస్తులు విషయాన్ని కుటుంబీకులు, పోలీసులకు సమాచారం ఇచ్చారు. దీంతో హవేళిఘణాపూర్ ఎస్‌ఐ శ్రీకాంత్, మెదక్ మండల ఎస్‌ఐ లింబాద్రి, హవేళిఘణాపూర్ ఏఎస్‌ఐ విఠల్, వీఆర్‌ఓ ఆనంద్, కానిస్టేబుల్ జయానంద్, తాహేర్ ఆలీలు ఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం మెదక్ ఏరియా ఆస్పత్రికి తరలించారు. యశోద కాలుజారి ప్రమాదవశాత్తు వాగులో పడి మృతి చెందినట్లు వారు తెలిపారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. కాగా మృతురాలికి ఐదేళ్ల కూతురు శ్రీవాణి, సంవత్సరం కొడుకు డింపు ఉన్నారు. యశోద మృతితో గ్రామంలో ఒక్కసారిగా విషాద ఛాయలు అలుముకున్నాయి.

రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి మృతి



మంగళి లింగయ్య (ఫైల్)

పెద్దశంకరంపేట(మెదక్): రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన సోమవారం చోటుచేసుకుంది. వివరాలిలా ఉన్నాయి. మండల పరిధిలోని కమలాపూర్ గ్రామానికి చెందిన మంగళి లింగయ్య(70) ఆదివారం రోడ్డుపై నడుచుకుంటూ వెళ్తుండగా వెనుక నుండి వస్తున్న బొలేరో వాహనం ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో లింగయ్య కాలుకు, శరీరానికి తీవ్ర గాయాలయ్యాయి. అతడిని స్థానికులు సంగారెడ్డిలోని ఎంఎన్ఆర్ ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందాడు. కుటుంబీకుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

వాతావరణం

ఉత్తర, వాయవ్య, తూర్పు రాష్ట్రాల్లో భారీ దట్టమైన పొగమంచు కురుసే అవకాశం ఉంది. ఈశాన్య రాష్ట్రాల్లో తేలికపాటి నుంచి మోస్తరుగా వర్షం పడుతుంది. అండమాన్, నికోబార్ దీవుల్లో మోస్తరు నుంచి భారీ వర్షం కురిసే అవకాశం ఉంది. పంజబ్, హరియాణా, తూర్పు రాజస్తాన్‌లలో ఈదురు గాలులు వీస్తాయి.

సిద్దిపేట వాతావరణం

గరిష్టం కనిష్టం

29.0°/14.0°

జాతీయం

నగరం	గరిష్ట	కనిష్ట
ఢిల్లీ	20.2	05.7
కోల్‌కతా	24.6	15.3
బెంగళూరు	28.9	16.6
ముంబై	30.2	15.5
చెన్నై	30.2	22.7

పట్టణ వాతావరణం

పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట	పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట
అనంతపురం	34.0/18.6	వరంగల్	31.2/15.0
ఒంగోలు	33.1/22.0	మెదక్	30.8/11.8
నెల్లూరు	32.4/22.5	చిత్తూరు	30.4/19.4
కర్నూలు	32.1/20.1	తిరుపతి	30.4/19.4
గుంటూరు	31.8/13.8	ఏలూరు	29.7/22.1
ఖమ్మం	31.8/13.8	రాజమండ్రి	29.7/22.1
హైదరాబాద్	31.5/14.9	తాడేపల్లిగూడెం	29.7/22.1
రంగారెడ్డి	31.5/14.9	కాకినాడ	29.4/22.4
నిజామాబాద్	31.4/14.4	ఆదిలాబాద్	29.4/06.6
మహబూబ్‌నగర్	31.3/17.6	విశాఖపట్నం	29.0/22.6
కరీంనగర్	31.3/13.8	నల్లగొండ	28.8/14.0
విజయవాడ	31.2/20.4	శ్రీకాకుళం	27.5/18.8
కడప	31.2/17.0	విజయనగరం	27.5/18.8

బుల్లితెర


www.sakshi.com

SAKSHI TV


ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.30 గుడ్ మార్నింగ్
ఉ.07.30 కేఎస్ఆర్ లైవ్ షో
ఉ.08.30 న్యూస్ ఫీచర్
ఉ.09.00 రీజనల్ న్యూస్
ఉ.09.30 మ్యాగజీన్ స్టోరీ
ఉ.10.00 సాక్షి న్యూస్
ఉ.10.30 న్యూస్ ఫీచర్
మ.02.30 న్యూస్ ఫీచర్
సా.04.30 మార్గం
సా.05.00 స్పీడ్ న్యూస్
సా.05.30 ఉర్దూ న్యూస్
రా.07.30 పొలిటికల్ కారిడార్
రా.08.00 ఫోర్త్ ఎస్టేట్
రా.09.00 న్యూస్ 360
రా.09.30 మ్యాగజీన్ స్టోరీ
రా.10.30 స్క్రీన్ ప్లే
రా.11.30 న్యూస్ ఫీచర్

టీవీలో ఈరోజు సినిమాలు




జెమిని మూవీస్
ఉ.09.30 యువత
మ.12.00 లక్ష్మీకళ్యాణం
మ.03.00 స్వయంకృషి
సా.06.00 నిన్నే ప్రేమిస్తా
రా.09.00 కుబేరులు




మూవీస్ నౌ
ఉ.08.55 ఫైనల్ డెస్టినేషన్ 3
ఉ.10.45 ద అవెంజర్స్
మ.03.40 ఎంటర్ ద డ్రాగన్
సా.05.25 రాత్ ఆఫ్ ద టైటన్స్
రా.09.00 స్నేక్స్ ఆన్ ఏ ప్లేన్



హెచ్‌బీవో
ఉ.07.54 రాక్ ఆఫ్ ఏజెస్
ఉ.11.52 300
సా.04.08 కుంగ్‌ఫు పాండా 2
సా.05.46 వార్ డాగ్స్
రా.07.44 ద డిక్టేటర్



స్టార్ మూవీస్
ఉ.06.27 చైనీస్ జోడియాక్
ఉ.08.45 బేబీస్ డే ఔట్
సా.05.56 స్పైడర్ మ్యాన్ 3
రా.09.00 టామ్ యమ్ గూంగ్ 2
రా.11.11 ద డే ఆఫ్టర్ టుమారో



మా మూవీస్
ఉ.09.00 ఆహా
మ.12.00 పెళ్లిసందడి
మ.03.00 గౌరవం
సా.06.00 చూడాలనివుంది
రా.09.00 రంగం



జీ సినిమా
ఉ.04.45 మౌసమ్
ఉ.07.54 మస్తీ ఎక్స్‌ప్రెస్
మ.12.02 ఎన్‌కౌంటర్ శంకర్
మ.02.45 బర్సాత్
సా.05.43 వెల్కమ్

తిరుమల సమాచారం

తిరుమలలో సోమవారం భక్తుల రద్దీ మోస్తరుగా ఉంది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 19 కంపార్ట్‌మెంట్లు నిండాం.

సాయింత్రం 6 గంటలకు అందిన సమాచారం :

గదుల వివరాలు:
ఉచిత గదులు –ఖాళీ లేవు
రూ.50 గదులు –ఖాళీ లేవు
రూ.100 గదులు–ఖాళీ లేవు
రూ.500 గదులు–ఖాళీ లేవు

సేవలు

సహస్ర దీపాలంకరణ–ఖాళీ లేవు
వసంతోత్సవం–ఖాళీ లేవు

ఆర్జిత బ్రహ్మోత్సవం

మంగళవారం ప్రత్యేక సేవ : అష్టదపాదపద్మారా'దన



కొమురవెల్లి ఆలయ సమాచారం

కొమురవెల్లి(సిద్దిపేట): కొమురవెల్లిలోని శ్రీమల్లికార్జునస్వామి ఆలయంలో సోమవారం భక్తుల రద్దీ సాధారణం కంటే ఎక్కువగా ఉంది. భక్తులు స్వామిని ఆలయ ముఖ మండపం నుంచి అర్ధ మండపం ద్వారా దర్శించుకున్నారు.

నిత్య పూజలు:

ఆలయంలో తెల్లవారుజామున 4 నుంచి 4:30 వరకు స్వామి వారి మేలుకొలుపు (ఒగ్గు ప్రార్థన). 4:30 నుంచి 5 వరకు సుప్రభాతం. ఉ.5 నుంచి 6 వరకు శ్రీస్వామివారికి తీర్థపు బిందె తెచ్చుట (రుద్రాభిషేకం). మ.12కు మహానివేదన (ద్వార బంధనం). ఉ.6 నుంచి రాత్రి 7 వరకు దైవ దర్శనం. రాత్రి 7:30 స్వామి వారికి నిత్యాభిషేకం. రాత్రి 8:30 నిమిషాలకు ద్వార బంధనం.

ఆర్జిత సేవలు:

ఉ.6 నుంచి ఉ.10 వరకు అభిషేకాలు, ఉ.9 నుంచి సా.6 వరకు వాహనాల పూజలు, ఉ.10:30 నుంచి శ్రీస్వామి వారి నిత్య కల్యాణం.

రాత్రి 8 గంటలకు ఒగ్గు ప్రార్థన (పవళింపు సేవ).

ఆలయంలో మంగళవారం గదుల సమాచారం:

రూ.300 గదులు 82 ఖాళీగా ఉన్నాయి.

రూ.600 గదులు 26 ఖాళీగా ఉన్నాయి.

ఆలయ ఈఓ రామకృష్ణారావు ఫోన్: 9491000652.

గదుల విచారణ ఇన్‌చార్జి అధికారి ఎం.పోచయ్య ఫోన్: 9553783488.





Padi-Panta

కోళ్ల పెంటతో కోటి లాభాలు

కోళ్ల ఎరువుపై మక్కువ చూపుతున్న రైతులు



నిజాంపేట(మెదక్): సేంద్రియ ఎరువుల వాడకంతో ఆరోగ్యకరమైన, నాణ్యమైన పంటలు పొందొచ్చంటున్నారు పలువురు రైతులు. రసాయనిక ఎరువుల వాడకం తగ్గించి సేంద్రియ ఎరువులు వాడకాన్ని రైతులు అలవాటు చేసుకోవాలి. దీంతో పంట సాగుకు పెట్టుబడులతో అధిక లాభాలు పొందవచ్చు. పశువులు, మేక, గొర్రెల ఎరువులే కాకుండా కోళ్ల పెంట కూడా ఉపయోగపడుతుంది. కానీ రైతులకు ఈ ఎరువుపై అవగాహన లేక ఇతర ప్రాంతాలకు తరలిస్తుంటారు. ఒక్క లారీ లోడ్ కోళ్ల ఎరువు విలువ సూమారు వేలల్లో ఉంటుంది. రైతులు ఈ కోళ్ల ఎరువును వృథా చేయకుండా ఒక దగ్గర జమ చేసుకోవాలి. ఈ ఎరువు వల్ల అనేక లాభాలున్నారు ఏఓ ప్రేమ్‌కుమార్.

పంటలకు ఎంతో మేలు

ముఖ్యంగా వరి పంట సాగులో ఈ కోళ్ల ఎరువును వాడినట్లయితే నత్రజని లభ్యమయ్యే పాస్పరస్‌ను పెంచుతుంది. భూమిని సారవంతం చేస్తుంది. కూరగాయలు, పండ్ల తోటలకు ఈ ఎరువు ఎంతగానో దోహదపడుతుంది. ఒక టన్ను పక్షి రెట్ట ఎరువు 100 కిలోల యూరియా, 150 కిలోల ఎస్ఎస్‌పీ, 50కిలోల పొటాష్, 125 కిలోల కాల్షియం కార్బొనేట్, 30 కిలోల సల్ఫర్, 12 కిలోల సోడియం క్లోరైడ్, 10 కిలోల మెగ్నిషయంతో సమానంగా ఉంటుంది.

భూసారం పెరుగుతుంది



కోళ్ల ఎరువుతో భూసారం పెరిగి అధిక దిగుబడిని సాధించవచ్చు. రసాయనిక ఎరువుల కంటే ఈ విధంగా సేంద్రియ ఎరువుల ద్వారా పంటలను పంటలను పండించడం చాలా మంచిది.

–శెనిగపల్లి రాజ్యం, రైతు, నిజాంపేట

సేంద్రియ ఎరువులు వాడాలి..



రైతులు భూసారం పెంచుకోవడానికి సేంద్రియ పద్ధతులు ఉపయోగించుకోవాలి. దీనిలో భాగంగా కోళ్ల ఎరువును కూడా పంటలకు ఉపయోగించుకోవచ్చు. సేంద్రీయ ఎరువుల వలన పంట దిగుబడి పెరుగుతుంది.

–యాదగిరి, వ్యవసాయ అధికారి, నిజాంపేట




చికెన్ (సుగుణ)	స్కిన్	స్కిన్‌లెస్
	180	210

భవిష్యం

మేషం: రహస్య విషయాలు తెలుసుకుంటారు. ప్రతిభ వెలుగులోకి వస్తుంది. ఆర్థిక ప్రగతి. కొన్ని సమస్యలు తీరతాయి. వ్యాపారాలు విస్తరిస్తారు. ఉద్యోగులకు హోదాలు.

వృషభం: పనుల్లో స్వల్ప ఆటంకాలు. వృథా ఖర్చులు. కుటుంబసభ్యులతో మాట పట్టింపులు. ఆలయాలు సందర్శిస్తారు. వృత్తి, వ్యాపారాలలో ఒత్తిడులు.



మిథునం: ప్రముఖులతో పరిచయాలు. సంఘంలో గౌరవం పెరుగుతుంది. ఆశ్చర్యకరమైన విషయాలు తెలుస్తాయి. వ్యాపారాలలో లాభాలు. ఉద్యోగులకు చిక్కుల నుంచి విముక్తి.

కర్కాటకం: శ్రమాధిక్యం. పనుల్లో అవాంతరాలు. వ్యయప్రయాసలు. మిత్రులతో కలహాలు. ఆలయాలు సందర్శిస్తారు. వృత్తి, వ్యాపారాలలో ఊహించని మార్పులు.

సింహం: కుటుంబంలో శుభకార్యాలు. ఆర్థికాభివృద్ధి. కీలక నిర్ణయాలు. వ్యవహారాలలో విజయం. విందువినోదాలు. వ్యాపారాలు లాభిస్తాయి. ఉద్యోగులకు ఇంక్రిమెంట్లు.

కన్య: ఆర్థిక లావాదేవీలు సంతృప్తినిస్తాయి. ప్రముఖులతో పరిచయాలు. భూ వివాదాలు పరిష్కారం. సంఘంలో గౌరవం. వ్యాపారాలలో లాభాలు. ఉద్యోగులకు కొత్త హోదాలు.

తుల: వ్యవహారాలలో అవాంతరాలు. వ్యయప్రయాసలు. బంధువులతో తగాదాలు. ఆలోచనలు స్థిరంగా ఉండవు. వ్యాపారాలు, ఉద్యోగాలు నిరాశ కలిగించవచ్చు.

వృశ్చికం: అనుకోని ప్రయాణాలు. కొన్ని పనులు వాయిదా వేస్తారు. ఆర్థిక పరిస్థితి అంతగా అనుకూలించదు. వ్యాపారాలలో లాభాలు సామాన్యమే. ఉద్యోగులకు పనిభారం.

ధనుస్సు: నూతన వ్యక్తులు పరిచయం. శుభవార్తలు అందుకుంటారు. ఆర్థికాభివృద్ధి. ముఖ్య నిర్ణయాలు. కార్యజయం. ఆహ్వానాలు, గ్రీటింగ్‌లు అందుతాయి. వ్యాపార, ఉద్యోగాలలో కొత్త ఆశలు.

మకరం: రుణ ఒత్తిడులు తొలగుతాయి. ఆప్తుల సలహాలు స్వీకరిస్తారు. భూములు, వాహనాలు కొంటారు. ఆలయాలు సందర్శిస్తారు. వృత్తి, వ్యాపారాలలో అనుకూల పరిస్థితి.

కుంభం: వ్యవహారాలు ముందుకు సాగవు. ఆర్థిక ఇబ్బందులు. మిత్రులు, కుటుంబ సభ్యులతో మాటపట్టింపులు. ఆధ్యాత్మిక చింతన. వ్యాపారాలు, ఉద్యోగాలలో మార్పులు.

మీనం: వ్యయప్రయాసలు. బంధు వర్గంతో తగాదాలు. ఆలోచనలు స్థిరంగా ఉండవు. అనారోగ్యం. వృత్తి, వ్యాపారాలలో చికాకులు పెరుగుతాయి.

– సింహంభట్ల సుబ్బారావు

హలో సాక్షి..
సిద్దిపేట: 98665 53321
సిద్దిపేట రూరల్: 90109 09073
సిద్దిపేట అర్బన్: 99859 16666
చిన్నకోడూరు: 97054 44264
నంగునూరు: 97053 47326
బెజ్జంకి: 94405 01027
చేర్యాల: 80961 45250
కొమురవెల్లి 95055 07605





సిద్దిపేటకమాన్: జిల్లా కేంద్రంలోని హౌసింగ్ బోర్డు కమాన్ వద్ద తాగు నీటి పైప్‌లైన్ లీకై నీరు వృథాగా పోతుంది. అధికారులు, ప్రజా ప్రతినిధులు నిత్యం ఆ రోడ్డు గుండా వెళ్తుంటారు. అయినా లీకేజీలను ఎవరూ పట్టించుకోవడం లేదు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి లీకేజీలు అరికట్టాలి.

పంపిన వారు: బి. రవి, సిద్దిపేట

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 9866553321

ఆఫర్లతో ఊపందుకున్న వ్యాపారాలు

- కొత్త సంవత్సరంలో జోరుగా విక్రయాలు
- కొనుగోలుదారురులకు ప్రత్యేక ఆఫర్లు

ప్రశాంత్‌నగర్(సిద్దిపేట):

నూతన సంవత్సరం రాకతో అన్ని రకాల వస్తువులు , ఎలక్ట్రానిక్ వస్తువులు, మొబైల్ ఫోన్లు, ద్విచక్ర వాహనాల అమ్మకాల జోరందుకున్నాయి. మాములుగా పండుగాల సమాయంలో విక్రయాదారులు అఫర్‌లను ప్రకటిస్తుంటారు, అలాగే నూతన సంవత్సర సమయంలోనూ వివిధ అఫర్లను ప్రకటించాయి. దీంతో క్రయా దారుడికి కుడా స్వల్పంగా ధర తగ్గటం వల్ల వస్తువులను ఖరీదు చేయుటకు ఉత్సహం చుపిస్తున్నారు. అనుకులంగా ఉన్నటువంటి వస్తువులను ఖరీదు చేసేందుకు ముందుకు వస్తున్నారు. అందులో భాగంగానే గత నేలల కంటే ఈ డిసెంబర్ నేల చివరలో జనవరి ప్రారంభంలో పలువ వస్తువులు, ఎలక్ట్రానిక్ వస్తువులు, ద్విచక్ర వాహనాల కొనుగోళ్లు పట్టణాల్లో , మండలాల్లో ఊపందుకున్నాయి.



వాహనాల కొనుగోలుకు ఫైనాన్సర్స్

దుకాణాల్లో పండుగ వాతారణం ..

అసలే ఇది అన్‌లైన్ ప్రపంచం అందులోనా ప్రతి ఇంట్లో ఎంత మంది కుటుంబ సభ్యులు ఉంటారో అందరికి ఒక మోబైల్ పోన్ ఖచ్చింతంగా ఉంటుంది. ముఖ్యంగా నెలవారి చెల్లింపులు(ఈఏమ్ఐ) పద్ధతిలో డబ్బులు చెల్లించుట, గతంలో కన్న కొద్దిగా మార్జిన్ తగ్గించి అమ్మడం, మోబైల్ ఖరీదు చేస్తే దానితో పాటు మెమోరీ కార్డు ఉచితంగా ఇవ్వడం వల్ల ప్రజలు ఖరీదులపై అసక్తి చుపుతున్నారు. ద్విచక్ర వాహనాలకు చెందిన యాజమాన్యాలు మేము దేనిలో తక్కువేం కాదు అనేలా.. గతంలో ఉన్న వాహన అమ్మాకపు ధర కంటే ఇపుడు స్వల్పంగా ధరను తగ్గించారు. దీంతో జిల్లా ముఖ్య పట్టణమైనా సిద్దిపేటలో వాహనల షోరూంల ముందు వచ్చి పోయో ప్రజలతో పండుగ వాతవరణం నెలకొంది. టీవీ లాంటి ఏలక్ట్రానిక్ వస్తువుల విషయానికోస్తే వాటికి సంబంధించి కుడా కొంచెం ధరలో మార్పు వచ్చింది. ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కుడా అఫర్ల వల్ల తక్కువ ధరకు అనుకులంగా వస్తువులు లభించడంతో ప్రజలు సైతం తమ అభిరుచిని, అనందన్ని వ్యక్తం చేస్తున్నారు.



వాహనం గురించి వివరిస్తున్న ఎగ్జిక్యూటివ్

అమ్మకాలు పెరిగాయి..



కొన్ని రోజులుగా వాహనాల విక్రయాలు పెరిగాయి. ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం ప్రారంభంలో ద్విచక్ర వాహనాలు క్రయాదారులు కొనుగోలు చేస్తున్నారు. ఇయార్ ఎండింగ్‌లో ఉన్నటు వంటి అఫర్లను ప్రజలు ఉపయోగించుకుంటున్నారు. ముఖ్యంగా ఇన్సురెన్స్ లాంటివి సహకరిస్తున్నాయి. అందుకు వాహనదారుడికి వాహన ఖరీదులో కొంత మొత్తం తగ్గుతుంది.

–బాలకృష్ణ, సెల్స్ ఎగ్జిక్యుటివ్, సిద్దిపేట

ఇన్సూరెన్స్‌లో తగ్గించారు..



నేను ద్విచక్ర వాహనాన్ని ఖరీదు చేశాను. అ వాహనానికి సంబంధించిన ఇన్సూరెన్స్‌లో నాకు తగ్గింపునిచ్చారు. రూ. 3000 విలువ గల ఇన్సూరెన్స్ ఉచితంగా అందించారు. దీంతో నాకు కోంత మేర లాభం చేకురింది. నేను నాతో పాటు నా మిత్రుడు , ఇద్దరం కలసి ఒకే విధమైనా ద్విచక్ర వాహనాన్ని ఖరీదు చేశాము.

–ముజఫర్ , ద్విచక్ర వాహన ఖరీదుదారుడు, సిద్దిపేట

న్యూస్ బాక్స్

మల్లన్నను దర్శించుకున్న కోదాడ జడ్జి



పూజలు చేసిన అనంతరం జడ్జి ప్రియాంక

కొమురవెల్లి(సిద్దిపేట): ప్రసిద్ధ పుణ్య క్షేత్రమైన కొమురవెల్లి శ్రీమల్లికార్జున స్వామిని సూర్యాపేట జిల్లా కోదాడ జడ్జి ప్రియాంక కుంటుంబ సభ్యులతో కలిసి సోమవారం దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ ఉప ప్రధాన అర్చకులు మహదేవుని మల్లికార్జున్, ఆలయ అధికారులు ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. పూజల అనంతరం శాలువ కప్పి స్వామివారి లడ్డు ప్రసాదాలు అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కొమురవెల్లి శ్రీమల్లన్న ఇష్టదైవమని, ప్రతి ఏటా స్వామిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో ఆలయ సిబ్బంది రావుల సుదర్శన్, నీల చంద్రశేఖర్, అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

నేడు బీజేపీ జాతీయ కార్యదర్శి కైలాస్ పర్యటన

ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): సిద్దిపేట జిల్లాలో మంగళవారం బీజేపీ జాతీయ కార్యదర్శి కై లాస్ విజయ్ వర్గీయ పర్యటించనున్నట్లు ఆ పార్టీ జిల్లా కార్యదర్శి మోహన్‌రెడ్డి తెలిపారు. సోమవారం జిల్లా కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జాతీయ నాయకుడితో పాటుగా పలువురు స్థానిక నాయకులు కూడా రానున్నట్లు తెలిపారు. జిల్లాలోని బీజేపీ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని జాతీయ కార్యదర్శి పర్యటనను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు యాదగిరి, లింగారెడ్డి, మార్కెండేయులు, భుమెష్‌గౌడ్, జనార్దన్ తదితరులు పాల్గొన్నారు.

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో..

కేసీఆర్ పాలనలో దళితులపై అణిచివేత

చేర్యాల(సిద్దిపేట):మూడున్నర సంవత్సరాల కేసీఆర్ పాలనలో దళితులపై దాడులు పెరిగిపోయాయని ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకుడు మల్లిగారి యాదయ్య ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ... సీఎం సొంత నియోజకవర్గంలోని కొండపాక మండల కేంద్రంలో బర్రె శ్రీనివాస్, సంపత్‌లపై దాడికి పాల్పడడం బాధాకరమన్నారు. దాడికి కారకులైన వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఆయన వెంట నాయకులు ముస్త్యాల ప్రభాకర్, సనవాల ప్రసాద్, దర్శనం వెంకన్న, బండ ఐలయ్య, బాల్‌నర్సయ్య తదితరులున్నారు.



మాట్లాడుతున్న యాదయ్య

రైతుల ప్రయోజనాలకే 24 గంటల విద్యుత్

బెజ్జంకి(సిద్దిపేట):

రైతుల ప్రయోజనాల కోసమే సీఎం కేసీఆర్ వ్యవసాయ రంగానికి 24గంటల విద్యుత్ సరఫరా చేస్తున్నట్లు రైతు సమన్వయ సమితి మండల కన్వీనర్ ఒంటెల సంపత్ రెడ్డి పేర్కొన్నారు. నిరంతర విద్యుత్ సరఫరా చేస్తున్నందుకు బెజ్జంకిలో సోమవారం సీఎం కేసీఆర్, మంత్రి హరీశ్‌రావు, ఎమ్మెల్యే రసమయి బాలకిషన్‌ల చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. అనంతరం ఆయన జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని బెజ్జంకి ఆస్పత్రిలో పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ రావుల నర్సయ్య, ఎంపీటీసీ సభ్యుడు లక్ష్మణ్ నాయకులు అన్నాడి సత్యనారాయణరెడ్డి, ఎలుకంటి శ్రీనివాస్‌రెడ్డి, బండారు రాములు, తాడిశెట్టి భూమయ్య, సోమ రాంరెడ్డి, కొండ్ల శ్రీపతి, దోనె రామారావు, అశోక్, జెల్ల ప్రభాకర్, మధు, శ్రీనివాస్, వేణు, బాబు, చంద్రయ్య పాల్గొన్నారు.



చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న నాయకులు

లోకల్ వాయిస్

స్పీడ్ బ్రేకర్స్ ఏర్పాటు చేయాలి



చేర్యాల(సిద్దిపేట): మండలంలోని ముస్త్యాల మోడల్ స్కూల్ సిద్దిపేట– జనగామ ప్రధాన రహదారి పక్కనే ఉంటుంది. రోడ్డుకు ఒక వైపు జెడ్పీహెచ్ఎస్, మరో పక్క మోడల్ స్కూల్ ఉన్నాయి. దీంతో నిత్యం ఇక్కడ వాహనాలతో రద్దీగా ఉంటుంది. రోడ్డును దాటాలంటే పాఠశాల విద్యార్థులు భయపడుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలి.

– శ్రావణ్‌కుమార్, విద్యార్థి, ముస్త్యాల

నష్టపరిహారం చెల్లించాలి


సమావేశంలో మాట్లాడుతున్న నర్సింహారెడ్డి

సంగారెడ్డి జోన్: గులాబీ రంగు పురుగుతో నష్టపోయిన పత్తి రైతులకు, దోమపోటుతో నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.25 వేల నష్టపరిహారం చెల్లించాలని భారతీయ కిసాన్ సంఘ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పి. నర్సింహారెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం భారతీయ కిసాన్ సంఘం జిల్లా కార్యాలయంలో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన రాష్ట్ర ఉపాధ్యక్షులు నర్సింహారెడ్డి మాట్లాడుతూ చెరుకు ట్రాక్టర్లు, లారీలు సంగారెడ్డి పట్టణంలో నుంచి రావడం నిషేధం ఉన్నందున రైతులకు తీవ్ర ఇబ్బంది కలుగుతుందని సంగారెడ్డి పట్టణానికి రింగు రోడ్డు ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. జోన్ పరిధిలోని చెరుకు రైతులకు రెగ్యూలర్‌గా పర్మిట్‌లు ఇవ్వాలని, ప్లానిటేషన్ పెరుగుటకు రైతులకు ప్రోత్సాహం ఇవ్వాలన్నారు. భారతీయ కిసాన్ సంఘ్ కేంద్ర సంఘటన కార్యదర్శి దినేష్ కులకర్ణి, జనవరి 19న సంగారెడ్డి జిల్లా కార్యాలయానికి వస్తున్నందున కిసాన్ సంఘ్ సభ్యులతోపాటు ఖచ్చితంగా రైతులందరూ హాజరుకావాలన్నారు. ఈ కార్యక్రమంలో భారతీయ కిసాన్‌సంఘం జిల్లా అధ్యక్షులు బి.నర్సింహారెడ్డి, మురళీధర్‌రెడ్డి, సదానందరెడ్డి, యాదగిరిరెడ్డి, వీరప్ప, జగదీశ్వర్, ఆశిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కొండెక్కిన చికెన్


జోగిపేటలోని చికెన్ కట్ చేస్తున్న వ్యాపారి


గుడ్లు పంపిణీ చేస్తున్న వ్యాపారులు

జోగిపేట(అందోల్): చికెన్ ధర ఒక్కసారిగా పెరిగింది. గుడ్డ ధర మాత్రం కాస్త తగ్గింది. వారం రోజులుగా చికెన్ ధర పెరుగుతూ వస్తోంది. కిలోకు రూ.60 నుంచి 70 వరకు పెరిగింది. ప్రస్తుతం కోడి ధర కిలో లైవ్ రూ.120, మాసం ధర కిలోకు రూ.180 చొప్పున విక్రయిస్తున్నారు. చలి కాలం కావడంతో ధరలు పెరిగినట్లుగా వ్యాపారస్తులు చెబుతున్నారు. చలికి తట్టుకోక చాలా వరకు పౌల్ట్రిఫాంలల్లో కూడా కోళ్లు వివిధ కారణాలతో తగ్గిపోయినట్లు తెలుస్తోంది. నెల, రెండు నెలల క్రితం గుడ్డు ధర రూ.6కు ఎగబాకగా ప్రస్తుతం గుడ్డు ధర రూ.3.81 కు హోల్‌సేల్ ధరలకు లభిస్తున్నాయి. దుకాణాలల్లో రూ.4.50 నుంచి రూ.5 వరకు విక్రయిస్తున్నారు. ధర పెరగడంతో వారం రోజులుగా విక్రయాలు తగ్గినట్లుగా విక్రయదారులు చెబుతున్నారు. నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకొని అధిక ధర అయినా చికెన్ విక్రయాలు జోరుగా సాగాయి.

మూడేళ్ల చిన్నారిపై అత్యాచారం?

- ఆలస్యంగా వెలుగులోకి..
- నిందితుడిపై కిడ్నాప్, నిర్భయ చట్టం కింద కేసు

రామచంద్రాపురం(పటాన్‌చెరు): అభంశుభం తెలియని మూడేళ్ల చిన్నారిపై ఓ కామాంధుడు అత్యాచారానికి పాల్పడిన సంఘటన రామచంద్రాపురం పట్టణంలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పోలీసుల కథనం ప్రకారం.. బీహార్ రాష్ట్రానికి చెందిన ఓ కుటుంబం జీవనోపాధి కోసం కొన్నేళ్ల క్రితం రామచంద్రాపురం వలస వచ్చింది. కూలీనాలి చేసి జీవిస్తున్న దంపతులకు మూడేళ్ల కూతురు ఉంది. ఆదివారం రాత్రి తల్లి కూతురును తీసుకొని పట్టణంలోని సంతకు వెళ్లింది. సంతలో చిన్నారి తప్పిపోయింది. అదే సమయంలో ఓ వ్యక్తి (50) ఏడుస్తున్న చిన్నారికి బిస్కెట్లు ఇచ్చి పట్టణంలోని భెల్ ఆర్టీసీ డిపో వెనుక ఉన్న పొదల్లోకి తీసుకెళ్లాడు. మద్యం మత్తులో అత్యాచారానికి పాల్పడ్డాడు. చిన్నారి ఏడుపు అక్కడే ఉన్న ఆర్టీసీ సిబ్బందికి వినపడడంతో వారు అటు వైపు వెళ్లగా నిందితుడు పరరాయ్యాడు. వెంటనే వారు స్థానిక పోలీసులకు సమాచారం ఇచ్చారు. సంఘటనా స్థలానికి చెరుకున్న పోలీసులు చిన్నారిని చికిత్స నిమిత్తం నగరంలోని నిలోఫర్ ఆస్పత్రికి తరలించారు. అత్యాచారం చేసిన వ్యక్తిని అమీన్‌పూర్ పరిధిలోని ఇసుక బావికి చెందిన శ్రీనివాస్‌గా పోలీసులు గుర్తించినట్లు తెలుస్తోంది. నిందితుడిపై కిడ్నాప్, అత్యాచారం, నిర్భయ చట్టం కింద కేసు నమోదు చేసినట్లు సీఐ భాస్కర్ తెలిపారు.

గాయపడిన వ్యక్తి చికిత్సపొందుతూ కన్నుమూత

సంగారెడ్డి రూరల్: గుర్తు తెలియని వాహనం ఢీకొని గాయపడిన వ్యక్తి చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన సోమవారం చోటుచేసుకుంది. రూరల్ ఎస్‌ఐ యాదవరెడ్డి కథనం ప్రకారం హైదరాబాద్‌కు చెందిన గులాం రసూల్(50) కవలంపేటలోని తన చెల్లెలి వద్దకు వచ్చి తిరిగి హైదరాబాద్‌కు వెళ్లేందుకు ఆదివారం సాయంత్రం బస్‌స్టాప్ వద్ద నిలబడ్డాడు. ఈ క్రమంలో వేగంగా దూసుకొచ్చిన గుర్తు తెలియని వాహనం అతడిని ఢీకొంది. ఈ ప్రమాదంలో తీవ్ర గాయాలపాలైన రసూల్‌ను హైదరాబాద్‌లోని గాంధీ ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ సోమవారం సాయంత్రం మృతి చెందినట్లు ఎస్‌ఐ తెలిపారు. మృతుని కుమారుడు శేఖ్ అఫ్సర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

దేవీప్రసాద్‌ను కలిసిన టీఎన్‌జీఓ నేతలు


దేవీప్రసాద్‌ను కలిసిన అధ్యక్ష, కార్యదర్శులు

సంగారెడ్డి జోన్ : రాష్ట్ర బ్రూవరీస్ చైర్మన్ దేవీప్రసాద్, టీఎన్‌జీఓ రాష్ట్ర అధ్యక్షుడు కారం రవీందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి మామిళ్ల రాజేందర్‌ను తెలంగాణ నాన్ గజిటెడ్ ఉద్యోగుల సంఘం నాయకులు కలిశారు. హైదరాబాద్‌లోని టీఎన్‌జీఓ కేంద్ర కార్యాలయంలో కలిసి నూతన సంవత్సరం సందర్భంగా బొకేలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. కలిసిన వారిలో జిల్లా అధ్యక్షులు సుశీల్‌బాబు, ప్రధాన కార్యదర్శి జావేద్ అలీ, సిద్దిరాం, గౌస్, షకీల్, వెంకట్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

ఎన్‌ఎస్‌ఎస్ సేవా కార్యక్రమాలపై సంతృప్తి


వలంటీర్లతో మాట్లాడుతున్న చంద్రు

నారాయణఖేడ్: ఎన్‌ఎస్‌ఎస్ వలంటీర్లు చేపట్టిన సేవా కార్యక్రమాలు రాష్ట్ర సమన్వయకర్త, ఉస్మానియా యూనివర్సిటీ ఆచార్యులు చంద్రు సోమవారం సందర్శించి సంతృప్తి వ్యక్తం చేశారు. మండలంలోని తుర్కాపల్లి గ్రామంలో వారం రోజులుగా ఖేడ్ జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఎన్‌ఎస్‌ఎస్ వలంటీర్లతో ఆయన ప్రత్యేకంగా మాట్లాడారు. శిబిరం వివరాలను అడిగి తెలుసుకున్నారు. వలంటీర్లు గ్రామంలో శ్రమదానం నిర్వహించారు. గ్రామంలోని వీధులను శుభ్రపర్చారు. రోడ్ల పక్కన పెరిగిన పిచ్చిమొక్కలను తొలగించారు. స్వచ్ఛత, పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రతలపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ప్రొగ్రాం అధికారి విష్ణు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై పోరుబాట


సమావేశంలో మాట్లాడుతున్న సాయిలు

సంగారెడ్డిజోన్: ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 2వ తేదీ నుంచి 23 వరకు గ్రామాల్లో సర్వేలు చేస్తున్నట్లు టీమాస్ జిల్లా నాయకులు సాయిలు అన్నారు. సోమవారం కేవల్ కిషన్ భవన్‌లో సంగారెడ్డి మండల కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో సైతం గ్రామ గ్రామాన సర్వేలు నిర్వహించి ప్రజా సమస్యలను తెలుసుకుంటామన్నారు. ఈ నెల 16 నుంచి 19వ తేదీ వరకు వచ్చిన సమస్యలపై స్థానిక మండల కార్యాలయాల ఎదుట ధర్నాలు నిర్వహిస్తామన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. దళిత , గిరిజన, వెనుకబడి తరగతులు, వ్యవసాయం, కార్మికులు, కూలీలు, విద్యార్థులు , నిరుద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాటాలు చేస్తామన్నారు. ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులు దళితులకే సక్రమంగా వినియోగించేలా ప్రభుత్వం చొరవ చూపాలన్నారు. ప్రభుత్వం సబ్సిడి కోసం దరఖాస్తు చేసుకున్న నిరుద్యోగ యువతీయువకులకు సకాలంలో రుణాలు మంజూరు చేయాలన్నారు. సమావేశంలో నాయకులు కృష్ణ, శ్రీధర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో రైతు మృతి

సదాశివపేట(సంగారెడ్డి): విద్యుత్ షాక్‌తో రైతు మృతి చెందిన సంఘటన సదాశివపేట మండలం వెంకటాపూర్ గ్రామ శివారులో చోటుచేసుకుంది. ఇన్‌స్పెక్టర్ సురేందర్‌రెడ్డి కథనం ప్రకారం.. వెంకటాపూర్ గ్రామానికి చెందిన కూరగాయల నర్సింలు(33) స్థానికంగా వ్యవసాయం చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. సోమవారం రాత్రి 7 గంటల సమయంలో గ్రామ పరిధిలోని బండ్లబాట మీదుగా బైక్‌పై సదాశివపేట పట్టణానికి వస్తుండగా మార్గమధ్యలో విద్యుత్ వైరు తెగిపడింది. దీంతో రైతు అక్కడికక్కడే మృతిచెందాడు. మృతుడికి భార్య జ్యోతి, కూతురు, కుమారుడు ఉన్నారు. మృతురాలి భార్య జ్యోతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఇన్‌స్పెక్టర్ సురేందర్‌రెడ్డి తెలిపారు.



సీసీఎంబీ ఏమైంది?

రూ.1200కోట్ల ప్రాజెక్టు.. 180 ఎకరాల స్థలం.. తెలంగాణకు ప్రతిష్టాత్మకమైన ప్రాజెక్టు.

కొలిక్కిరాని స్థల వివాదం.. ఏళ్లుగా సాగుతున్న వ్యవహారం

మానవ మూలకణాలతోపాటు పలు అంశాలపై నిరంతర పరిశోధనలు చేసే అవకాశం.. వందలాది మందికి ఉపాధి కల్పన. 11వ పంచవర్ష ప్రణాళిక కాలంలో మంజూరైనా సీసీఎంబీ ఈ రోజు వరకు ముందుకు సాగడం లేదు. భూమి కేటాయింపు వివాదం కోర్టులో కొనసాగుతున్నా.. దాన్ని పట్టించుకుని పరిష్కరించడంలో అధికారులకు తీరిక లేకుండాపోయింది. చివరకు అందులో భాగమైన రూ.300 కోట్ల ప్రాజెక్టు మన రాష్ట్రం నుంచి బెంగాల్‌కు తరలిపోయింది. ప్రస్తుతం మిగిలిఉన్న ప్రాజెక్టును ప్రారంభించడానికి తెలంగాణ ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

యాదాద్రి నుంచి యంబ నర్సింహులు:

సీసీఎంబీ (సెంటర్ ఫర్ సెల్యూలర్ అండ్ మాలిక్యులార్ బయోలజీ) పరిశోధన కేంద్రం ఏర్పాటులో తీవ్ర జాప్యం జరుగుతోంది. తెలంగాణకు అత్యంత ప్రతిష్టాత్మకమైన ప్రాజెక్టుగా భావిస్తున్న సీసీఎంబీ ఏర్పాటుపై ఆరు నెలల క్రితం మరోమారు చర్చ ప్రారంభమైనా పనులు మాత్రం ముందుకు సాగడం లేదు. భువనగిరి ఎంపీ బూర నర్సయ్యగౌడ్ సంబంధిత కేంద్ర మంత్రి హర్షవర్ధన్‌కు సీసీఎంబీ ప్రారంభించాలని విజ్ఞప్తి చేయడంతో ఈ ప్రక్రియలో కాస్త కదలిక వచ్చింది.



సీసీఎంబీకి కేటాయించిన స్థలం

సీసీఎంబీలో ఏం చేస్తారంటే..

ప్రధానంగా మానవుల మూల కణాలపై పరిశోధనలు చేస్తారు. వివిధ రుగ్మతల గురించే కాకుండా క్యాన్సర్ వచ్చే అవకాశాలను ముందుగానే గమనించి జాగ్రత్తలు తీసుకునే అవకాశం ఇక్కడ జరిగే రీసెర్చ్‌ద్వారా ఉంటుంది.

ఇవీ ప్రధాన అడ్డంకులు..

సీసీఎంబీ కోసం 2008లో కేటాయించిన భూమిలో 35 ఎకరాల ప్రభుత్వ భూమి 115 ఎకరాల భూదాన్ భూమి ఉందనేది వివాదం. ఈ స్థలాన్ని 26 ఏళ్ల కిందటే ఒకరు కబ్జా చేసి ప్లాట్లు విక్రయించారని రెవెన్యూ సర్వేలో వెల్లడైంది. ఆ రియల్టర్ హైకోర్టులో కేసు వేయించి స్టే తీసుకురావడంతో ఈ ప్రాజెక్టు ఆగిపోయింది. దీంతో జిల్లా రెవెన్యూ శాఖ తిరిగి హైకోర్టులో పిటిషన్ వేసింది. సీసీఎంబీ కోసం 35 ఎకరాల ప్రభుత్వ స్థలంపోను మిగతా భూమిని కొనుగోలు చేయడానికి సీసీఎంబీ సుమారు రూ.10 కోట్లు ప్రభుత్వానికి చెల్లించింది.

అత్యంత ప్రతిష్టాత్మకం.. అయినా జాప్యం

- నల్లగొండ జిల్లాలోని బీబీనగర్ వద్ద ఈప్రాజెక్టు నిర్మాణం కోసం కేటాయించిన స్థలం స్వాధీనం వ్యవహారం కొలిక్కి రావడం లేదు. దీంతో భువనగిరి మండలం పగిడిపల్లి వద్ద మరో స్థలాన్ని సీసీఎంబీ కోసం పరిశీలించారు.
- 11వ పంచవర్ష ప్రణాళికలో చేపట్టిన ఈ ప్రాజెక్టు మరో ప్రణాళిక వరకైనా ప్రారంభమయ్యే పరిస్థితి కన్పించడం లేదు. బీబీనగర్ పక్కనే రంగాపురంలో 180 ఎకరాల్లో సీసీఎంబీని ఏర్పాటు చేయడానికి కేంద్రం అనుమతినిచ్చింది.
- 2005–09 ప్రణాళికలో ఈ మంజూరు జరిగింది. రంగాపురం వద్ద భూములపై ఆశలు పెట్టుకున్న సీసీఎంబీకి ఏళ్లుగా అవాంతరాలు ఎదురవుతూనే ఉన్నాయి.
- ప్రభుత్వం అంగీకరించడంతో రూ.1200కోట్లుతో దీన్ని నిర్మించాలనుకున్నారు. ఈ నిధులకు ప్రణాళిక సంఘం, ఆర్థిక సంఘం ఆమోదమూ లభించింది.
- 2008లో స్థలం కూడా ఎంపిక చేశారు. కానీ స్థలం విషయంలో తలెత్తిన ఇబ్బందులతో కథ మొదటికొచ్చింది. స్థలం విషయంలో ఏర్పడుతున్న అడ్డంకిని అధిగమించేందుకు భువనగిరి మండలం పగిడిపల్లి వద్ద మరో స్థలాన్ని భువనగిరి ఎంపీ బూర నర్సయ్యగౌడ్, సీసీఎంబీ డైరెక్టర్ రాకేశ్‌మిశ్రా, కలెక్టర్ అనితా రామచంద్రన్, ఆర్డీఓ ఎంవీ భూపాల్‌రెడ్డి తదితరులు పరిశీలించారు.



నిర్మల్‌లో 'తేనెశుద్ధి'

గిరిజనులకు మెరుగైన మార్కెటింగ్ సౌకర్యం

నిర్మల్ నుంచి వారల్ పవన్‌కుమార్ :

మార్కెట్‌లో ఏ వస్తువునైనా కల్తీ చేసేస్తున్నారు.. ఇక తేనె విషయంలో ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. ఈ రోజుల్లో నాణ్యమైన తేనె పొందాలంటే చాలా కష్టం. ఈ క్రమంలో నాణ్యమైన తేనెకు మంచి మార్కెట్ కల్పిస్తోంది జీసీసీ (గిరిజన సహకార సంస్థ). ఈ సంస్థ ఆధ్వర్యంలో నిర్మల్‌లోని సోఫినగర్‌లో తేనెశుద్ధి కర్మాగారం ఏర్పాటు చేశారు. దాదాపు రూ.రెండు కోట్లతో గతేడాది అక్టోబర్‌లో తేనెశుద్ధి కర్మాగారాన్ని ప్రారంభించారు. రోజుకు 750 కిలోల తేనెను శుద్ధిచేసే సామర్థ్యంతో ఈ కర్మాగారం ఏర్పడింది. నిర్మల్ చుట్టుపక్కల అడవుల నుంచి తేనెను సేకరిస్తున్న గిరిజనులకు ఇక్కడ దాన్ని సులువుగా విక్రయించుకునే వెసులుబాటు కలిగింది. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో అటవీ ప్రాంతం అధికంగా ఉండడంతో నిర్మల్‌లో తేనెశుద్ధి కర్మాగారాన్ని ఏర్పాటు చేశారు.



> *శుద్ధి చేసిన తేనె కేజీ బాటిల్ ధర రూ.330, అరకేజీ రూ.175, పావుకేజీ రూ.100గా ధరలను నిర్ణయించారు. తేనెను విక్రయించేందుకు డిస్ట్రిబ్యూటర్లను ఏర్పాటు చేస్తున్నారు. వీటితోపాటు సొసైటీల ద్వారా విక్రయిస్తున్నారు. హైదరాబాద్‌లో దామోదరం సంజీవయ్య భవన్‌లో అందుబాటులో ఉంది. ఆసిఫాబాద్, కాగజ్‌నగర్, ఉట్నూర్, ఇచ్చోడ, జన్నారంలలో కౌంటర్లు ఉన్నాయి.*



తెలంగాణలోనే తొలి కర్మాగారం..

ఉమ్మడి రాష్ట్రంలో చిత్తూరు, రాజమండ్రిలో తేనెశుద్ధి కర్మాగారాలు ఉండగా, తెలంగాణ ఏర్పాటు తర్వాత నిర్మల్‌లో తొలి కర్మాగారాన్ని ఏర్పాటు చేశారు. అడవుల ఖిల్లాగా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా పేరొందడంతో పాటు నిర్మల్‌లోనూ అడవుల విస్తీర్ణం ఎక్కువగా ఉండడంతో కర్మాగారాన్ని ఇక్కడ ఏర్పాటు చేశారు. దీంతో గిరిజనులకు ఉపాధి లభించడంతోపాటు, వినియోగదారులకు నాణ్యమైన తేనె లభిస్తోంది. బహిరంగ మార్కెట్‌లో దొరికే తేనె కంటే తక్కువ ధరకే విక్రయిస్తున్నారు. దాదాపు రూ.2 కోట్లతో ఈ కర్మాగారాన్ని నిర్మించారు. ప్రస్తుతం ఇది తాత్కాలిక భవనంలో నడుస్తోంది.

గిరిజనుల నుంచి కేజీ రూ. 140 చొప్పున ముడితేనెను జీసీసీ సేకరిస్తుంది. ఇలా సేకరించిన తేనెను వివిధ దశల్లో శుద్ధి చేసి వాటిని బాటిళ్లలో నింపి విక్రయిస్తారు. బాటిళ్లలో నింపి విక్రయించేందుకు ఇప్పటికే 600 క్వింటాళ్ల తేనె సిద్ధంగా ఉందని అధికారులు చెబుతున్నారు. పూర్తిసామర్థ్యం మేరకు తేనెశుద్ధి కర్మాగారం పనిచేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు వారు పేర్కొంటున్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో స్టాళ్లను ఏర్పాటుచేసే అవకాశాన్ని పరిశీలిస్తున్నామని యూనిట్ మేనేజర్ సదానంద్ వెల్లడించారు.

గిరిజనులకు కిలోకు రూ.140

న్యూ ఇయర్ జోష్

2018 ఆంగ్ల సంవత్సరానికి సంగారెడ్డి, సిద్దిపేట, మెదక్ జిల్లా లవాసులు ఆనందోత్సాహాల మధ్య స్వాగతం పలికారు. డిసెంబర్ 31 అర్ధరాత్రి వరకు మేల్కొని సంబరాలు జరుపుకున్నారు. కొత్త ఏడాదికి స్వాగతం పలుకుతూ కేక్‌లు కట్ చేసి రోడ్లపై కేరింతలతో ఉత్సాహంగా గడిపారు. సోమవారం పిక్నిక్ స్పాట్లలో కొందరు ఎంజాయ్ చేయగా, ఆలయాల్లో భగవంతుడి సన్నిధిలో మరికొందరు గడిపి కొత్త ఏడాదిని ఆహ్వానించారు. చర్చిలు, గుడుల్లో భక్తులు పూజలు చేశారు. చిన్నారులు, మహిళలు, యువత ఆనందానికి అవధులు లేకుండాపోయాయి.





రేగోడ్(మెదక్): రేగోడ్‌లో ఆదివారం అర్ధరాత్రి న్యూ ఇయర్ నృత్యాలు



మెదక్ మున్సిపాలిటీ: నవాబుపేట వీధిలో యువత సంబరాలు



కోమటి చెరువు కట్టపై ఆనందంగా గడుపుతున్న జనం



కోమటిచెరువు ట్యాంక్‌బండ్‌పై సందడి



కోమటిచెరువుపై సెల్ఫీ దిగుతున్న యువకులు



గజ్వేల్‌రూరల్(గజ్వేల్): గజ్వేల్‌లో జరిగిన కొత్త సంవత్సర వేడుకల్లో ఎస్‌ఐ కమలాకర్



సిద్దిపేట కోమటిచెరువుపై కేరింతలు కొడుతున్న యువకులు



కాడిపల్లి(నర్సాపూర్): కాడిపల్లి సీఎస్‌ఐ చర్చిలో ప్రార్థనలు చేస్తున్న భక్తులు



రాంచంద్రపురం(పటాన్‌చెరు): కేక్ కట్‌చేస్తున్న బండ్లగూడ సర్పంచ్ జయమ్మ



రాయికోడ్(అందోల్): ఆనందంతో చిందులు వేస్తున్న యువకులు



మనూరు(నారాయణఖేడ్): మనూరు మండలం దుదగొండలో నూతన సంవత్సర జోష్

కార్పొరేట్‌కు దీటుగా..

- ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో డిజిటల్ విద్యాబోధన
- కొత్త పుస్తకాలతో గ్రంథాలయం
- అన్ని గ్రూప్‌లకు పూర్తి స్థాయి లెక్చరర్లు
- ఆనందం వ్యక్తం చేస్తున్న విద్యార్థులు

నర్సాపూర్‌రూరల్: కార్పొరేట్ కాలేజీలకు దీటుగా నిర్మించిన కొత్త భవనంలోకి ప్రభుత్వ డిగ్రీ కళాశాలను షిఫ్ట్ చేసి విద్యాబోధన ప్రారంభించారు. అన్ని హంగులో నూతన భవనంలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులతోపాటు లెక్చరర్లు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. నియోజకవర్గ కేంద్రమైన నర్సాపూర్ పట్టణంలో డిగ్రీ కళాశాల లేకపోవడంతో 2008 వరకు ఇంటర్ పూర్తి చేసుకున్న విద్యార్థులు పై చదువుల కోసం ఇబ్బందులు పడేవారు. ఇంటర్ పూర్తి చేసుకున్న ఇక్కడి విద్యార్థులు 50కిలో మీటర్ల దూరంలో ఉన్న హైదరాబాద్ లేదా 29 కిలోమీటర్ల దూరంలో ఉన్న సంగారెడ్డి తదితర దూర ప్రాంతలకు వెళ్లి డిగ్రీ చదువుకునేవారు. పలుమార్లు అధికారులు, ప్రజాప్రతినిధులతో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు డిగ్రీ కళాశాల ఏర్పాటుకు మొరపెట్టుకున్నారు. దీంతో ఉమ్మడి రాష్ట్రంలో స్థానిక ఎమ్మెల్యే, మాజీ మంత్రి సునీతారెడ్డి నర్సాపూర్‌కు 2008లో ప్రభుత్వ డిగ్రీ కళాశాలను మంజూరు చేయించారు. 2008–09 విద్యా సంవత్సరంలో డిగ్రీ కళాశాల అడ్మిషన్లు తీసుకొని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో షిఫ్టల పద్ధతిన కొనసాగించారు. ఇలా ఈ విద్యా సంవత్సరం నవంబర్ 30వరకు డిగ్రీ కళాశాల షిఫ్ట్ పద్ధతిన కొనసాగింది. స్వంత భవనం లేకపోవడంతోపాటు కనీస సదుపాయాలు లేక షిఫ్ట్ పద్ధతిలో 8 సంవత్సరాలు కొనసాగింది. డిగ్రీ కళాశాల మంజూరు చేసిన సమయంలోనే మాజీ మంత్రి సునీతారెడ్డి కళాశాల భవనం నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయించారు. స్థానికంగా అనువైన స్థలం అందుబాటులో లేకపోయింది. దీంతో మెదక్–నర్సాపూర్ రహదారిలో పెద్దచింతకుంట గేటు సమీపంలో నాలుగు ఎకరాల్లో స్థలం కేటాయించి భవనం నిర్మించారు. పనులు చేపట్టిన కాంట్రాక్టర్ నిర్లక్ష్యానికి తోడు ప్రత్యేక తెలంగాణ ఉద్యమం, రాష్ట్ర ఏర్పాటు వంటి ప్రక్రియలతో సకాలంలో భవనం పూర్తి కాలేదు.



కొత్త భవనంలో ఆనందంగా విద్యార్థులు

ఇప్పటికీ ఇంకా కొన్ని గదులు అసంపూర్తిగానే ఉన్నాయి. ప్రస్తుతం ఉన్న విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా గదులు పూర్తి చేశారు. కొత్త భవనంలో కంప్యూటర్లు, డిజిటల్ తరగతి గదులు, లైబ్రరీ, ల్యాబ్‌లు, కార్పొరేట్ స్థాయిలో ఫర్నిచర్ సదుపాయాలను కల్పించి ఎట్టకేలకు ప్రారంభించారు. ప్రస్తుతం డిగ్రీ కళాశాలలో బీఏ, బీకాం, బీఎస్సీలో బీజెడ్‌సీ, ఈ నాలుగు గ్రూపుల్లో మొత్తం 130 మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు. అసంపూర్తి గదులను పూర్తి చేస్తే ఒక్కో గ్రూప్‌లో తెలుగు మీడియంలో ఆరు వందల మంది, ఇంగ్లిష్ మీడియంలో సైతం ఆరువందల మంది చొప్పున విద్యను అభ్యసించే సదుపాయం ఏర్పడుతుంది. త్వరితగతిన గదులను నిర్మించి భవిష్యత్ విద్యార్థులకు ఉపయోగపడేలా చేస్తారని ఆశిద్దాం.


ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చదివి పీజీ చేసే వారికి నజరానా..

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చదివి ప్రభుత్వ అనుబంధ యూనివర్సిటీలలో పీజీ చేస్తే ప్రభుత్వం నుండి ఒక్కో విద్యార్థికి రూ. లక్ష నజరానా వస్తుంది. దీంతోపాటు ప్రభుత్వ ఉద్యోగాలలో సైతం మంచి అవకాశాలు ఉంటాయి. ప్రైవేట్‌కు దీటుగా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సదుపాయాలతోపాటు మంచి విద్యా బోధన అందిస్తున్నాం. ప్రతీ విద్యార్థి ప్రైవేట్ మోజులో పడకుండా ప్రభుత్వ కళాశాలలోనే చదువుకోవాలి.

– డాక్టర్ దామోదర్, ప్రిన్సిపాల్



డిజిటల్ తరగతి గది



లైబ్రరీ



పెద్దచింతకుంట వద్ద నిర్మించిన డిగ్రీ కళాశాల భవనం

కుస్తీమే సవాల్

- రాష్ట్రస్థాయి కుస్తీ, చెస్ పోటీలకు సిద్ధమవుతున్న విద్యార్థులు
- 23మంది విద్యార్థులకు శిక్షణ ఇస్తున్న పీడీ

జిన్నారం(పటాన్‌చెరు): ప్రతీ రోజు ఉదయం, సాయంత్రం వేళల్లో విద్యార్థులు కుస్తీలో ప్రత్యేక శిక్షణ తీసుకుంటున్నారు. ఈ నెల 10 నుంచి హైదరాబాద్ గచ్చిబౌలి స్టేడియంలో జరిగే కుస్తీ పోటీలకు విద్యార్థులు సన్నద్ధమవుతున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 23మంది విద్యార్థులు కుస్తీ, చెస్ పోటీలకు జిన్నారంలోని గిరిజన బాలుర వసతి గృహంలో ప్రత్యేక శిక్షణను తీసుకుంటున్నారు. ఇందుకోసం పాఠశాల ఉపాధ్యాయులు క్రీడాకారులకోసం ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. శిక్షణకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.

ఈ నెల 10 నుంచి 13వరకు హైదరాబాద్ గచ్చిబౌలి స్టేడియంలో గురుకుల పాఠశాలల రాష్ట్ర స్థాయి ఇంటర్ సొసైటీ పోటీలను నిర్వహించనున్నారు. ఈ పోటీలకు శిక్షణను పొందేందుకు గురుకుల సొసైటీ ఆధ్వర్యంలో జిన్నారంలోని గిరిజన బాలుర వసతిగృహం పాఠశాలలో సౌకర్యాలు కల్పించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఆయా పాఠశాలలకు చెందిన విద్యార్థులకు వారం రోజుల నుంచి ఇక్కడ కుస్తీ, చెస్ పోటీల్లో శిక్షణ పొందుతున్నారు. పాఠశాల పీడీ బాబులాల్ ఆధ్వర్యంలో మొత్తం 23మంది విద్యార్థులలో 19మంది విద్యార్థులకు కుస్తీ, నలుగురికి చెస్‌పోటీల్లో శిక్షణను అందిస్తున్నారు. ఉదయం 5 నుంచి 8 గంటల వరకు, సాయత్రం 4 నుంచి 7.30గంటల వరకు శిక్షకులు విద్యార్థులకు కుస్తీ, చెస్ పోటీల్లో శిక్షణను అందిస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా నర్సాపూర్, అశోక్‌నగర్, వరంగల్, ఖమ్మం, జిన్నారం, కొడంగల్, చీమన్‌పల్లి, గాంధారీ పట్టణాల్లోని గురుకుల పాఠశాలల నుంచి వచ్చిన విద్యార్థులు శిక్షణను పొందుతున్నారు.



కుస్తీ పోటీల శిక్షణలో నిమగ్నమైన విద్యార్థులు

రాష్ట్ర స్థాయిలో విజయం సాధిస్తాం



కుస్తీ పోటీల్లో రాష్ట్ర స్థాయిలో విజయం సాధిస్తా. జిన్నారంలోని గురుకుల పాఠశాలలో మాకు ఉత్తమమైన శిక్షణ అందిస్తున్నారు. ప్రస్తుతం మేం పూర్తి శిక్షణతో ఉన్నాం. ఎలాంటి సవాళ్లనైనా ఎదుర్కొంటాం.

– ఉమేశ్, అశోక్‌నగర్

చెస్‌లో పట్టు సాధిస్తాం



చెస్‌లో తగిన శిక్షణ పొందుతున్నాం. ఇక్కడి ఉపాధ్యాయులు మమ్మల్ని బాగా చూసుకుంటున్నారు. శిక్షకులు కూడా మాకు మెరుగైన శిక్షణ అందిస్తున్నారు. రాష్ట్ర స్థాయి పోటీల్లో తప్పక విజయం సాధిస్తాం. *– అశోక్, నర్సాపూర్*

పోటీలకు సన్నద్ధం చేస్తున్నాం



రాష్ట్రంలోని వివిధ పాఠశాలల నుంచి వచ్చిన విద్యార్థులకు కుస్తీ, చెస్ పోటీల్లో తగిన శిక్షణ అందిస్తున్నాం. విద్యార్థులు మేం చెప్పిన మెలకువలను పాటిస్తున్నారు. రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ప్రతిభను కనబరుస్తారనే నమ్మకం ఉంది.

– బాబులాల్, పీడీ గురుకుల పాఠశాల జిన్నారం

విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా చర్యలు

ఆయా జిల్లాల నుంచి వచ్చిన విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నాం. శిక్షణ పొందుతున్న విద్యార్థులకు సరైన పోషక ఆహారాన్ని ఇచ్చేలా చూస్తున్నాం. రాష్ట్ర స్థాయిలో జరిగే పోటీలకు మా పాఠశాలల్లో శిక్షణ ఇచ్చేలా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవడం సంతోషం. విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నాం.

– సురేష్, ఇన్‌చార్జి ప్రిన్సిపాల్

బాగా పని చేయండి

కేక్ కట్ చేసిన ఎస్పీ చందన దీప్తి



కేక్ కట్ చేస్తున్న ఎస్పీ చందన దీప్తి

మెదక్ మున్సిపాలిటీ: కొత్త సంవత్సరంలో పోలీస్ సిబ్బంది బాగా పని చేసి డిపార్ట్‌మెంట్‌కు మంచి పేరు తీసుకురావాలని ఎస్పీ చందన దీప్తి సూ చించారు. 2018 నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని సోమవారం తన కార్యాలయంలో ఆమె కేక్ కట్ చేసి పోలీస్ సిబ్బందికి పంచిపెట్టా రు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు పోలీసులపై నమ్మకం కలిగేలా పోలీసు యంత్రాంగం పని చేయాలన్నారు. ప్రజలతో స్నేహపూర్వకంగా ఉంటూ, వారికి పోలీసుల పట్ల మంచి ఉద్దేశ్యం కలిగేలా పాటుపడాలన్నారు. నిజాయితీగా ఉంటూ ప్రజలకు తగిన న్యాయం చేస్తూ డిపార్ట్ మెంట్ కు మంచి గుర్తింపు తేవాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ నాగరాజు, మెదక్, తూప్రాన్ డీఎస్పీలు, సీఐలు, ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

మెదక్ రూరల్ ఠాణాకు ఆధునిక హంగులు



మోడరన్ పోలీస్‌స్టేషన్‌గా ఎంపికైన మెదక్ రూరల్ ఠాణా

మెదక్‌రూరల్: మెదక్ రూరల్ పోలీస్‌స్టేషన్ అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం, అన్ని హంగులతో ప్రజలకు సేవలందించనుంది. జిల్లాలో ఇది మోడరన్ పోలీస్‌స్టేషన్‌గా ఎంపిక కావడం విశేషం. ఎస్పీ చందన దీప్తి సోమవారం ఈ ఠాణాను సందర్శించారు. ప్రాంగణాన్ని పరిశీలించారు. ప్రజలకు మెరుగైన సేవలందించేందుకు పోలీసులు సమాయత్తమవుతున్నారు. ఫిర్యాదుదారులు స్నేహపూర్వక వాతావరణంలో నేరుగా ఠాణాలకు వచ్చే వి ధంగా చూడనున్నారు. దీని కోసం స్టేషన్ రూపురేఖలను పూర్తిగా మార్చి, అన్ని హంగులతో ఏర్పాటు చేయనున్నారు.

పార్లమెంట్‌లో ఒత్తిడి తేవాలి



మాట్లాడుతున్న బాల్‌రాజ్

మెదక్ మున్సిపాలిటీ: ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించేందుకు టీఆర్ఎస్ ప్రభుత్వం ఎంపీలతో పార్లమెంట్‌లో కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని మాదిగ యువసేన జిల్లా అధ్యక్షుడు ఎ.బాల్‌రాజ్ పేర్కొన్నారు. మెదక్‌లోని ప్రభుత్వ అతిథి గృహంలో సోమవారం బాల్‌రాజ్ విలేకరులతో మాట్లాడారు. టీఆర్‌ఎస్ ప్రభుత్వానికి దళితులపై చిత్తశుద్ధిలేదని ఆరోపించారు. ఇప్పటికైనా టీఆర్‌ఎస్ ప్రభుత్వం అఖిలపక్ష నాయకులను ఢిల్లీకి తీసుకెళ్లి పార్లమెంట్‌లో ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలన్నారు. ఇందుకోసం ఈ నెల 5వ వరకు ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో రిలే దీక్షలు కొనసాగుతాయన్నారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు ప్రభాకర్, సిద్దిరాంలు, యాదగిరి, రమేష్, మధు, శంకర్, మల్లేశం, క్రాంతికుమార్, శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

మదిర గ్రామాలకు మోక్షమెప్పుడు?

టీఆర్ఎస్ ప్రభుత్వం పరిపాలన సౌలభ్యం కోసం ఉద్దేశంతో సరైన ఆలోచన లేకుండా తొందరపాటుగా జిల్లాలు, మండలాలను ఏర్పాటు చేసింది. ప్రజా సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా విఫలమవుతోందని పలువురు ఆరోపిస్తున్నారు. రెవెన్యూకు సంబంధించిన పనులు ఇతర మండలాల పరిధిలో ఉండటంతో మదిర గ్రామాల ప్రజలు, రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

- భౌగోళికంగా ఏర్పడిన చిలప్‌చెడ్ మండలం
- రెవెన్యూ పనులు మాత్రం కౌడిపల్లి మండలంలో..
- ఇబ్బందులు ఎదుర్కొంటున్న మదిర గ్రామాల ప్రజలు



చిలప్‌చెడ్ తహసీల్ కార్యాలయం

చిలప్‌చెడ్(నర్సాపూర్): భౌగోళికంగా చిలప్‌చెడ్ మండలంలో 11 గ్రామ పంచాయతీలు, 6 మదిర గ్రామాలు, 18 తండాలు ఉన్నాయి. సంవత్సరం క్రితం కౌడిపల్లి మండలం నుంచి విడిపోయి చిలప్‌చెడ్ మండలంగా ఏర్పాటు చేశారు. నూతనంగా మండలం ఏర్పాటు కావడంతో ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు. ఆ ఆనందం ఎక్కువ రోజులు నిల్వడం లేదు. నాలుగు మదిర గ్రామాల ప్రజలు నూతన మండలం ఏరాటైందనే సంతోషం కంటే ఎక్కువగా బాధలు పడుతున్నారు. చిలప్‌చెడ్ మండలం రాందాస్‌గూడ గ్రామ పంచాయతీ పరిధిలో దాసుగూడ, లింగరావ్‌గూడ, ఫైజాబాద్ పంచాయతీ పరిధిలో శేరిఫైజాబాద్, గౌతపూర్ గ్రామ పంచాయతీ పరిధిలో మంగళపల్లి గ్రామాలు ఉన్నాయి. ఈ గ్రామాల రెవెన్యూ పనుల నిమిత్తం కౌడిపల్లి మండలానికి వెళ్లాల్సి వస్తోంది. చిలప్‌చెడ్ మండలం ఏర్పాటైనా తమకు బాధలు తప్పడం లేదని నాలుగు గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అంతారం గ్రామం బౌగోళికంగా కౌడిపల్లి మండలంలో ఉన్నా... రెవెన్యూ పరిధి మాత్రం చిలప్‌చెడ్ మండలంలో ఉంది. దీంతో ఈ గ్రామాల ప్రజలు ఎక్కడ ఏం పనులు చేసుకోవాలో అర్థం కాక సతమతమవుతున్నారు. ప్రభుత్వం అర్థంలేని ఆలోచనతో ప్రజలను ఇబ్బందులకు గురి చేయడడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నిస్తున్నా పట్టించుకునే వారే లేరు. సర్పంచ్‌లు సైతం ఈ సమస్య గురించి ప్రశ్నించిన దాఖలాలు లేకపోవడం విడ్డూరంగా ఉందని పలువురు వాపోతున్నారు.

మాజీ మంత్రి ధర్నా

ఈ నాలుగు మదిర గ్రామాల రెవెన్యూ పనుల విషయమై మాజీ మంత్రి సునీతారెడ్డి మెదక్–జోగిపేట ప్రధాన రహదారిపై ధర్నా కూడా చేశారు. తహసీల్దార్ స్పందించి ఈ సమస్యను ఉన్నతాధికారులకు విన్నవిస్తామని చెప్పినా నేటికీ అతీగతి లేకుండా పోయింది. ఇప్పటికైనా సంబంధిత జిల్లా అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

అస్తవ్యస్తం



చిలప్‌చెడ్ మండలం ఏర్పాటైనా.. దాసుగూడ గ్రామం అస్తవ్యస్తంగా మారింది. రెవెన్యూ పనుల నిమిత్తం చిలప్‌చెడ్ తహసీల కార్యాలయానికి వెళ్తే... కౌడిపల్లి వెళ్లాలని, కౌడిపల్లికి వెళ్తే.. చిలప్‌చెడ్ వెళ్లాలని చెబుతున్నారు. పనులు మాత్రం కావడం లేదు. మా గోడు పట్టించుకునే అధికారులు, పాలకులు కరువయ్యారు.

– రాజు, దాసుగూడ

ఇబ్బందులకు..



నూతన మండలం ఏర్పాటుతో గ్రామాలకు పాలన వ్యవస్థ చేరువైంది. నాలుగు మదిర గ్రామాల ప్రజలు మాత్రం తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఎక్కడా ఏం పని చేసుకోవాలో తెలియని పరిస్థితి. పైగా ప్రయాణభారం ఇబ్బందిగా మారింది. నాలుగు గ్రామాల అభివృద్ధి మాట దేవుడేరుగు. అధికారులు స్పందించాలి.

– అంకం యాదగిరి, లింగారావ్‌గూడ

అధికారులకు విన్నవించాం



చిలప్‌చెడ్ మండలం ఏర్పాటు జరిగే సమయంలో ఆన్‌లైన్ పొరపాట్లు దొర్లాయి. మదిర గ్రామాల వివరాల విషయంలో తప్పిదం జరిగింది. ఈ నాలుగు గ్రామాల సమస్య గురించి ఉన్నతాధికారులకు విన్నవించాం. తొందరలోనే గ్రామాలను మార్పు చేసే విధంగా చేస్తాం. త్వరలోనే సమస్యను పరిష్కరిస్తాం.

– సాదత్, ఉప తహసీల్దార్

విద్యా వ్యవస్థ బలోపేతమే లక్ష్యం



కేక్ కట్ చేస్తున్న ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి

- మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి
- గురుకుల విద్యార్థులతో నూతన సంవత్సర వేడుకలు

తూప్రాన్: రాష్ట్రంలో పేద విద్యార్థుల కోసం విద్యా వ్యవస్థను బలోపేతం చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి అ న్నారు. తూప్రాన్ మండలం టోల్‌ప్లాజా సమీపంలోని బాలుర గురుకుల పాఠశాల విద్యార్థులతో కలిసి ఆదివారం రాత్రి ఆయన నూతన సంవత్సర వేడుకలు జరుపుకున్నారు. అనంతరం మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ గురుకుల పా ఠశాలలను ఏర్పాటు చేశారని తెలిపారు. అన్ని పాఠశాలలకు సన్నరకం బియ్యం పంపిణీ చేసి మంచి భోజనం అందిస్తున్నారని వివరించారు. తల్లిదండ్రుల కలలను సాకారం చేయాల్సిన బాధ్యత ప్రతి విద్యార్థిపై ఉందన్నారు. త్వరలోనే వేడి నీళ్ల కోసం ప్లాంటు ఏర్పాటు చేయిస్తానని హామీ ఇచ్చారు. భారీ కేక్ కట్ చేసి విద్యార్థులకు పంచిపెట్టారు. విద్యార్థులతో కలిసి నిద్రించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సుమన, ఎంపీపీ శ్రీనివాస్, టీఆర్ఎస్ మండ ల శాఖ అధ్యక్షుడు ర్యాకల శేఖర్‌గౌడ్, పీఏసీఎస్ చైర్మన్ మహిపాల్‌రెడ్డి, పెంటాగౌడ్, రమేశ్‌గౌడ్, శ్రీశైలంగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

సీఎంను కలిసిన డిప్యూటీ స్పీకర్



సీఎం కేసీఆర్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న డిప్యూటీ స్పీకర్ దంపతులు

మెదక్ మున్సిపాలిటీ: డిప్యూటీ స్పీకర్ పద్మాదేవేందర్‌రెడ్డి సోమవారం సీఎం కేసీఆర్‌ను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. హైదరాబాద్‌లోని ప్రగతి భవన్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో సీఎం కేసీఆర్‌ను పద్మాదేవేందర్‌రెడ్డి దంపతులు కలిశారు.

బ్రాహ్మణ సంఘం యువజన జిల్లా కన్వీనర్‌గా లింగమూర్తిశర్మ



లింగమూర్తిశర్మ

మెదక్ మున్సిపాలిటీ: బ్రాహ్మణ సంఘం యువజన విభాగం జిల్లా కన్వీనర్‌గా మెదక్ పట్టణానికి చెందిన దేశాయిపేట లింగమూర్తిశర్మ నియమితులయ్యారు. సోమవారం లింగమూర్తిశర్మ విలేకరులతో మాట్లాడుతూ ఇటీవల రామాయంపేటలో జరిగిన మెదక్ జిల్లా బ్రాహ్మణ సంఘం కార్యవర్గ సమావేశంలో జిల్లా కార్యవర్గాన్ని ఎన్నుకున్నట్లు తెలిపారు. జిల్లా అధ్యక్షుడు శాస్త్రుల మధుశ్రీ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నట్లు తెలిపారు. జిల్లా అధ్యక్షుడు, కార్యవర్గ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

'స్త్రీ'వరం

కోహెడ మండలంలో..

మొత్తం గ్రామాలు	21
మహిళా సంఘాలు	945
గ్రామైక్య సంఘాలు	34
945 గ్రూపుల్లో ఉన్న సభ్యులు	10139
ఇప్పటి వరకు పొందిన రుణాలు	రూ. 6కోట్లు

- స్త్రీ నిధి రుణాలతో మహిళలకు స్వయం ఉపాధి
- స్త్రీల ఆర్థిక స్వావలంబనకు వరంగా..
- ఇప్పటి వరకు స్వశక్తి సంఘాలకు రూ. 6 కోట్ల రుణాలు

కోహెడరూరల్(హుస్నాబాద్): గ్రామీణ ప్రాంత మహిళలు అందివచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకుంటున్నారు. కోహెడ మండలంలో స్వశక్తి సంఘాల మహిళలు స్త్రీ నిధి రుణాలతో స్వయం ఉపాధి పొందుతున్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని మహిళలకు రాష్ట్ర ప్రభుత్వం స్త్రీ నిధి రుణాలను అందజేస్తోంది. మహిళా గ్రూపులకు ఇచ్చే ఈ రుణాలతో ఎందరో నిరుపేద మహిళల జీవితాల్లో వెలుగులు నింపుతోంది ప్రభుత్వం. ఆర్థిక ఇబ్బందుల్లో చితికిపోతున్న కుటుంబాలకు రుణాలు ఇస్తూ వారికి అండగా నిలుస్తోంది. మహిళా గ్రూపులకు ఇచ్చే రుణాలతో ప్రస్తుతం ఎన్నో కుటుంబాలు చిరు వ్యాపారాలు ప్రారంభించాయి. దీని ద్వారా ఆర్థికంగా నిలదొక్కుకోగలుగుతున్నామని, గతంలో రుణాలు తీసుకున్న మహిళలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. బ్యాంక్ లింకేజీతో స్త్రీ నిధి రుణాలు సద్వినియోగం చేసుకుని ఆర్థిక స్వావలంబన సాధిస్తున్నారు.



కుట్టు మిషన్‌తో ఉపాధి పొందుతున్న సముద్రాలకు చెందిన సుల్తానా



కిరాణా దుకాణం నడుపుతున్న కూరెల్ల గ్రామానికి చెందిన పద్మ

6 కోట్ల మైక్రో రుణాలు..

స్త్రీ నిధి ద్వారా 865 సంఘాలకు స్వయం ఉపాధి కింద రూ.6కోట్ల మైక్రో రుణాలను అందించారు. రుణాలు పొందిన మహిళలు స్వయం ఉపాధి పొందుతూ ఆర్థికంగా అభివృద్ధి చెందుతున్నారు. బ్యాంకు, స్త్రీ నిధి రుణాలుగా విభజించి మహిళలకు అందిస్తున్నారు.

రుణాలతో స్వయం ఉపాధి..

రుణాలు తీసుకున్న మహిళలు స్వయం ఉపాధి పొందేందుకు గొర్రెలు, గేదెలను కొనుగోలు చేసుకుంటున్నారు. మరి కొందరు ఎంపోరియం, పిండిగిర్ని, కిరాణం, టైలరింగ్‌లాంటివి ఏర్పాటు చేసుకొని ఉపాధి పొందుతున్నారు.

స్త్రీ నిధి నుంచి లభించే రుణాలు..

మొబైల్ ఐవీఆర్ఎస్ పద్ధతి ద్వారా వ్యాపారం, వ్యవసాయం, పిల్లల చదువు, ఇతర అవసరాలకు ఐదు వేల నుంచి రూ. 25 వేల వరకు అప్పు తీసుకునే అవకాశం ఉంటుంది. జీవనోపాధి ప్రణాళిక కింద రూ. 25 వేల నుంచి 50 వేల వరకు మైక్రో రుణాలు కూడా తీసుకోవచ్చు.

మైక్రో ఫైనాన్స్ కింద రూ.50 వేలు తీసుకున్న మహిళ నెలకు 1530 చొప్పున 36 నెలలు కట్టాల్సి ఉంటుంది.

రుణాలు పొందేందుకు అర్హత..

మహిళా సంఘంలో సభ్యురాలై ఉండాలి. పొదుపు సంఘాలు సరిగా పని చేయాలి.

గ్రామ సంఘాలు, గ్రామైక్య సంఘాలు సక్రమంగా పని చేస్తూ నెలనెలా సమావేశం కావాలి. సంఘాలకు ఎటువంటి బ్యాంకు బకాయిలు ఉండకూడదు. ఉంటే రుణాలు ఇవ్వరు.

చిట్టి దేవేందర్‌రెడ్డిపై అట్రాసిటీ కేసు

కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి విజేందర్ డిమాండ్



చిట్టి దేవేందర్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేస్తున్న కేవీపీఎస్ నాయకులు

మద్దూరు(హుస్నాబాద్): దళిత యువకులను కులం పేరుతో దూషించిన డీసీసీబీ చైర్మన్ చిట్టి దేవేందర్‌రెడ్డిపై అట్రాసిటీ కేసు నమోదు చేయాలని కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి సుంచు విజేందర్ డిమాండ్ చేశారు. సోమవారం మద్దూర్‌లో చిట్టి దేవేందర్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొండపాక మండలం ఎలికట్టెకి చెందిన సంపత్‌కుమార్ కుటుంబ సభ్యులను దేవేందర్‌రెడ్డి అనుచరులు కులం పేరుతో దూషిం దాడి చేసి మూడు రోజులు గడుస్తున్నా అతడిని అరెస్టు చేయకపోవడం దారుణమన్నారు. అతడిపై కేసు నమోదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తాటి శేఖర్, కొండూరి భూపతి, చెంచల అశోక్, నీరటి కిషోర్, కరుణాకర్, చిలుక యాదగిరి, మురళి తదితరులు పాల్గొన్నారు.

బహిరంగ సభ పోస్టర్ల ఆవిష్కరణ

మిరుదొడ్డి(దుబ్బాక): వరంగల్ డిక్లరేషన్‌ను పురస్కరించుకొని ఈ నెల 7న వరంగల్ కాకతీయ యూనివర్సిటీలో తలపెట్టిన ర్యాలీ బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరుతూ తెలంగాణ ప్రజాఫ్రంట్ (టీపీఎఫ్) నాయకులు సోమవారం కాసులాబాద్‌లో పోస్టర్లను ఆవిష్కరించారు. సభకు భారీగా రావాలని వారు కోరారు. కార్యక్రమంలో టీపీఎఫ్ జిల్లా అధ్యక్షుడు పల్లె చంద్రం, నాయకులు చంద్రమౌళి, వనం చంద్రయ్య, బాబు, శ్రీశైలం, రాజు, స్వామి తదితరులు పాల్గొన్నారు.

సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం

కోహెడ(హుస్నాబాద్): మండల కేంద్రంలో పూసల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు ఖమ్మం వెంకటేశం మాట్లాడుతూ పూసల సంక్షేమ కోసం సీఎం కేసీఆర్ కృషి చేస్తానని ఇటీవల హైదరాబాద్‌లో జరిగిన గొల్లకురుమ సంఘ భవన శంకుస్థాపనలో మాట్లాడడం అభినందనీయమన్నారు. సంచార జాతి ఆర్థికాభివృద్ధికి సీఉం కృషి చేస్తామనడంతో ఈ కార్యక్రమం నిర్వహించామని చెప్పారు. సీఎం త్వరలో తమ కులస్తుల అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని కోరారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఖమ్మం రమేశ్, చేను తిరుపతి, శ్రీనివాస్, ఆంజనేయులు, సుధాకర్, కుమార్, సతీశ్, లక్ష్మి, మీనాక్షి, విజయలక్ష్మి, సారవ్వ తదితరులు పాల్గొన్నారు.

రెడ్డి సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న రెడ్డి సంఘం సభ్యులు

కోహెడరూరల్(హుస్నాబాద్): మండలంలోని వెంకటేశ్వరపల్లి గ్రామంలో రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో 2018 క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ఆధ్యక్షుడు ఐలేని మల్లికార్జున్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెడ్లందరూ ఐక్యంగా ఉంటేనే అభివృద్ధి చెందుతారన్నారు. నిరుపేద రెడ్డి కులస్తులను ప్రభుత్వం ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రామచంద్రారెడ్డి, నీలం సురేందర్, రాష్ట్ర యూత్ అసోసియేట్ అధ్యక్షుడు గవ్వ వంశీధర్‌రెడ్డి, గవ్వ కిషన్‌రెడ్డి, నరసింహారెడ్డి తదితరులు ఉన్నారు.

అనువంశిక అర్చకుడి కుటుంబానికి ప్రముఖుల పరామర్శ

కొమురవెల్లి(సిద్దిపేట): శ్రీమల్లికార్జున స్వామి ఆలయ అనువంశిక అర్చకుడు పడిగన్నగారి కుమారయ్య మృతి చెందడంతో ఆయన కుటుంబానికి పలు పార్టీల ప్రముఖులు సంతాపం తెలిపి పరామర్శించారు. సోమవారం కొమురవెల్లి మండల కేంద్రంలోని ఆయన స్వగృహంలో కుమారయ్య భౌతికకాయంపై పూలమాల వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా టీపీసీసీ మాజీ అధ్యక్షుడు, మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య, మాజీ ఎమ్మెల్సీ నాగపూరి రాజలింగం, ఎంపీపీ మెడిశెట్టి శ్రీధర్, సీపీఎం జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి, ఆలయ సూపరింటెండెంట్లు రావుల సుదర్శన్, నీల చంద్రశేఖర్, ఆలయ సిబ్బంది, ఎంపీటీసీ సభ్యులు కొమ్ము నర్సింగరావు, బందెల మహిపాల్‌రెడ్డి, కడెం నిర్మల, ఆత్కూరి కనకలక్ష్మి, సర్పంచ్‌లు వంగ రాణి, నరేందర్‌రెడ్డిలతోపాటు వివిధ పార్టీలకు చెందిన నాయకులు కొండ మధుసూదన్‌రెడ్డి, దాసరి కళావతి, వకుళాభరణం నర్సయ్య, అంకుగారి శ్రీధర్‌రెడ్డి, నక్క యాదవరెడ్డి, ముస్త్యాల యాదగిరితోపాటు ఉపాధ్యాయ సంఘాల నాయకులు, పరామర్శించారు.



కుమారయ్య భౌతికకాయానికి నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్సీ రాజలింగం

కొత్త పెన్షన్ విధానాన్ని రద్దు చేయాల్సిందే

- టీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు రాంచంద్రం
- గజ్వేల్‌లో 'అయుత ధర్మ దీక్ష' వాల్‌పోస్టర్ల ఆవిష్కరణ

గజ్వేల్: ఉద్యోగ, ఉపాధ్యాయ భద్రతకు అవరోధంగా పరిణమించిన కొత్త పెన్షన్ విధానాన్ని రద్దుచేయాల్సిందేనని టీటీఎఫ్(తెలంగాణ టీచర్స్ ఫెడరేషన్) రాష్ట్ర అధ్యక్షుడు రాంచంద్రం డిమాండ్ చేశారు. ఈ నెల 7న గజ్వేల్‌లో 'అయుత ధర్మ దీక్ష' పేరిట టీఎస్‌సీపీఎస్‌ఈయూ (తెలంగాణ స్టేట్ కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం ఎంప్లాయీస్ యూనియన్) ఆధ్వర్యంలో చేపట్టనున్న కార్యక్రమ వాల్‌పోస్టర్లను సోమవారం గజ్వేల్‌లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అయుత ధర్మదీక్షకు సంఘీభావం ప్రకటిస్తున్నట్లు తెలిపారు. ఈ ధర్మ దీక్షలో ఉపాధ్యాయులు, ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొనాలన్నారు. ఈ కార్యక్రమంలో టీటీఎఫ్ నాయకులు రాజులు, దమ్మని మల్లేశం, అక్కారం సత్తయ్య, పాపిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



అయుత ధర్మ దీక్ష పోస్టర్లను ఆవిష్కరిస్తున్న టీటీఎఫ్ నేతలు

సీఎం కేసీఆర్‌ను కలిసిన నాగపురి



కేసీఆర్‌కు పుష్పగుచ్ఛం అందిస్తున్న కిరణ్‌కుమార్‌గౌడ్

చేర్యాల(సిద్దిపేట): టీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు నాగపురి కిరణ్‌కుమార్ గౌడ్ నూతన సంవత్సరం సందర్భంగా ప్రగతి భవన్‌లో సీఎం కేసీఆర్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన కేసీఆర్‌కు పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కిరణ్ విలేకరులతో మాట్లాడుతూ సిద్దిపేట జిల్లాలో కలిసిన చేర్యాల, కొమురవెల్లి, మద్దూరు ప్రాంతాల అభివృద్ధి కోసం కోట్లాది రూపాయలు కేటాయిస్తున్న సీఎం కేసీఆర్, అందుకు కృషి చేస్తున్న మంత్రి హరీష్‌రావులకు చేర్యాల ప్రాంత ప్రజల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

12
మన సిద్దిపేట
సాక్షి సిద్దిపేట
మంగళవారం | జనవరి | 2 | 2018





సిద్దిపేటలో..

నిన్ను కోరి
వెంకటేశ్వరా కళామందిర్
11.15, 2.15, 6.00,9.00.

శమంతకమణి
శ్రీనివాస్ డీలక్స్
11.15, 2.15, 6.00,9.00

పటేల్ ఎస్ఐఆర్
బాలాజీ డీలక్స్ 11.00, 2.00, 6.00, 9.15.

దువ్వాడ జగన్నాథం
సీతారామాంజనేయ

రైతులకు పాడితో ఉపాధి



క్యాన్‌లతో పాడి రైతులు

చిన్నకోడూరు(సిద్దిపేట): రైతులు పాడి పరిశ్రమ వైపు మొగ్గు చూపాలని, పాడి ద్వారా మంచి ఉపాధి లభిస్తుందని సర్పంచ్ కోడి దేవేందర్, ఎంపీటీసీ మట్టె బాల్‌రెడ్డిలు అన్నారు. సోమవారం మండల పరిధిలోని జక్కాపూర్ పాడి రైతులకు క్యాన్‌ల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు వ్యవసాయంతో పాటు పాడి వైపు మొగ్గు చూపాలన్నారు. హెరిటేజ్ రీజినల్ డైరెక్టర్ నర్సింగరావు మాట్లాడుతూ పాడి రైతులు రూ.10 చెల్లించి సభ్యత్వం పొందితే రెండు లక్షల ప్రమాద బీమా వర్తిస్తుందన్నారు. పాడి పశువులకు ఇన్స్‌రెన్స్ చేస్తామన్నారు. కార్యక్రమంలో ఏరియా మేనేజర్ వెంకటేశ్, సిద్దిపేట మేనేజర్ మల్లేశం, సూపర్ వైజర్ పరమేశ్వర్‌రెడ్డి, పాడి రైతులు పాల్గొన్నారు.

నాలుగుకు చేరిన ఉపఎన్నిక నామినేషన్లు



నామినేషన్ సమర్పిస్తున్న అభ్యర్థులు

చేర్యాల(సిద్దిపేట): మండల పరిధిలోని ఆకునూరు–1 ఎంపీటీసీ ఉప ఎన్నికకు దాఖలైన నామినేషన్ల సంఖ్య సోమవారానికి నాలుగుకు చేరుకుందని ఎన్నికల అధికారి వై.నర్సయ్య తెలిపారు. ఈ నెల 11న జరిగే ఉప ఎన్నికకు డిసెంబర్ 27 నుంచి నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమైంది. ఇప్పటి వరకు అధికార టీఆర్ఎస్ పార్టీ నుంచి రెండు, కాంగ్రెస్ నుంచి రెండు నామినేషన్లు వచ్చాయి. ఇందులో కాంగ్రెస్ నుంచి తాటికొండ వేణుగోపాల్, సుంకరి శ్రీధర్‌గౌడ్‌లు, టీఆర్ఎస్ నుంచి మృతి చెందిన ఎంపీటీసీ సభ్యుడు శిగుళ్ల బాలమల్లు కుటుంబం నుంచి ఆయన భార్య శిగుళ్ల నర్సమ్మ, కుమారుడు శిగుళ్ల రాజులు నామినేషన్లు దాఖలు చేశారు.

చలి పులి

సిద్దిపేటజోన్: గణనీయంగా పడిపోతున్న ఉష్ణోగ్రతలు జిల్లా ప్రజలను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. నాలుగు రోజులుగా జిల్లాలో కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయి. దీంతో సూర్యోదయం కాక ముందే మసక మబ్బులు, మంచు పరదాలు జిల్లాను కప్పేస్తున్నాయి. చలి బాధను తట్టుకోలేక పిల్లాజెల్ల పల్లె, పట్టణాల్లో చలి మంటను వేసుకోవాల్సి వస్తోంది. సోమవారం ఉదయం పట్టణ శివారులో చలి మంటతో కొంత ఊరట చెందుతున్న వారి దృశ్యాన్ని 'సాక్షి' క్లిక్‌మనిపించింది.



నూతన సంవత్సర జోష్

- రంగు రంగుల రంగవల్లికలతో స్వాగతం
- ఉదయం నుంచి దేవాలయల్లో భక్తుల రద్దీ

ప్రశాంత్‌నగర్/నంగునూరు/చిన్నకోడూరు/కొమురవెల్లి/బెజ్జంకి(సిద్దిపేట): నూతన సంవత్సర వేడుకలు జిల్లాలో అత్యంత వైభవంగా నిర్వహించుకున్నారు. 2018కి స్వాగతం చెబుతూ అన్ని మండలాల ప్రజలు అత్యంత సంతోషంగా నూతన సంవత్సరంలోకి అడుగు పెట్టారు. అన్ని మండల్లోని ప్రజలు ఈ నూతన సంవత్సర వేడుకల్లో పాల్గొన్నారు. ఆదివారం రాత్రి నుండే నూతన సంవత్సరానికి స్వాగతం పలికేందుకు ముందుగా సిద్ధమయ్యారు. అర్ధరాత్రి 12 గంటలకు 2018 నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతు , కుటుంబంలోని ఒకరికోకరు, స్నేహితులు, ఇంటి చుట్టు పక్కల వారికి ఉదయాన్నే శుభకాంక్షలు తెలుపుకున్నారు. సోమవారం ఉదయాన్నే మహిళలు కొత్త సంవత్సరానికి స్వాగతం పలుకుతున్నట్టు గృహల ముందర అందమైన రంగవళ్లులు వేశారు. కొత్త సంవత్సరంలో అంతా శుభాలు జరగాలని దేవున్ని ప్రార్థించేందుకు ప్రజలు ఉదయం నుంచి దేవాలయలకు క్యూ కట్టారు. ఈ సంవత్సరంలో ప్రజలందరూ క్షేమంగా ఉండాలని, వర్షాలు సవృద్ధిగా కురవాలని, పంటలు బాగా పండాలని కోరుకున్నారు.




కొమురవెల్లిలో టపాసులు కాల్చుతున్న దృశ్యం



బెజ్జంకిలో పూజలు చేస్తున్న భక్తులు



సిద్దిపేటలో ఇంటి ముందర వేసిన ముగ్గు



సిద్దిపేటలో..



నంగునూరులో..



బెజ్జంకిలో..



చిన్నకోడూరులో..

Zone Guide

నీటి సరఫరాకు అంతరాయం

నంగునూరు(సిద్దిపేట): కొండపాక వద్ద పైపులైన్ మరమ్మతుల కారణంగా మంగళవారం నంగునూరు మండలానికి తాగునీటి సరఫరా నిలిపివేస్తామని ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ నరేశ్ తెలిపారు. బుధవారం తిరిగి నీటి సరఫరా చేస్తామని ఆయా ప్రాంతాల ప్రజలు గమనించాలని ఆయన సూచించారు.

మున్నూరుకాపు యూత్ విభాగం అధ్యక్షుడిగా స్వామి

బెజ్జంకి(సిద్దిపేట): మున్నూరు కాపు సంఘం యూత్ విభాగం నియోజరవర్గ ప్రధాన కార్యదర్శిగా బెజ్జంకి మండల కేంద్రానికి చెందిన గాజె స్వామిని నియమిస్తున్నట్లు మున్నూరుకాపు సంఘం నియోజక వర్గం అధ్యక్షుడు అవారు బాబు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. కులస్తుల సంక్షేమం కోసం, ఐక్యత కోసం కృషి చేయాలని సూచించారు. ఆయన నియామకానికి సహకరించిన నాయకులు స్వామి కృతజ్ఞతలు తెలపారు.



సిద్దిపేటలో యువతుల ఉత్సాహం

ఇంటర్వ్యూ



శ్రీనివాసరెడ్డి
అంశం: పాలన వ్యవస్థ
స్పెషల్ గ్రేడ్ మున్సిపల్ కమిషనర్



సిద్దిపేటజోన్:
సాక్షి: సిద్దిపేట మున్సిపల్ స్వచ్ఛ సర్వేక్షణ్‌లో మెరుగైన ర్యాంకు సాధనకు బల్దియా చేపట్టిన ప్రణాళిక ఏంటి?
అధికారి: స్వచ్ఛ సర్వేక్షణ్‌లో ర్యాంకింగ్ మూడు దఫాల్లో ఫలితాలను బట్టి నిర్ణయిస్తారు. ప్రధానంగా క్షేత్రస్థాయిలో పథకాల పరిశీలన, మున్సిపల్ విభాగంలోని 42 అంశాల పనితీరు, స్వచ్ఛ సర్వేక్షణ్ యాప్ డౌన్‌లోడ్, టోల్ ఫ్రీ నంబర్‌కు ప్రజల స్పందన. వీటన్నింటినీ దృష్టిలో పెట్టుకుని గతంలో కంటే మెరుగైన ర్యాంకుకై కృషి.
సాక్షి: సానిటేషన్ ప్రక్రియపై అధికారుల చర్యలు ఏమిటి?
అధికారి: సానిటేషన్ పూర్తి స్థాయిలో నియంత్రణకు చర్యలు చేపడుతున్నాం. తడి, పొడి చెత్త సేకరణ బాగుంది. కొన్ని లోపాలను గుర్తించాం. సరిదిద్ది పారిశుద్ధ్యంపై పట్టు సాధిస్తాం.
సాక్షి: గృహ నిర్మాణాల అనుమతులు, ఎల్‌ఆర్‌ఎస్‌ల జారీలపై జరుగుతున్న జాప్యాన్ని నియంత్రించేందుకు చేపడుతున్న చర్యలు ఏమిటి?
అధికారి: టౌన్ ప్లానింగ్ విభాగంపై ప్రత్యేక దృష్టి పెట్టాం. ఎల్‌ఆర్‌ఎస్‌ల సమస్యలను పరిష్కరించాం. నెల రోజుల్లోగా పూర్తి స్థాయిలో సమస్య పరిష్కారం చేస్తాం. నూతన గృహాల అనుమతులలో జాప్యాన్ని ఉపేక్షించం.
సాక్షి: పన్నుల వసూలులో ఫలితాల కోసం ఏం చేయనున్నారు ?
అధికారి: ఆస్థి పన్నును పూర్తి స్థాయిలో ఆన్‌లైన్ చేయడం జరిగింది, రోజు వారి నివేదికలు రూపొందిస్తున్నాం. నల్లాల బిల్లుల్లో కొన్ని లోపాలు ఉన్నాయి వాటిని త్వరలో పరిష్కరిస్తాం.

Why is the right kidney lower than..



P. Neelakantaiah
School Assistant.

Excretion - The wastage disposing system

Chemical reactions occur in the cells of living organisms all the time to carry out the life process. The sum of these reactions is called 'Metabolism'. Metabolism produces useful products as well as toxic by-products. These toxic substances have to be removed as they are harmful if allowed to accumulate. The removal of metabolic waste products from the body of an organism is known as 'Excretion'.

The major excretion products are CO_2, excess water and Nitrogen compounds like ammonia, urea, uric acid etc.

Keywords

Afferent arteriole: After entering the kidney, the renal artery divides and enters into each nephron as afferent arteriole and forms glomerulus.

Anticoagulant: The biochemical substance which prevents blood clotting is called 'anticoagulant'.

Alkaloid: These are nitrogenous by products and poisonous biochemicals stored in different parts of the plants.

Creatinine: This is one of the organic substances present in the urine along with other substances.

Calyces: In the medulla of kidney there are inverted pyramids. The broad end of each pyramid is branched. It appears like sepals of a flower and is called 'calyces'.

Dialyser: The apparatus through which blood is purified undercontrolled conditions. This is used for the patients who suffer from kidney damage.

Efferent arteriole: The arteriole of renal artery which is coming out of glomerulus is called 'efferent arteriole'.

Haemodialysis: The process of purifying the blood of a person with damaged kidneys by a dialysis machine is called 'haemodialysis'.

Micturition: Elimination or excretion of urine from urinary bladder is called 'micturition'. This is due to action of sphincter muscles in the bladder.

Podocyte cells: A single layer of squamous epithelial cells lining the glomerulus in Bowman's capsule.

Urochrome: The coloured pigment which gives amber colour to the urine.

Dializing fluid: The fluid present in the dialyzer apparatus of dialysis process. Nitrogenous wastes are absent in dialyzing fluids. So it can help to remove nitrogenous wastes from the blood easily there by purifying the blood.

Hilus: The concaved structure or a fissure present in the inner side of the kidney is know as Hilus. It is the point for the entry of a renal artery and exit of renal vein and ureter.

Hypertonic urine: The primary urine from which 75% of water content is removed in the PCT is called 'hypertonic urine'. In the presence of vasopressin the reabsorption of water takes place.

Metabolic activities: Anabolic and Catabolic activities are collectively called as metabolic activities.

Malpighian body: It is the main part of nephron. It comprises of Bowman's capsule and Glomerulus.

Primary urine: Filtrate from the glomerulus is called 'primary urine' which is almost equal to blood in chemical composition except the presence of blood cells.

Renal vein: It carries deoxygenated blood.

Tubular reabsorption: The peritubular capillaries around PCT reabsord the useful components of primary urine such as Glucose, Amino acids, Vitamin C, Potassium, Calcium, Sodium chlorides and 75% of water.

Urinary bladder: It is a median, pear shaped and distensible sac present in the pelvic part of the abdomen, It stores 300-800 ml of urine temporarily.

Vasopressin: It is the hormone (hormone secreted by pituitary). It is secreted only when concentrated urine is to be passed out.

Important Questions&Answers

1. Why is the right kidney lower than the left kidney?

A. The right kidney is lower than the left kidney due to the presence of the largest digestive gland liver on the right side.

2. Write the excretory organs for the following animals.

a) Annelida *b) Echinodermata*
c) Protozoa *d) Arthropoda*

A. a) Annelida-Nephridia
b) Echinodermata-Water vascular system.
c) Protozoa-Simple diffusion
d) Arthropoda - Green glands, Malphighian tubules

3. Distinguish between primary and secondary metabolites.

Primary metabolites

i) The bio-chemical substances which are required for normal growth and development are called 'primary metabolites'.
ii) Carbohydrates, fats and proteins are the example of primary metabolites.

Secondary metabolites

i) The biochemical substances which are not required for growth and development are called 'secondary metabolites'.
ii) Alkaloids, tannins, resins, gums, latex

10th Class Special
Biology (EM)

etc., are the examples of secondary metabolites.

4. Name different excretory organs in human body and excretory material generated by them.

A. Excretory organs in human body and excretory materials generated by them are:


Excretory organs	Excretory material, generated
Kidneys	Urine
Skin	Sweat
Lungs	CO_2 and water
Liver	Bile pigments (Bilirubin and Biliverdin)
Intestine	Excess salts of calcium, magnesium and iron
Mouth	Small amount of nitrogenous wastes through saliva
Eyes	Small amounts of nitrogenous wastes

5. In winter season excessive repeated urination occurs. Why does it happen?

A. i) In winter season the muscles contract to cope up with cold.
ii) As a result the body produces more that heat to regulated the body temperature.
iii) That means the rate of metabolic activities increases and more urine is produced.
iv) Due to cool atmosphere, the sweat production is also reduced.
v) Therefore as it is the only way to excrete excess water salt in winter season excessive repeated urination occurs.

6. Observe the diagram and describe the process of dialysis.

A. i) Dialysis machine is used to filter the blood of a person when both kidneys are damaged. The process is called 'haemodialysis'.
ii) In this process blood is taken out from the main artery, mixed with an anticoagulant, such as heparin, and then pumped into the apparatus called dialyzer.



iii) In this apparatus blood flows through channels or tubes.
iv) These tubes are embedded in the dialyzing fluid.
v) The membrane separates the blood flowing inside the tube and dialyzing, which has the same composition as that of plasma, except the nitrogenous wastes.
vi) As nitrogenous wastes are absent in dialyzing fluids, these substances from the blood move out freely, there by cleaning the blood of its wastes.
vii) This process is called 'dialysis'.

7. Analyse the following information and answer the questions.

Alkaloids	Part of plant	Uses
Quinine	Bark	Anti malarial drug
Nicotine	Leaves	Insecticide
Morphine	Fruits	Pain killer, sedative
Caffeine	Seeds	Central Nervous System stimulant
Pyrethroids	Flowers	Insecticides
Scopolamine	Fruits, flowers	Sedative

i) *Which parts of the plants are used as alkaloids?*
A. Bark, leaves, flowers, seeds, stem etc.
ii) *What are the alkaloids which are used to control the diseases that occur in plants?*
A. Nicotine and Pyrethroids.
iii) *Name the parts of the plant from which we get alkaloids used as sedative*
A. Fruits and flowers
iv) *Name the alkaloid which is used to prevent malaria.*
A. Quinine

How is the girl related to the boy?

BLOOD RELATIONS

In this chapter a relationship between two persons is to be established based on a single statement or relationship within the whole family based on a group of statements.

First let us look at the relations:

» Father's or mother's son: Brother
» Father's or mother's daughter: Sister
» Father's or mother's father: Grandfather
» Father's or mother's mother: Grandmother
» Father's or mother's brother: Uncle
» Father's or mother's sister: Aunt
» Uncle's or aunt's son or daughter: Cousin
» Brother's or sister's son: Nephew
» Brother's or sister's daughter: Niece
» Brother's wife: Sister-in-law
» Sister's husband: Brother-in-law
» Son's or daughter's son: Grandson
» Son's or daughter's daughter: Granddaughter
» Son's wife: Daughter-in-law
» Daughter's husband: Son-in-law

Family Tree:

The relations among the members of a family can be represented in a family tree. The following method is used to represent the relations.

1) A male member is represented by a (+) sign and a female is represented by a (−) sign.
2) A parent-child relationship is denoted by a vertical or diagonal line where parent is at the top and child is at the bottom.

Parent | (or) Parent /
Child   Child

3) A wife and husband relation is denoted by a double arrow between them. (husband ⇔ wife)
4) A sibling relation (brother - brother / brother - sister / sister - sister) relation is represented by a horizontal line between them. (brother —— sister)
5) If data is insufficient to draw a conclusion, then it is denoted by a question mark (?).

MODEL PROBLEMS

1. Introducing a girl, a boy says, "She is the daughter of my father's only brother-in-law". How is the girl related to the boy?
1) Sister-in-law
2) Granddaughter
3) Cousin 4) Daughter
5) None of these

2. Pointing to Sam in a photograph Samridhi said, "His brother's father is the only son of my grandfather." How is Samridhi related to the Sam in the photograph?
A) Mother B) Aunt
C) Sister D) Daughter
1) D 2) B 3) A
4) C 5) None of these



BANK POs, Clerks Special Reasoning

3. Rahul said, "The boy in that picture is the brother of the daughter of my paternal grand- father's only son". How is the boy in the picture related to Rahul?
1) Cousin 2) Father
3) Nephew 4) Brother
5) None of these

4. Pointing to the photograph of a woman, Rohit said, "The woman in the photograph is the mother of the only daughter-in-law of my mother." How is the woman related to Rohit?
1) Aunt 2) Wife
3) Daughter 4) Mother-in-law
5) Daughter-in-law

Directions (5-6): Study the following information carefully and answer the questions given below:

U is the sister of S. S is the son of Y. Y is the only child of D. D is married to X. D is the sister of P.

5. If T is the daughter-in-law of X, how T is related to S?
1) Father 2) Sister
3) Mother 4) Cousin
5) Cannot be determined

6. How is D related to U?
1) Cannot be determined
2) Grandfather 3) Uncle
4) Grandmother 5) Aunt

Directions (7-11): Study the following information carefully and answer the questions given below:

Seven people - P, Q, R, S, T, U and V - are related to each other in some or the other way. Each person is different age, but not necessarily in the same order.

(Note : It is assumed that the husband is older than the wife.)

T is older than V but younger than U. P is the mother of Q. R is the sister-in-law of P. R is unmarried. T is the daughter-in-law of S. S is the eldest member of the family. U is the father of only R and V. U does not have any sibling. V does not have any son. R is older than V. The third eldest member of the family is 54 years old. The youngest member of the family is 4 years old.

7. If in the given arrangement, Q + V = 31, then what is the possible age of R?
1) 27 2) 56 3) 23
4) 59 5) 30

8. If P is 24 years old, what will be the sum of ages of P and T?
1) 28 2) 78 3) 64
4) 49 5) 75

9. How is T related to Q?
1) Grandmother 2) Granddaughter
3) Aunt 4) Mother-in-law
5) Mother

10. If M is married to S, then how is S related to R?
1) Grandmother 2) Granddaughter
3) Grandfather 4) Uncle
5) Cannot be determined

11. Who amongst the following is/are younger than V?
1) Both P and U
2) Only Q 3) Only P
4) Both P and Q 5) No one

Prepared By:
N. Nagireddy, *Subject Expert*

Key & Explanation

1) My father's only brother-in-law ⇒ My only uncle
∴ Daughter of ***my father's only brother-in-law*** ⇒ daughter of ***my only uncle***
Daughter of my only uncle ⇒ My cousin
Therefore the boy says the girl is his cousin. ***Ans:*** 3

2) His brother's father ⇒ his father
Only son of my grandfather ⇒ my father
∴ "His brother's father is the ***only son of my grandfather***" ⇒ "His father is ***my father***"
⇒ Both Sam and Samridhi have same father.
∴ Sam and Samridhi are siblings in which Sam is male and Samridhi is female.
⇒ Samridhi is Sam's sister.
Ans: 4


3) My paternal grandfather's only son ⇒ my father
Daughter of ***my paternal grandfather's only son*** ⇒ daughter of ***my father***
∴ Daughter of my father ⇒ My sister
Brother of my sister ⇒ My brother ***Ans:*** 4

4) Only daughter-in-law of my mother ⇒ My wife (∵ statement is given by a male)
∴ Mother of **only daughter-in-law of my mother** ⇒ Mother of **my wife**
Mother of my wife ⇒ My mother-in-law
∴ The woman in photograph is Rohit's mother-in-law.
Ans: 4


(5-6):
U is the sister of S ⇒ U —— S
S is the son of Y ⇒



∴ U is the daughter of Y ⇒




Y is the only child of D and D is married to X ⇒



D is the sister of P ⇒ D —— P

∴ X is a male


Now combining the relations



5) If 'T' is daughter-in-law of X, then 'T' should be the wife of Y and hence the mother of S.
Ans: 3


6) 'D' is the mother of parent of 'U'. Therefore D is the grandmother of U. ***Ans:*** 4

(7-11):
T is older than V but younger than U
⇒ T > V and U > T
∴ U > T > V
P is mother of Q and R is sister-in-law of P.




⇒ P, R > Q


T is the daughter-in-law of S and S is eldest member of family.



U is the father of only R and V. Therefore V got married to P.



U doesn't have any sibling means U should get married to T.



R is older than V
⇒ S > U > T > R > V > P > Q
∴ T = 54 Q = 4

7) If Q + V = 31 ⇒ V = 31 − 4 = 27
S > R > V
⇒ 54 > R > 27
The possible value of 'R' from the options is 30 ***Ans:*** 5

8) T = 54 P = 24
∴ P + T = 78
Ans: 2

9) T is the grandmother of Q.
Ans: 1

10) If M is married to S, S is the husband (As S is eldest in the family) and M is the wife. Hence S is the grandfather of R
Ans: 3

11) Both P and Q are younger than V
Ans: 4

నాన్నా చెప్పవా

తేనెటీగలు ఎంత దూరం ప్రయాణిస్తాయి?



సృష్టిలో....తమకు కావలసిన వాటి కోసం బాగా శ్రమపడే జీవుల్లో తేనెటీగ కూడా ఒకటి. కొన్ని భౌతిక మరియు రసాయనిక చర్యల సాయంతో తేనెగా మారే పూల మకరందం కోసం ఇవి ప్రతిరోజూ అనేక మైళ్ళ దూరం ప్రయాణిస్తాయి.

తేనెటీగల శరీరంలో 'హనీస్టమక్' అనబడే ఒక ప్రత్యేకమైన ఉదరం ఉంటుంది. తాము సేకరించే మకరం దాన్ని తేనెటీగలు ఈ భాగంలోనే నిల్వ ఉంచుతాయి. అయితే ఇందులో కేవలం 60–70 మిల్లీగ్రాముల మకరందాన్ని మాత్రమే ఇవి ఉంచుకోగల్గుతాయి. ఈ కొద్దిపాటి మకరందం కోసం ఒక తేనె టీగ 1500 నుంచి 2000 దాకా పూలను సందర్శించాల్సి వస్తుంది. మొత్తానికి ఒక చెంచాడు తేనెను ఉత్పత్తి చేయడం కోసం ఒక తేనెటీగ 4000కు పైగా పూల నుంచి మకరందాన్ని సేకరించాలి. అంటే ఒక కిలో తేనెను ఉత్పత్తి చేసేందుకై తేనెటీగలు ఒక లక్షన్నరకు పైగా పూలను సందర్శించాల్సి ఉంటుంది.

పూల నుంచి మకరందాన్ని సేకరించడం కోసం సాధారణ తేనెటీగలు 2 మైళ్ల దాకాపోతే, పెద్ద తేనెటీగలు 3 మైళ్ల దూరం దాకా పోతాయి. తమ నివాస ప్రాంతం నుండి దశల వారీగా ఇంత దూరం దాకా పోవడం ఒక ఎత్తైతే, ఈ పరిధిలో ఒక పువ్వు నుంచి మరో పువ్వుకి పోవడం ఇంకో ఎత్తు.

కూలీ తేనెటీగలు (సంచార రకాలని) పొద్దున్నే తమ గూటిని వదిలిపెట్టి, సూర్యాస్తమయం అయ్యేదాకా మకరం దాన్ని సేకరిస్తూనే ఉంటాయి. ఈ పద్ధతిలో ఒక్కో తేనెటీగ తన జీవితకాలంలో ఒక టేబుల్‌స్పూన్ అంత తేనెను ఉత్పత్తి చేయగల్గుతుంది.

ఒక్కో తేనెపట్టులో 10వేల నుంచి 90 వేల దాకా తేనెటీగలు వుంటాయి. వీటిలో కూలీ తేనెటీగలు ఒక కిలోగ్రాము తేనె ఉత్పత్తి కోసం తమ జీవిత కాలంలో సుమారు 6.66 లక్షల మైళ్ల దూరం ప్రయాణిస్తాయి. అంటే సుమారు 11లక్షల కిలోమీటర్ల దూరమన్న మాట! అంటే ఈ భూగోళాన్ని భూమధ్యరేఖ మీదుగా సుమారు 25 సార్లు చుట్టి వచ్చినంత దూరమన్న మాట!


అన్నట్లు సాధారణంగా తేనెటీగలు గంటకు 11.6 కి.మీ.ల వేగంతో ప్రయాణించగల్గుతాయి. వేగంగా ప్రయాణించగలిగే కీటకాలలో వీటిది 10వ స్థానం.

అంకెలు కలపండి రంగులు వేయండి










ఈ రెండు బొమ్మల మధ్య 10 తేడాలు ఉన్నాయి. గుర్తించండి.




చుట్టూ ఉన్న బొమ్మలతో మధ్యలో ఉన్న పజిల్‌ను పూరించండి.



కింద కొన్ని పదాలు ఉన్నాయి. ఈ పజిల్‌లో ఆ పదాలు ఎక్కడ ఉన్నాయో కనిపెట్టండి చూద్దాం!

W I H V V A X R N R Z G O A L S A Z Y F
G R B K G Z T Y Z I Z Z J Q C O M P X B
M D M B T B K T P X N S L T K C X X W T
M I Q C R A E Y W E N O Z J K S K R N H
L P D M V X P N Z J L O V Z V Y D Z Q G
G P E X A X K O Q N C O U N T D O W N I
F V Z N D S S M B P C Y W V F T W F B N
T R S P S P A R K L E R S H Q T O J A D
P J O L B Y V M S Y L N N N R C A F L I
Y L P E N S K R O W E R I F Z N Y C L M
X J K E B D P P G W B K N J U G J W O J
W I S C F S F L D B R G P A J E X A O K
Q S C A O W D J R M A W R T J H Q H N C
F R Q K J N W P A R T Y P O P P E R S O
K E P A U J F G X M I Z X R T S X K Q L
V E N R I Y E E B G O Q Y I U P H K Y C
Y H I S I R E O T J N O I T U L O S E R
Q C S H A P P Y G T B O U V C D L R Z G
R M Q G Q X Y B N O I S E M A K E R G F
N A E N K V K T Y F H R R A Y R Y I A V

Countdown	Celebration	New Year	Party Poppers
Confetti	Fireworks	Clock	Noisemaker
Midnight	January	Cheers	Resolution
Balloons	Happy	Goals	Sparklers



జన విద్యాధరి


వర్గల్ ఆలయ ఆవరణలో భక్తుల రద్దీ

వర్గల్ క్షేత్రానికి పోటెత్తిన భక్తులు • జాతరను తలపించిన పరిసరాలు • అమ్మవారిని దర్శించుకున్న 50 వేల మంది భక్తులు


వర్గల్ విద్యాధరి క్షేత్రంలో భక్తుల సందడి

వర్గల్(గజ్వేల్): వర్గల్ జనసంద్రమైంది. సోమవారం విద్యాధరి క్షేత్రం భక్తులతో పోటెత్తింది. నూతన సంవత్సరం మొదటి రోజున రాష్ట్ర నలుమూలల నుంచి తరలివచ్చిన భక్తులతో క్షేత్రం కిటకిటలాడింది. అమ్మవారి దర్శనం కోసం వచ్చిన భక్తులతో క్యూ లైన్లు కిక్కిరిశాయి. ఆలయ వ్యవస్థాపకుడు యాయవరం చంద్రశేఖర శర్మ సిద్ధాంతి నేతృత్వంలో ఆలయ వేదపండితులు తెల్లవారు జామున గణపతి పూజ, అమ్మవారికి పంచామృతాభిషేకం నిర్వహించారు. అనంతరం పూల మాలికలు, పట్టు వస్త్రాలు, సర్వాభరణాలు ధరింపజేశారు. భక్తులు తీర్థప్రసాదాలు స్వీకరించారు. మరోవైపు మహా ప్రసాద అన్నదాన సత్రం భక్తులతో నిండిపోయింది. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గౌరారం ఇన్‌చార్జి ఎస్సై ప్రసాద్ నేతృత్వంలో బందోబస్తు నిర్వహించారు. సోమవారం రోజు దాదాపు 50,000 మంది భక్తులు అమ్మవారిని దర్శించుకున్నట్టు ఆలయ మేనేజర్ రఘుపవన్‌రావు తెలిపారు.


మల్లన్నను దర్శించుకుంటున్న భక్తులు

కొమురవెల్లిలో భక్తుల సందడి

కొమురవెల్లి(సిద్దిపేట): ప్రసిద్ధ పుణ్యక్షేత్రం కొమురవెల్లి మల్లికార్జునస్వామిని నూతన సంవత్సరం తొలిరోజు(సోమవారం)న దర్శించు కోవడానికి భక్తులు భారీగా తరలివచ్చారు. సిద్దిపేట, జనగామ, హైదరాబాద్, సికింద్రాబాద్, వరంగల్ జిల్లాల నుంచి భక్తులు ఉదయం నుంచే భారీగా తరలివచ్చారు. దీంతో ఆలయ ప్రాంగణాలు మల్లన్న నామస్మరణతో మార్మోగాయి. రాజగోపురం, గంగిరేగు చెట్టు, రాతిగీరలు, కోడెల స్తంభం పరిసరాలు భక్తులతో నిండిపోయాయి. ధర్మదర్శనంతో పాటు ప్రత్యేక దర్శనం రూ.50 లలో భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. దర్శనానికి సుమారు 3 గంటల సమయం పట్టింది. భక్తులు క్యూలో అమ్మవారిని దర్శించుకున్నారు.

ఆయలంలో భక్తుల సందడి


జిల్లాలో నూతనోత్సాహం..

ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): నూతన సంవత్సర వేడుకలను జిల్లా ప్రజలు ఆనందంగా జరుపుకున్నారు. సోమవారం ఉదయం నుంచే జిల్లాలో పండుగ వాతావరణం కనిపించింది. సిద్దిపేట, గజ్వేల్, హుస్నాబాద్, చేర్యాల, దుబ్బాకతో పాటు వివిధ మండల కేంద్రాల్లో, గ్రామల్లో నూతన సంవత్సర వేడుకలు అంబరాన్ని అంటాయి. కొమురవెల్లి మల్లన్నస్వామి, వర్గల్ సరస్వతి దేవి దేవాలయం, సిద్దిపేటలోని మోహినిపూర వేంకటేశ్వర దేవాలయం, కోటిలింగాల ఉమా పార్థీశ్వర దేవాలయం, నాగదేవత ఆలయం, సాయిబాబా ఆలయం, గణపతి ఆలయం, నంగునూరు మండలం కోనాయిపల్లి శ్రీవేంకటేశ్వర ఆలయం, పూల్లురు స్వయం భూ లక్ష్మి నరసింహస్వామి దేవాలయం తదితర ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి.

కమిషనరేట్‌లో న్యూ ఇయర్ వేడుకలు


కమిషనరేట్‌లో కేక్ కట్ చేస్తున్న సీపీ శివకుమార్

సిద్దిపేటఅర్బన్: పోలీసు కమిషనరేట్‌లో సోమవారం సీపీ శివకుమార్ ఆధ్వర్యంలో జిల్లా పోలీసు అధికారులు కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.. కమిషనరేట్ పరిధిలో ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా పని చేయాలన్నారు. 2018లో మరింత టెక్నాలజీ వినియోగిస్తూ కమ్యూనిటీ పోలీసింగ్‌ను బలోపేతం చేయాలన్నారు. అంతకుముందు జిల్లాలోని అడిషనల్ సీపీలు, ఏసీపీలు, సీఐలు, ఎస్ఐలు సీపీకి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఏఆర్ హెడ్‌క్వార్టర్‌లో సిబ్బందితో కలిసి సీపీ న్యూ ఇయర్ వేడుకల్లో పాల్గొన్నారు. కార్యక్రమంలో అడిషనల్ సీపీలు నర్సింహారెడ్డి, ప్రభాకర్, బాపురావు పాల్గొన్నారు.

నాకు సిద్దిపేటే సింగపూర్

నూతన సంవత్సర వేడుకల్లో మంత్రి హరీశ్


కేక్ కట్ చేస్తున్న మంత్రి హరీశ్‌రావు

సిద్దిపేటజోన్: పదకొండేళ్లుగా సిద్దిపేటలోని హాస్టల్ విద్యార్థుల మధ్యే తాను నూతన సంవత్సర వేడుకలు జరుపుకుంటున్నానని, నాకు సిద్దిపేటే సింగపూర్ లాంటిదని రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి హరీశ్‌రావు పేర్కొన్నారు. ఆదివారం అర్ధరాత్రి వరకు సిద్దిపేట మండలం ఎన్సాన్‌పల్లి, పట్టణంలోని ఎస్ఎంహెచ్, బీసీ సమీకృత వసతిగృహాల్లో విద్యార్థుల మధ్య నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. కేక్ కట్ చేసి విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొందరు నూతన సంవత్సర వేడుకలకు సింగపూర్, మలేషియాకు వెళ్తారని, కాని తాను మాత్రం సిద్దిపేటకు వస్తున్నన్నారు.

ముందే 'కాళేశ్వరం'

తెలంగాణ భూములను పసిడి పంటలుగా మార్చే కాళేశ్వరం ప్రాజెక్టును అనుకున్న సమయానికి ముందే పూర్తి చేసే దిశగా ప్రభుత్వం రాత్రింబవళ్లు పనుల్లో నిమగ్నమై ఉందని మంత్రి చెప్పారు. ప్రతీ రోజు పది వేల మంది కార్మికులు, రెండు లక్షల సిమెంట్ బస్తాలను వినియోగించి పనులు నిర్వహిస్తున్నారన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా 20 నెలల్లోనే కాళేశ్వరం ప్రాజెక్టును పూర్తి చేసేందుకు కృషి సల్పుతోందన్నారు.

ఎన్సాన్‌పల్లి విద్యార్థులకు బంపర్ ఆఫర్

అంతకుముందు ఎన్సాన్‌పల్లి గ్రామంలోని గురుకుల రెసిడెన్షియల్ పాఠశాలలో మంత్రి హరీశ్‌రావు న్యూఇయర్ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా 69 మంది విద్యార్థులు పదవ తరగతిలో 10/10 జీపీఏ సాధిస్తామని మంత్రికి హామీ ఇచ్చారు. స్పందించిన ఆయన మీరంతా 10/10 జీపీఏ సాధిస్తే ప్రతీ ఒక్కరికి రూ. 51 వేల నగదు బహుమతిగా అందిస్తానని బంపర్ ఆఫర్ ప్రకటించారు. ఈ సందర్భంగా ఓ విద్యార్థిని మంత్రితో సెల్ఫీ దిగాలని ఉందని చెప్పడం, మంత్రి ఆప్యాయంగా దగ్గరకు తీసుకుని ఫొటో దిగడంతో ఆ చిన్నారి ఉద్వేగంతో కంటతడి పెట్టగా మంత్రి ఓదార్చారు. అనంతరం విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ చేశారు. పట్టణంలోని ఇంటిగ్రేడ్ వసతి గృహంలో మంత్రి నూతన సంవత్సర వేడుకల్లో పాల్గొన్నారు. కేక్ కట్ చేసి అక్కడే అర్ధరాత్రి విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఆయన వెంట జిల్లా బీసీ సంక్షేమ శాఖ ఈడీ రాంరెడ్డి ఉన్నారు.

మంత్రి హరీశ్‌రావుకు కేక్ తినిపిస్తున్న విద్యార్థులు


హలో సాక్షి..

సిద్దిపేట:	98665 53321
సిద్దిపేట రూరల్:	90109 09073
సిద్దిపేట అర్బన్:	99859 16666
చిన్నకోడూరు:	97054 44264
నంగునూరు:	97053 47326
బెజ్జంకి:	94405 01027
చేర్యాల:	80961 45250
కొమురవెల్లి	95055 07605

సాక్షి సిద్దిపేట

మన సిద్దిపేట

మంగళవారం | జనవరి | 2 | 2018





సిద్దిపేటకమాన్: జిల్లా కేంద్రంలోని హౌసింగ్ బోర్డు కమాన్ వద్ద తాగు నీటి పైప్‌లైన్ లీకై నీరు వృథాగా పోతుంది. అధికారులు, ప్రజా ప్రతినిధులు నిత్యం ఆ రోడ్డు గుండా వెళ్తుంటారు. అయినా లీకేజీలను ఎవరూ పట్టించుకోవడం లేదు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి లీకేజీలు అరికట్టాలి.

పంపిన వారు: బి. రవి, సిద్దిపేట

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 9866553321

ఆఫర్లతో ఊపందుకున్న వ్యాపారాలు

- కొత్త సంవత్సరంలో జోరుగా విక్రయాలు
- కొనుగోలుదారురులకు ప్రత్యేక ఆఫర్లు

ప్రశాంత్‌నగర్(సిద్దిపేట):

నూతన సంవత్సరం రాకతో అన్ని రకాల వస్తువులు , ఏలక్ట్రానిక్ వస్తువులు, మొబైల్ ఫోన్లు, ద్విచక్ర వాహనాల అమ్మకాల జోరందుకున్నాయి. మాములుగా పండుగాల సమాయంలో విక్రయాదారులు అఫర్‌లను ప్రకటిస్తుంటారు, అలాగే నూతన సంవత్సర సమయంలోనూ వివిధ అఫర్లను ప్రకటించాయి. దీంతో క్రయా దారుడికి కుడా స్వల్పంగా ధర తగ్గటం వల్ల వస్తువులను ఖరీదు చేయుటకు ఉత్సాహం చుపిస్తున్నారు. అనుకులంగా ఉన్నటువంటి వస్తువులను ఖరీదు చేసేందుకు ముందుకు వస్తున్నారు. అందులో భాగంగానే గత నేలల కంటే ఈ డిసెంబర్ నేల చివరలో జనవరి ప్రారంభంలో పలువ వస్తువులు, ఏలక్ట్రానిక్ వస్తువులు, ద్విచక్ర వాహనాల కొనుగోళ్ల



వాహనాల కొనుగోలుకు ఫైనాన్సర్స్



వాహనం గురించి వివరిస్తున్న ఎగ్జిక్యూటివ్

పట్టణాల్లో , మండలాల్లో ఊపందుకున్నాయి.

దుకాణాల్లో పండుగ వాతారణం ..

అసలే ఇది అన్‌లైన్ ప్రపంచం అందులోనా ప్రతి ఇంట్లో ఎంత మంది కుటుంబ సభ్యులు ఉంటారో అందరికి ఒక మొబైల్ పోన్ ఖచ్చింతంగా ఉంటుంది. ముఖ్యంగా నెలవారి చెల్లింపులు(ఈఏమ్ఐ) పద్ధతిలో డబ్బులు చెల్లించుట, గతంలో కన్న కొద్దిగా మార్జిన్ తగ్గించి అమ్మడం, మొబైల్ ఖరీదు చేస్తే దానితో పాటు మెమోరీ కార్డు ఉచితంగా ఇవ్వడం వల్ల ప్రజలు ఖరీదులపై అసక్తి చుపుతున్నారు. ద్విచక్ర వాహనాలకు చెందిన యాజమాన్యాలు మేము దేనిలో తక్కువేం కాదు అనేలా.. గతంలో ఉన్న వాహన అమ్మాకపు ధర కంటే ఇపుడు స్వల్పంగా ధరను తగ్గించారు. దీంతో జిల్లా ముఖ్య పట్టణమైనా సిద్దిపేటలో వాహనల షోరూంల ముందు వచ్చి పోయో ప్రజలతో పండుగ వాతవరణం నెలకొంది. టీవీ లాంటి ఏలక్ట్రానిక్ వస్తువుల విషయానికోస్తే వాటికి సంబంధించి కుడా కొంచెం ధరలో మార్పు వచ్చింది. ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కుడా అఫర్ల వల్ల తక్కువ ధరకు అనుకులంగా వస్తువులు లభించడంతో ప్రజలు సైతం తమ అభిరుచిని, అనందన్ని వ్యక్తం చేస్తున్నారు.

అమ్మకాలు పెరిగాయి..



కొన్ని రోజులుగా వాహనాల విక్రయాలు పెరిగాయి. ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం ప్రారంభంలో ద్విచక్ర వాహనాలు క్రయాదారులు కొనుగోలు చేస్తున్నారు. ఇయార్ ఎండింగ్‌లో ఉన్నటు వంటి అఫర్లను ప్రజలు ఉపయోగించుకుంటున్నారు. ముఖ్యంగా ఇన్సురెన్స్ లాంటివి సహకరిస్తున్నాయి. అందుకు వాహనదారుడికి వాహన ఖరీదులో కొంత మొత్తం తగ్గతుంది.

–బాలకృష్ణ, సెల్స్ ఎగ్జిక్యుటివ్, సిద్దిపేట

ఇన్సూరెన్స్‌లో తగ్గించారు..



నేను ద్విచక్ర వాహనాన్ని ఖరీదు చేశాను. అ వాహనానికి సంబంధించిన ఇన్సూరెన్స్‌లో నాకు తగ్గింపునిచ్చారు. రూ. 3000 విలువ గల ఇన్సూరెన్స్ ఉచితంగా అందించారు. దీంతో నాకు కోంత మేర లాభం చేకురింది. నేను నాతో పాటు నా మిత్రుడు , ఇద్దరం కలసి ఒకే విధమైనా ద్విచక్ర వాహనాన్ని ఖరీదు చేశాము.

–ముజఫర్ , ద్విచక్ర వాహన ఖరీదుదారుడు, సిద్దిపేట

న్యూస్ బాక్స్

మల్లన్నను దర్శించుకున్న కోదాడ జడ్జి



పూజలు చేసిన అనంతరం జడ్జి ప్రియాంక

కొమురవెల్లి(సిద్దిపేట): ప్రసిద్ధ పుణ్య క్షేత్రమైన కొమురవెల్లి శ్రీమల్లికార్జున స్వామిని సూర్యాపేట జిల్లా కోదాడ జడ్జి ప్రియాంక కుంటుంబ సభ్యులతో కలిసి సోమవారం దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ ఉప ప్రధాన అర్చకులు మహదేవుని మల్లికార్జున్, ఆలయ అధికారులు ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. పూజల అనంతరం శాలువ కప్పి స్వామివారి లడ్డు ప్రసాదాలు అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కొమురవెల్లి శ్రీమల్లన్న ఇష్టదైవమని, ప్రతి ఏటా స్వామిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో ఆలయ సిబ్బంది రావుల సుదర్శన్, నీల చంద్రశేఖర్, అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

నేడు బీజేపీ జాతీయ కార్యదర్శి కైలాస్ పర్యటన

ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): సిద్దిపేట జిల్లాలో మంగళవారం బీజేపీ జాతీయ కార్యదర్శి కై లాస్ విజయ్ వర్గీయ పర్యటించనున్నట్లు ఆ పార్టీ జిల్లా కార్యదర్శి మోహన్‌రెడ్డి తెలిపారు. సోమవారం జిల్లా కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జాతీయ నాయకుడితో పాటుగా పలువురు స్థానిక నాయకులు కూడా రానున్నట్లు తెలిపారు. జిల్లాలోని బీజేపీ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని జాతీయ కార్యదర్శి పర్యటనను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు యాదగిరి, లింగారెడ్డి, మార్కెండేయులు, భుమెష్‌గౌడ్, జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో..

కేసీఆర్ పాలనలో దళితులపై అణిచివేత



మాట్లాడుతున్న యాదయ్య

చేర్యాల(సిద్దిపేట):మూడున్నర సంవత్సరాల కేసీఆర్ పాలనలో దళితులపై దాడులు పెరిగిపోయాయని ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకుడు మల్లిగారి యాదయ్య ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ... సీఎం సొంత నియోజకవర్గంలోని కొండపాక మండల కేంద్రంలో బర్రె శ్రీనివాస్, సంపత్‌లపై దాడికి పాల్పడడం బాధాకరమన్నారు. దాడికి కారకులైన వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఆయన వెంట నాయకులు ముస్త్యాల ప్రభాకర్, సనవాల ప్రసాద్, దర్శనం వెంకన్న, బండ ఐలయ్య, బాల్‌నర్సయ్య తదితరులున్నారు.

రైతుల ప్రయోజనాలకే 24 గంటల విద్యుత్

బెజ్జంకి(సిద్దిపేట):



చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న నాయకులు

రైతుల ప్రయోజనాల కోసమే సీఎం కేసీఆర్ వ్యవసాయ రంగానికి 24గంటల విద్యుత్ సరఫరా చేస్తున్నట్లు రైతు సమన్వయ సమితి మండల కన్వీనర్ ఒంటెల సంపత్ రెడ్డి పేర్కొన్నారు. నిరంతర విద్యుత్ సరఫరా చేస్తున్నందుకు బెజ్జంకిలో సోమవారం సీఎం కేసీఆర్, మంత్రి హరీశ్‌రావు, ఎమ్మెల్యే రసమయి బాలకిషన్‌ల చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. అనంతరం ఆయన జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని బెజ్జంకి ఆస్పత్రిలో పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ రావుల నర్సయ్య, ఎంపీటీసీ సభ్యుడు లక్ష్మణ్ నాయకులు అన్నాడి సత్యనారాయణరెడ్డి, ఎలుకంటి శ్రీనివాస్‌రెడ్డి, బండారు రాములు, తాడిశెట్టి భూమయ్య, సోమ రాంరెడ్డి, కొండ్ల శ్రీపతి, దోనె రామారావు, అశోక్, జెల్ల ప్రభాకర్, మధు, శ్రీనివాస్, వేణు, బాబు, చంద్రయ్య పాల్గొన్నారు.

లోకల్ వాయిస్

స్పీడ్ బ్రేకర్స్ ఏర్పాటు చేయాలి



చేర్యాల(సిద్దిపేట): మండలంలోని ముస్త్యాల మోడల్ స్కూల్ సిద్దిపేట– జనగామ ప్రధాన రహదారి పక్కనే ఉంటుంది. రోడ్డుకు ఒక వైపు జెడ్పీహెచ్ఎస్, మరో పక్క మోడల్ స్కూల్ ఉన్నాయి. దీంతో నిత్యం ఇక్కడ వాహనాలతో రద్దీగా ఉంటుంది. రోడ్డును దాటాలంటే పాఠశాల విద్యార్థులు భయపడుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలి.

– శ్రావణ్‌కుమార్, విద్యార్థి, ముస్త్యాల

వెండితెర



సిద్దిపేటలో..

నిన్ను కోరి
వెంకటేశ్వరా కళామందిర్
11.15, 2.15, 6.00,9.00.

శమంతకమణి
శ్రీనివాస్ డీలక్స్
11.15, 2.15, 6.00,9.00

పటేల్ ఎస్ఐఆర్
బాలాజీ డీలక్స్ 11.00, 2.00, 6.00, 9.15.

దువ్వాడ జగన్నాథం
సీతారామాంజనేయ

రైతులకు పాడితో ఉపాధి



క్యాన్‌లతో పాడి రైతులు

చిన్నకోడూరు(సిద్దిపేట): రైతులు పాడి పరిశ్రమ వైపు మొగ్గు చూపాలని, పాడి ద్వారా మంచి ఉపాధి లభిస్తుందని సర్పంచ్ కోడి దేవేందర్, ఎంపీటీసీ మట్టె బాల్‌రెడ్డిలు అన్నారు. సోమవారం మండల పరిధిలోని జక్కాపూర్ పాడి రైతులకు క్యాన్‌ల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు వ్యవసాయంతో పాటు పాడి వైపు మొగ్గు చూపాలన్నారు. హెరిటేజ్ రీజినల్ డైరెక్టర్ నర్సింగరావు మాట్లాడుతూ పాడి రైతులు రూ.10 చెల్లించి సభ్యత్వం పొందితే రెండు లక్షల ప్రమాద బీమా వర్తిస్తుందన్నారు. పాడి పశువులకు ఇన్స్‌రెన్స్ చేస్తామన్నారు. కార్యక్రమంలో ఏరియా మేనేజర్ వెంకటేశ్, సిద్దిపేట మేనేజర్ మల్లేశం, సూపర్ వైజర్ పరమేశ్వర్‌రెడ్డి, పాడి రైతులు పాల్గొన్నారు.

నాలుగుకు చేరిన ఉపఎన్నిక నామినేషన్లు



నామినేషన్ సమర్పిస్తున్న అభ్యర్థులు

చేర్యాల(సిద్దిపేట): మండల పరిధిలోని ఆకునూరు-1 ఎంపీటీసీ ఉప ఎన్నికకు దాఖలైన నామినేషన్ల సంఖ్య సోమవారానికి నాలుగుకు చేరుకుందని ఎన్నికల అధికారి వై.నర్సయ్య తెలిపారు. ఈ నెల 11న జరిగే ఉప ఎన్నికకు డిసెంబర్ 27 నుంచి నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమైంది. ఇప్పటి వరకు అధికార టీఆర్ఎస్ పార్టీ నుంచి రెండు, కాంగ్రెస్ నుంచి రెండు నామినేషన్లు వచ్చాయి. ఇందులో కాంగ్రెస్ నుంచి తాటికొండ వేణుగోపాల్, సుంకరి శ్రీధర్‌గౌడ్‌లు, టీఆర్ఎస్ నుంచి మృతి చెందిన ఎంపీటీసీ సభ్యుడు శిగుళ్ల బాలమల్లు కుటుంబం నుంచి ఆయన భార్య శిగుళ్ల నర్సమ్మ, కుమారుడు శిగుళ్ల రాజులు నామినేషన్లు దాఖలు చేశారు.

చలి పులి

సిద్దిపేటజోన్: గణనీయంగా పడిపోతున్న ఉష్ణోగ్రతలు జిల్లా ప్రజలను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. నాలుగు రోజులుగా జిల్లాలో కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయి. దీంతో సూర్యోదయం కాక ముందే మసక మబ్బులు, మంచు పరదాలు జిల్లాను కప్పేస్తున్నాయి. చలి బాధను తట్టుకోలేక పిల్లాజెల్ల పల్లె, పట్టణాల్లో చలి మంటను వేసుకోవాల్సి వస్తోంది. సోమవారం ఉదయం పట్టణ శివారులో చలి మంటతో కొంత ఊరట చెందుతున్న వారి దృశ్యాన్ని 'సాక్షి' క్లిక్‌మనిపించింది.



నూతన సంవత్సర జోష్

- రంగు రంగుల రంగవల్లికలతో స్వాగతం
- ఉదయం నుంచి దేవాలయల్లో భక్తుల రద్దీ

ప్రశాంత్‌నగర్/నంగునూరు/చిన్నకోడూరు/కొమురవెల్లి/బెజ్జంకి(సిద్దిపేట): నూతన సంవత్సర వేడుకలు జిల్లాలో అత్యంత వైభవంగా నిర్వహించుకున్నారు. 2018కి స్వాగతం చెబుతూ అన్ని మండలాల ప్రజలు అత్యంత సంతోషంగా నూతన సంవత్సరంలోకి అడుగు పెట్టారు. అన్ని మండల్లోని ప్రజలు ఈ నూతన సంవత్సర వేడుకల్లో పాల్గొన్నారు. ఆదివారం రాత్రి నుండే నూతన సంవత్సరానికి స్వాగతం పలికేందుకు ముందుగా సిద్దమయ్యారు. అర్ధరాత్రి 12 గంటలకు 2018 నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతు , కుటుంబంలోని ఒకరికోకరు, స్నేహితులు, ఇంటి చుట్టు పక్కల వారికి ఉదయాన్నే శుభకాంక్షలు తెలుపుకున్నారు. సోమవారం ఉదయాన్నే మహిళలు కొత్త సంవత్సరానికి స్వాగతం పలుకుతున్నట్టు గృహల ముందర అందమైన రంగవల్లులు వేశారు. కొత్త సంవత్సరంలో అంతా శుభాలు జరగాలని దేవున్ని ప్రార్థించెందుకు ప్రజలు ఉదయం నుంచి దేవాలయలకు క్యూ కట్టారు. ఈ సంవత్సరంలో ప్రజలందరూ క్షేమంగా ఉండాలని, వర్షాలు సవృద్ధిగా కురవాలని, పంటలు బాగా పండాలని కోరుకున్నారు.



కొమురవెల్లిలో టపాసులు కాల్చుతున్న దృశ్యం



బెజ్జంకిలో పూజలు చేస్తున్న భక్తులు



సిద్దిపేటలో ఇంటి ముందర వేసిన ముగ్గు



సిద్దిపేటలో..



నంగునూరులో..



బెజ్జంకిలో..



చిన్నకోడూరులో..

Zone Guide

నీటి సరఫరాకు అంతరాయం

నంగునూరు(సిద్దిపేట): కొండపాక వద్ద పైపులైన్ మరమ్మతుల కారణంగా మంగళవారం నంగునూరు మండలానికి తాగునీటి సరఫరా నిలిపివేస్తామని ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ నరేశ్ తెలిపారు. బుధవారం తిరిగి నీటి సరఫరా చేస్తామని ఆయా ప్రాంతాల ప్రజలు గమనించాలని ఆయన సూచించారు.

మున్నూరుకాపు యూత్ విభాగం అధ్యక్షుడిగా స్వామి

బెజ్జంకి(సిద్దిపేట): మున్నూరు కాపు సంఘం యూత్ విభాగం నియోజరవర్గ ప్రధాన కార్యదర్శిగా బెజ్జంకి మండల కేంద్రానికి చెందిన గాజె స్వామిని నియమిస్తున్నట్లు మున్నూరుకాపు సంఘం నియోజక వర్గం అధ్యక్షుడు అవారు బాబు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. కులస్తుల సంక్షేమం కోసం, ఐక్యత కోసం కృషి చేయాలని సూచించారు. ఆయన నియామకానికి సహకరించిన నాయకులు స్వామి కృతజ్ఞతలు తెలపారు.



సిద్దిపేటలో యువతుల ఉత్సాహం

ఇంటర్వ్యూ



శ్రీనివాసరెడ్డి
అంశం: పాలన వ్యవస్థ
స్పెషల్ గ్రేడ్ మున్సిపల్ కమిషనర్

సిద్దిపేటజోన్:

సాక్షి: సిద్దిపేట మున్సిపల్ స్వచ్ఛ సర్వేక్షణ్‌లో మెరుగైన ర్యాంకు సాధనకు బల్దియా చేపట్టిన ప్రణాళిక ఏంటి?

అధికారి: స్వచ్ఛ సర్వేక్షణ్‌లో ర్యాంకింగ్ మూడు దఫాల్లో ఫలితాలను బట్టి నిర్ణయిస్తారు. ప్రధానంగా క్షేత్రస్థాయిలో పథకాల పరిశీలన, మున్సిపల్ విభాగంలోని 42 అంశాల పనితీరు, స్వచ్ఛ సర్వేక్షణ్ యాప్ డౌన్‌లోడ్, టోల్ ఫ్రీ నంబర్‌కు ప్రజల స్పందన. వీటన్నింటినీ దృష్టిలో పెట్టుకుని గతంలో కంటే మెరుగైన ర్యాంకుకై కృషి.

సాక్షి: సానిటేషన్ ప్రక్రియపై అధికారుల చర్యలు ఏమిటి?

అధికారి: సానిటేషన్ పూర్తి స్థాయిలో నియంత్రణకు చర్యలు చేపడుతున్నాం. తడి, పొడి చెత్త సేకరణ బాగుంది. కొన్ని లోపాలను గుర్తించాం. సరిదిద్ది పారిశుద్ధ్యంపై పట్టు సాధిస్తాం.

సాక్షి: గృహ నిర్మాణాల అనుమతులు, ఎల్ఆర్ఎస్‌ల జారీలపై జరుగుతున్న జాప్యాన్ని నియంత్రించేందుకు చేపడుతున్న చర్యలు ఏమిటి?

అధికారి: టౌన్ ప్లానింగ్ విభాగంపై ప్రత్యేక దృష్టి పెట్టాం. ఎల్ఆర్ఎస్‌ల సమస్యలను పరిష్కరించాం. నెల రోజుల్లోగా పూర్తి స్థాయిలో సమస్య పరిష్కారం చేస్తాం. నూతన గృహాల అనుమతులలో జాప్యాన్ని ఉపేక్షించం.

సాక్షి: పన్నుల వసూలులో ఫలితాల కోసం ఏం చేయనున్నారు ?

అధికారి: ఆస్థి పన్నును పూర్తి స్థాయిలో ఆన్‌లైన్ చేయడం జరిగింది, రోజు వారి నివేదికలు రూపొందిస్తున్నాం. నల్లాల బిల్లుల్లో కొన్ని లోపాలు ఉన్నాయి వాటిని త్వరలో పరిష్కరిస్తాం.



మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో...



దుబ్బాక టౌన్: దుబ్బాక పట్టణంలోని దుంపలపల్లి రోడ్డులో టీటీడీ కల్యాణ మండపం సమీపంలో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ప్రమాదకరంగా ఉంది. రోడ్డుకు కేవలం గజం ఎత్తులో ఉండి, చెత్త, చెట్లుతో నిండి పశువులు, చిన్న పిల్లలకు అందేవిధంగా ఉండటంతో ప్రమాదం పొంచి ఉంది. విద్యుత్ అధికారులు స్పందించి ట్రాన్స్ ఫార్మర్‌ను మార్చాలని ప్రజలు కోరుతున్నారు.

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 9989066762

హుషారుగా కొత్త ఏడాది

దుబ్బాక: సీఎం కేసీఆర్‌కు చిన్ననాటి మిత్రుడు, చెల్లాపూర్ గ్రామానికి చెందిన బొమ్మెర వెంకటేశం నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. సోమవారం సీఎం స్వగృహానికి వెళ్లిన వెంకటేశం పూల బొకెతో శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా చిన్ననాటి మిత్రులు, క్లాస్‌మెట్స్, నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధిపై అడిగి తెలుసుకున్నట్లు వెంకటేశం తెలిపారు. సీఎం కేసీఆర్‌ను కలుసుకోవడం తనకెంతో అనుభూతి కలిగించిందని, చిన్ననాటి ఊసులు తెలుసుకోవడం, దగ్గరకు తీసుకుని అప్యాయంగా కేసీఆర్ పలకరించడంపై సంతోషం కలిగించిందన్నారు.

దుబ్బాకరూరల్: మండలంలో నూతన సంవత్సర వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఆదివారం రాత్రి పన్నెండు గంటల నుంచి మొదలుకుని సోమవారం వరకు నూతన సంవత్సర వేడుకలను జరుపుకున్నారు. చిన్నారులు, పెద్దలు నూతన సంవత్సర కేక్ కట్ చేసి ఒక్కరి నొక్కరు విషెష్ తెలుపుకున్నారు. అనంతరం స్వీట్లు పంచుకున్నారు. దేవాలయాల్లోకి వెళ్లి దైవ దర్శనం చేసుకున్నారు. మహిళలు, యువతులు తమ ఇంటి ముంగిళ్ల ముందు రంగు రంగులతో నూతన సంవత్సరం ముగ్గులు వేశారు. ప్రతి ఒక్కరు ఉత్సాహంగా నూతన సంవత్సర వేడుకలు జరుపుకున్నారు. మహిళలు, యువతులు తమ ఇంటి ముంగిళ్ల ముందు రంగు రంగులతో నూతన సంవత్సరం ముగ్గులు వేశారు.

దుబ్బాక టౌన్: నూతన సంవత్సర వేడుకలు దుబ్బాక పట్టణంలో భలే పసందుగా జరుపుకున్నారు. కొత్త సంవత్సరాదికి ఘనంగా స్వాగతం పలుకుతూ కేక్‌లు కట్ చేసి టపాకాయలు కాల్చారు. పాత సంవత్సరాకి వీడ్కోలు పలుకుతూ జోరుగా పార్టీలు చేసుకున్నారు. పట్టణంలో నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలుపుతూ ర్యాలీలు తీశారు. రామసముద్రం చెరువు కట్టపై ఎమ్మెల్యే రామలింగారెడ్డి కేక్ కట్ చేసి కొత్త సంవత్సర వేడుకల్లో పాలుపంచుకున్నారు.కట్టపై కలర్ ఫుల్ లైటింగ్ ఏర్పాటు చేశారు. కొత్త సంవత్సరం సందర్భంగా ఆలయాలకు భక్తుల తాకిడి బాగా కనిపించింది. యూత్ కొత్త సంవత్సర వేడుకలను తెగ ఎంజాయ్ చేశారు.

తొగుట(దుబ్బాక): మండలంలో నూతన సంవత్సర వేడుకలు ఆదివారం రాత్రి ఘనంగా నిర్వహించారు. కొత్త ఏడాది సందర్భంగా చర్చిల్లో ఆదివారం అర్ధరాత్రి వరకు క్రిస్టియన్ సోదరులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అలాగే సోమవారం ఉదయం నుంచి దేవాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. మండలంలోని రాంపురం కోటిలింగాల ఆలయం, వెంకట్రావుపేట గోపాలస్వామి ఆలయం, ఏటిగడ్డ కిష్టాపూర్ శ్రీ వేంకటేశ్వరాలయం, ఎల్లారెడ్డిపేటలో శ్రీకృష్ణ ,ఘణపురం శ్రీ లక్ష్మీనర్సింహ్మస్వామి, గుడికందుల శ్రీభైరవస్వామి దేవాలయాల్లో భక్తులు బారులు తీరారు. ఆయా గ్రామాల్లోని ప్రజలు భగవంతుడిని దర్శించుకుని కొత్త సంవత్సరంలో శుభాలు కలుగాలని వేడుకున్నారు. రాంపురం శ్రీమదనానంద శారదా క్షేత్రంలో భక్తులతో కిటకిటలాడాయి. ఆశ్రమం పీఠాధిపతి మాధవానంద సరస్వతి స్వామి వారి ఆశీర్వాదం పొందారు.

భూంపల్లి(మిరుదొడ్డి): నూతన సంవత్సర వేడుకలు మండలంలో ఘనంగా జరిగాయి. భూంపల్లి పరిధిలోని చిట్టాపూర్, పోతారెడ్డిపేట, నగరం, రామేశ్వరంపల్లి, చిన్ననిజాంపేట, గ్రామాల్లో కొత్త సంవత్సరం సంబురాలు జరుపుకున్నారు. పోతారెడ్డిపేటలో ఆగాపే సంపూర్ణ సువార్త సంఘం చర్చిలో నూతన సంవత్సర సంబురాలు ప్రత్యేక ప్రార్థనలతో నిర్వహించారు. కార్యక్రమంలో ఫాస్టర్లు జ్ఞానరాజ్, యోహన్ తదితరులు నూతన సంవత్సర సందేశాన్ని భక్తులకు వినిపించారు.



సీఎం కేసీఆర్‌కు బొకే అందజేస్తున్న మిత్రుడు వెంకటేశం



దుబ్బాక వేడుకల్లో ఎమ్మెల్యే సోలిపేట రామలింగారెడ్డి



ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న స్వామి మాధవానంద



న్యూస్ బాక్స్

ఉచిత వాటర్ ట్యాంకర్ ప్రారంభం



రాయపోలు(దుబ్బాక): దౌల్తాబాద్ మండలంలోని గొడుగుపల్లిలో ఉచిత వాటర్ ట్యాంకర్‌ను ప్రారంభించారు. సర్పంచ్ రణం శ్రీనివాస్‌గౌడ్ తన తల్లి స్మారకార్థం వాటర్ ట్యాంకర్‌తో నీటిని అందజేస్తానని చెప్పారు. గ్రామంలో శుభకార్యాలతో పాటు ఇతర కార్యక్రమాలకు నీటిని ఉచితంగా సరఫరా చేస్తునని అన్నారు. కాగా నూతన సంవత్సరం సందర్భంగా గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద ట్యాంకర్‌ను దౌల్తాబాద్ ఏఎంసీ చైర్మన్ రణం జ్యోతి చేతుల మీదుగా ప్రారంభించారు. కార్యక్రమంలో స్థానిక ఎంపీటీసీ స్వామి పాల్గొన్నారు.

ఆర్ఎల్ఆర్ యూత్ ఫోర్స్ బైక్ ర్యాలీ



దుబ్బాక టౌన్: పట్టణంలో సోమవారం ఆర్ఎల్ఆర్ యూత్ ఫోర్స్ ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీని చేపట్టారు. ఆర్ఎల్ఆర్ యూత్ ఫోర్స్ నూతన సంవత్సరం సందర్భంగా ఏర్పాటయింది. ఈ సందర్భంగా రామసముద్రం కట్టపై సమావేశాన్ని ఏర్పాటు చేశారు.అనంతరం పట్టణంలోని ప్రధాన వీదుల గుండా బైక్ ర్యాలీని చేపడుతూ, తెలంగాణ తల్లితో పాటు మహాత్ములు విగ్రహాలకు పూలమాలలు వేశారు.

తాటి, ఈత వనాల పన్నుల రద్దుపై హర్షం



నారాగౌడ్

దుబ్బాక: గీత కార్మికుల ఆర్థికాభివృద్ధిని దృష్టిలో పెట్టుకున్న రాష్ట్ర ప్రభుత్వం తాటి, ఈత వనాలపై పన్నును రద్దు చేయడంతో కల్లు గీత కార్మికులకు ఎంతో లబ్ధి చేకూరుతుందని ఏఎంసీ వైస్ చైర్మన్ పోలబోయిన నారాగౌడ్ అన్నారు. సోమవారం దుబ్బాక విలేకరులతో ఆయన మాట్లాడుతూ కేసీఆర్ ప్రభుత్వం గౌడ కులస్తుల సంక్షేమానికి ఎంతగానో కృషి చేస్తుందన్నారు.

ఘనంగా ముత్యంరెడ్డి జన్మదిన వేడుకలు

దుబ్బాక: మాజీ మంత్రి చెరువుకు ముత్యంరెడ్డి 71వ జన్మదిన వేడుకలను సోమవారం దుబ్బాకలో కాంగ్రెస్ ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షుడు అనంతుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ముత్యంరెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని కేక్ కట్ చేసిన కాంగ్రెస్ శ్రేణులు స్థానిక సామాజిక ఆరోగ్య కేంద్రంలోని రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు శ్రీరాం నరేందర్, ఊషయ్యగారి రాజిరెడ్డి, అనంతుల రాజులు, దరవు సురేష్, గోపి నరేశ్, కోదాడి శ్రీకాంత్, ఎం.డీ. ఫారూక్, కొంగరి రవి, సౌడు స్వామి తదితరులు పాల్గొన్నారు.

తొగుట(దుబ్బాక): రాష్ట్ర మాజీ మంత్రి చెరుకు ముత్యంరెడ్డి 73వ జన్మదిన వేడుకలు తొగుటలోని ఆయన స్వగృహంలో సోమవారం కార్యకర్తల మధ్యన ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కేక్‌కట్ చేసి ఆయన మిఠాయిలు పంచిపెట్టారు. కార్యక్రమంలో సీఎంఆర్ యువసేన అధ్యక్షుడు గొడుగు దామోదర్, అధికార ప్రతినిధి మల్లేశంగౌడ్, నాయకులు కొండల్‌రెడ్డి, బాల్‌రెడ్డి, శ్రీనాకర్‌రెడ్డి, భాస్కర్, యాదయ్య, సుధాకర్‌రెడ్డి, సాయిలు, బాల్‌నర్సు, కరుణాకర్‌రెడ్డి, భానుప్రకాష్, హన్మంతరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



తొగుటలో కేక్‌కట్ చేసిన ముత్యంరెడ్డి

రాయపోలు(దుబ్బాక): మాజీ మంత్రి చెరుకు ముత్యంరెడ్డి జన్మదిన వేడుకలు దౌల్తాబాద్ మండలం గొడుగుపల్లిలో ఘనంగా నిర్వహించారు. ఎంపీటీసీ మిద్దెల స్వామి ఆధ్వర్యంలో కార్యక్రమం ఏర్పాటు చేసి ముత్యంరెడ్డిని ఆహ్వానించారు. ఈసందర్భంగా కేకు కట్ చేసి వేడుకల్లో పాలు పంచుకున్నారు. కార్యక్రమంలో నర్సింలు, శ్రీకాంత్, గణేశ్, సిద్దిరాంలు, భిక్షపతి, కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

లోకల్ వాయిస్

చలికి వరి తుకం పెరుగట్లే..



దుబ్బాక టౌన్: చలి విపరీతంగా పెడుతుండటంతో వరి తుకాలు పెరుగతలేవు. నెల రోజులు గడుస్తున్నా పోసిన తుకాలు ఎదుగక రైతులందరు ఇబ్బందులు పడుతుండ్రు.ఎన్ని రకాల మందులు చల్లిన లాభం లేదు. ఎవుసంలో ఎన్ని తిప్పలు పడ్డా రైతుకు ఏం లాభం లేదు. గతి లేకనే ఎవుసం చేసుకోవడం. ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం చర్యలు తీసుకోవాలి.

–ఎంగారి రాజిరెడ్డి, రైతు దుబ్బాక.

12
మన దుబ్బాక
సాక్షి
సిద్దిపేట
మంగళవారం | జనవరి | 2 | 2018



వెండితెర



దుబ్బాక:హలో (శ్రీనివాస)-11.00,2.00,6.009.00
గజ్వేల్:MCA (సంతోష్) - 11.00,2.00,6.009.00
గజ్వేల్:హలో (యాదగిరి)-11.00,2.00,6.009.00

న్యూస్ బాక్స్

డీసీసీబీ చైర్మన్ దిష్టిబొమ్మ దగ్ధం

దుబ్బాక: అగ్రవర్ణాలు అకారణంగా దళితులపై దాడులు చేయడం తగదని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం మండల కమిటీ నాయకులు అన్నారు. వీరి ఆధ్వర్యంలో డీసీసీబీ చైర్మన్ చిట్టి దేవేందర్‌రెడ్డి దిష్టిబొమ్మను సోమవారం దుబ్బాక బస్టాండ్‌లో దగ్ధం చేశారు. కేవీపీఎస్ మండల కార్యదర్శి కమ్మరి దేవయ్య మాట్లాడుతూ కొండపాక మండలం వెలికట్ట గ్రామానికి చెందిన సంపత్ కుమార్, శ్రీనివాస్ దళిత యువకులపై అకారణంగా చిట్టి దేవేందర్‌రెడ్డి తన అనుచరులతో దాడులు చేయించారని ఆరోపించారు. డీసీసీబీ చైర్మన్ దేవేందర్‌రెడ్డి, ఆయన అనుచరులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో విజయ్, మల్లేశం, శ్రీకాంత్, అంజి, రాములు, ప్రశాంత్, దేవయ్య, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

మరుగుదొడ్ల బిల్లుల పంపిణీ

దుబ్బాక: మండలంలోని చిట్టాపూర్‌లో ఇటీవల నిర్మించిన వ్యక్తిగత మరుగుదొడ్ల బిల్లులను సోమవారం సర్పంచ్ పోతనక రాజయ్య లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామానికి చెందిన 55 మంది లబ్ధిదారులు వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకుని వాడుకుంటున్నారన్నారు. ప్రభుత్వం లబ్ధిదారులకు ఒక్కొక్కరికి రూ. 12 వేలు మంజూరు చెసిందన్నారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ మంతూరి లక్ష్మి, పంచాయతీ కార్యదర్శి నిహారిక, ఫీల్డ్ అసిస్టెంట్ జీవన్, వార్డు సభ్యులు శిలవేని వెంకట్ పాల్గొన్నారు.

రేపు కలెక్టరేట్ ముట్టడి

దుబ్బాకరూరల్: ప్రభుత్వం మాదిగల హక్కులను కాల రాస్తుందని డప్పులు కొట్టుకుంటూ, చెప్పులు కుడుతూ బతుకుతున్న మాదిగలకు నెలకు రూ.2వేల జీవనభృతి ఇవ్వాలని టీఎమ్మార్పీఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి సిద్ధిని రాజమల్లుమాదిగ డిమాండ్ చేశారు. సోమవారం దుబ్బాకలో విలేకరులతో మాట్లాడుతూ మాదిగల కుల వృతిని ప్రభుత్వం పట్టించుకోవడం లేదని కొన్ని కులాలకు చెందిన కుల వృత్తి వారికి ప్రభుత్వం నెలనెల జీవన బృతి ఇస్తుందని తెలిపారు. డప్పుకు, చెప్పుకు జీవన భృతి ఇవ్వాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఈనెల 3వ, తేదీన సిద్దిపేటలో కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమం ఉంటుందన్నారు. నియోజకవర్గంలోని మాదిగలు అధిక సంఖ్యలో తరలి రావాలని పిలుపునిచ్చారు.

ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు

మిరుదొడ్డి(దుబ్బాక): నూతన సంవత్సరం సందర్భంగా ఎమ్మెల్యే సోలిపేట రామలింగారెడ్డికి మిరుదొడ్డి ఎంపీటీసీ ధార స్వామితో పాటు మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలక మండలి సభ్యుడు మొగుళ్ల ఐయ్యేల్లం, మాజీ ఎంపీటీసీ సూకూరి లింగం, మండల టీఆర్ఎస్ నాయకులు గూళ్ల బాగులు, సిరినేని వెంకట్, గడ్డం జ్ఞానేశ్వర్, సుంకరి లింగం తదితరులు సిద్దిపేటలోని ఆయన స్వగృహంలో కలిసి సోమవారం పుష్పగుచ్ఛం అందించా రు. 2018 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.



కొత్త ఏడాది సంతోషం పంచాలి



చెరువు కట్టపై కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే



చిన్న ముత్యంపేటలో ఎమ్మెల్యేతో లింగన్న యూత్‌ఫోర్స్

దుబ్బాక టౌన్: కొత్త ఏడాది అందరికి సంతోషం పంచాలని రాష్ట్ర శాసనసభ అంచనాల కమిటీ చైర్మన్, ఎమ్మెల్యే సోలిపేట రామలింగారెడ్డి అన్నారు. ప్రభుత్వం రైతుల కోసం 24 గంటల ఉచిత కరెంట్ ఇస్తుందన్నారు. మల్లన్న సాగర్‌తో మేలు జరుగుతుందన్నారు.దుబ్బాక రామసముద్రం చెరువుకట్టపై ఆదివారం అర్ధరాత్రి టీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన 2018 నూతన సంవత్సర సంబురాల్లో ఎమ్మెల్యే కేక్ కట్ చేసి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బంగారు తెలంగాణ నిర్మాణంలో ఈ సంవత్సరం కీలక మన్నారు. మల్లన్న సాగర్ ప్రాజెక్టుతో దుబ్బాక నియోజకవర్గంలో 1.34 లక్షల ఎకరాలకు సాగునీరు అందుతుందన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ ఏల్పుల గౌతమీమహేష్, ఏఎంసీ చైర్మన్ గుండవెల్లి ఎల్లారెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ సంజీవరెడ్డి, సర్పంచ్‌లు, నాయకులు జీడిపల్లి రవి, శేర్ల కైలాశ్, మల్లారెడ్డి, ఆస స్వామి, తౌడ శ్రీనివాస్, రొట్టె రమేశ్, పర్స కృష్ణ, బట్టు ఎల్లం, కొట్టె ఇందిరరాజేందర్, ఎల్లారం శ్రీనివాస్, కోల వెంకటస్వామి గౌడ్, దేవుని రాజు, బండి రాజు, ఇల్లందుల శ్రీనివాస్,అధికం వెంకటస్వామి గౌడ్, ఇస్తారిగల్ల స్వామి, ఆస రాజ శేఖర్, గజం కల్యాణ్, కొట్టె సంతోశ్ ,మలేషియా శ్రీనివాస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

దుబ్బాకరూరల్: డబుల్ బెడ్ రూం ఇళ్లు నిరుపేదలకు వరంలాంటివని ఎమ్మెల్యే రామలింగారెడ్డి తెలిపారు. సోమవారం దుబ్బాక మండలం పరశురాంనగర్‌లో డబుల్ బెడ్ రూం ఇళ్ల నిర్మాణాలను పరిశీలించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యురాలు ఎల్పుల గౌతమీమహేశ్, ఏఎంసీ చైర్మన్ ఎల్లారెడ్డి, లక్ష్మారెడ్డి, పర్వతాలు, పర్ష కృష్ణ, అస్క రవి తదితరులు పాల్గొన్నారు.

తొగుట(దుబ్బాక): నిరుపేదలందరికీ డబుల్ బెడ్‌రూం ఇళ్లు నిర్మించి ఇవ్వడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే సోలిపేట రామలింగారెడ్డి అన్నారు. మండలంలోని తక్కాపూర్ మదిర కాశవాడలో డబుల్ బెడ్‌రూం ఇళ్లు నిర్మించేందుకు స్థలాన్ని సోమవారం పరిశీలించారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కనకయ్య, రైతు సమన్వయ సమితి మండల కన్వీనర్ స్వామి, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మల్లారెడ్డి, మాజీ సర్పంచ్ లక్ష్మారెడ్డి, నాయకులు రాంరెడ్డి, ఖలీమొద్దీన్, రమేష్, లక్ష్మారెడ్డి, కొండల్‌రెడ్డి, రాజయ్య ఉన్నారు.

తొగుట(దుబ్బాక): రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి కుటుంబానికి అందేలా చూడాల్సిన బాధ్యత లింగన్న యూత్ ఫోర్స్‌దని ఎమ్మెల్యే సోలిపేట రామలింగారెడ్డి సూచించారు. మండలంలోని గోవర్ధనగిరి, చిన్న ముత్యంపేట గ్రామాలకు చెందిన లింగన్న యూత్ ఫోర్స్ సభ్యులు సోమవారం రామలింగారెడ్డిని కలిశారు. అనంతరం చిన్న ముత్యంపేటలో కొత్త ఇళ్లలో నివాసముంటున్న పిట్టలవారిని సమస్యలడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో సర్పంచ్ తోయేటి ఎల్లయ్య, యూత్ ఫోర్స్ సభ్యులు పాల్గొన్నారు.

మిరుదొడ్డి(దుబ్బాక): టీపీటీఎఫ్ ఆధ్వర్యంలో నూతన సంవత్సరం క్యాలెండర్లు, డైరీలను ఎమ్మెల్యే సోలిపేట రామలింగారెడ్డి సోమవారం సిద్దిపేటలోని ఆయన స్వగృహంలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో టీపీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జి. తిరుపతిరెడ్డి, జిల్లా అధ్యక్షుడు పొన్నమల రాములు మండల శాఖ కమిటీ అధ్యక్షుడు అందె రామచంద్రం, ప్రధాన కార్యదర్శి కుర్ర యాదగిరి, శ్రీలత, ర్యాకం మల్లేశం, అమరేందర్‌రెడ్డి, ఆంజనేయులు, శ్రీనాథ్, శ్రీనివాస్, చంద్రశేఖర్, షకీల్, మల్లేశం పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్ కృషితో నిరంతర విద్యుత్

తొగుట(దుబ్బాక): వ్యవసాయ రంగానికి 24 గంటల కరెంట్ సరఫరా చేస్తున్న ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందని రైతు సమన్వయ సమితి మండల కన్వీనర్ వెలుపుల స్వామి అన్నారు. మండల పరిధిలోని తుక్కాపూర్‌లో సోమవారం టీఆర్ఎస్ నాయకులతో కలిసి ఆయన మాట్లాడారు. గత కాంగ్రెస్, టీడీపీ ప్రభుత్వాలు రైతులకు సింగిల్ ఫేస్, టూ ఫేస్, త్రీఫేస్‌ల పేరుతో ఇబ్బందులు కలిగించారని ఆరోపించారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కనకయ్య, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మల్లారెడ్డి, నాయకులు గంట రవీందర్, లక్ష్మారెడ్డి, రాంరెడ్డి, రమేశ్, రాజయ్య, కలీమొద్దిన్, లక్ష్మారెడ్డి ఉన్నారు.



తుక్కాపూర్‌లో మాట్లాడుతున్న టీఆర్ఎస్ నాయకులు

Zone Guide

నేడు ప్రత్యేక పూజలు

దుబ్బాకరూరల్: మండలంలోని పెద్దగుండవెల్లిలోని శ్రీరేణుకఎల్లమ్మ దేవాలయంలో ప్రతి మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. దేవాలయానికి మండలంలోని భక్తులే కాకుండా ఇతర జిల్లాలకు చెందిన భక్తులు వస్తారు.

3న సావిత్రిబాయి పూలే జయంతి

మిరుదొడ్డి(దుబ్బాక): సామాజిక సంఘ సంస్కర్త, మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను ఈ నెల 3న మిరుదొడ్డిలో నిర్వహిస్తున్నట్లు స్వేరోస్ నెట్ వర్క్ జిల్లా నాయకుడు కరికె సత్యనారాయణ తెలిపారు. సోమవారం మిరుదొడ్డిలో ఆయన మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకుని విద్యార్థులకు పలు అంశాల్లో పోటీలు నిర్వహించి బహుమతులు అందజేస్తామని అన్నారు. సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకుని మండల పరిధిలో పని చేస్తున్న మహిళా ఉపాధ్యాయులను ఈ నెల 6న మిరుదొడ్డిలో ఘనంగా సన్మానిస్తామన్నారు. కార్యక్రమంలో స్వేరోస్ నెట్ వర్క్ టీం సభ్యులు సూకూరి ప్రవీణ్, చెవుల కిషన్, కాస ప్రకాశ్, శ్రీనివాస్, అల్లిబిల్ల కుమార్, స్వామి, భిక్షపతి పాల్గొన్నారు.

రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

మిరుదొడ్డి(దుబ్బాక): రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఎంపీటీసీ గొట్టం భైరయ్య అన్నారు. సోమవారం మిరుదొడ్డిలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నిరంతరం 24 గంటల కరెంట్‌ను సరఫరా చేస్తుందన్నారు.రైతాంగానికి సీఎం కేసీఆర్ బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు.కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు బలిజ రమేశ్, అస్క స్వామి, కూచిగారి భూమరాజయ్య, గొట్టం స్వామి తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్వ్యూ

అబ్దుల్‌రహమాన్
తహసీల్దార్

అంశం : భూ రికార్డుల ప్రక్షాళన



దుబ్బాక:

సాక్షి: మండలంలో ఎన్ని రెవెన్యూ గ్రామాలున్నాయి?

జవాబు: 32 గ్రామాలుండగా, 26 రెవెన్యూ గ్రామాలున్నాయి.

సాక్షి: మండలంలో ఎంత భూమి ఉంది ?

జవాబు: మండలంలో మొత్తం 57,444 ఎకరాల భూమి ఉండగా అందులో పట్టా భూమి 26,868 ఎకరాలు కాగా, ప్రభుత్వ భూమి 22,824 ఎకరాలు, అటవీ శాఖ భూమి 7,752 ఎకరాలు ఉంది.

సాక్షి: భూ రికార్డుల ప్రక్షాళన మండలంలో వందశాతం పూర్తి జరిగిందా ?

జవాబు: మండలంలోని 26 గ్రామాల్లో వందశాతం పూర్తి కావడం జరిగింది.మండలంలోని మల్లాయిపల్లి, చేర్వాపూర్, అప్పనపల్లి, ఆకారం, ఆరపల్లి, చిట్టాపూర్, హబ్షీపూర్, పోతారెడ్డిపేట, తిమ్మాపూర్, అప్పనపల్లి, శివరాంపూర్, లచ్చపేట, చౌదర్‌పల్లి, రాజక్కపేట గ్రామాల్లో వందశాతం భూ రికార్డుల ప్రక్షాళన మొదటి విడతలోనే పూర్తి అయింది. మిగతా గ్రామాల్లో కూడా పూర్తి చేయడం జరిగిం ది. పహాణీలు చేతిరాతతో తయారు చేస్తున్నాం. ఏలాంటి పొరపాట్లు లేకుండా పకడ్బందీగా రికార్డులు తయారు చేస్తున్నాం.రైతులకు ప్రభుత్వం సూచించిన గడువు లోగా కొత్త పాస్ బుక్కులు ఇస్తాం.

సాక్షి: భూ రికార్డుల ప్రక్షాళనకు రైతుల స్పందన ఏలా ఉంది?

జవాబు: భూ రికార్డుల ప్రక్షాళనకు రైతులు బానే సహకరిస్తున్నారు. తెలియని రైతుల ఇంటి వద్దకే వెళ్లి 1-బీ ఫాం ఇచ్చి రికార్డులు సరి చూసుకొమ్మని కోరుతున్నాం. గ్రామాల్లో తమ భూములకు సంబంధించిన వివరాలను అందిస్తే బాగానే సహకరించారు.



హలో సాక్షి..

గజ్వేల్	:	90101 44459,
గజ్వేల్ రూరల్	:	9866009677
కొండపాక	:	97053 47327,
జగదేవ్‌పూర్	:	80087 25788,
వర్గల్	:	97053 47321,
ములుగు	:	94400 36994,



గజ్వేల్: పట్టణంలోని వాసవీనగర్‌లో సీసీ రోడ్లు ధ్వంసమై ద్విచక్రవాహనదారుల రాకపోకలకు, బాటసారులకు ఇబ్బందిగా ఉంది. గత కొన్ని రోజులుగా ఈ సమస్యతో సతమతమవుతున్నామని కాలనీవాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వెంటనే పరిష్కారానికి చర్యలు చేపట్టాలని వాసవీనగర్‌లోని స్థానికులు కోరుతున్నారు.

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 9010144459

చెత్తసేకరణ కొంగొత్తగా..

- గ్రామాల్లో తీరనున్న పారిశుద్ధ్య సమస్య
- డీజిల్, పెట్రోల్‌తో పనిలేదు...
- కరెంట్ చార్జింగ్‌తోనే ముందుకు..

గజ్వేల్‌రూరల్: రోజురోజుకు పెరుగుతున్న జనాభాకు గ్రామాల్లో అందుకు తగ్గట్లు వసతులు సైతం కల్పిస్తేనే ఆ ఊరు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందేందుకు వీలుంటుంది. అయితే ప్రధానంగా గ్రామాలు పారిశుద్ధ్య సమస్యతో సతమతమవుతున్నాయి. ఈ నేపథ్యంలో గతంలో చెత్త సేకరణ కోసం ట్రైసైకిళ్లు పంపిణీ చేవారు. వాటి నిర్వహణ తీరు సరిగ్గా లేక అవి మూలకు చేరాయి. ఇదే క్రమంలో గ్రామాల్లోని పారిశుద్ధ్య సమస్యను పరిష్కరించేందుకు ప్రభుత్వం అధునాతన సౌకర్యాలతో కూడిన చెత్త సేకరణ వాహనాలు అందించేందుకు సిద్ధమైంది. ఇందుకోసం డీజిల్, పెట్రోల్ ఖర్చులేని కరెంట్ చార్జింగ్‌తో నడిచే బ్యాటరీ వాహనాలు(చెత్త సేకరణ ట్రాలీ ఆటో)లను అందిస్తోంది. ఈ వ్యవహారంపై కథనం...

మండలంలో 22 గ్రామ పంచాయతీలు ఉండగా... వాటిలో ప్రధానంగా చెత్త సేకరణకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గతంలో ఒక్కో గ్రామానికి ఒకటి నుంచి మూడు వరకు చెత్త సేకరణ కోసం ట్రైసైకిళ్లు పంపిణీ చేవారు. వాటి నిర్వహణ సరిగ్గా లేకపోవడంతో మూలకు చేరాయి. దీంతో పారిశుద్ధ్య సమస్య మొదటికి వచ్చింది. గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి కృషి చేస్తున్న ప్రభుత్వం ముందుగా డంపింగ్‌యార్డుల నిర్మాణానికి శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగా ప్రతి గ్రామంలో ఊరికి చివరన(దూరంగా) ఉపాధి హామీ పథకంలో భాగంగా కూలీలతో డంపింగ్‌యార్డులు నిర్మిస్తోంది.



రిమ్మనగూడలో చెత్త సేకరణ వాహనాన్ని ప్రారంభిస్తున్న అధికారి

అదే విధంగా ట్రై సైకిళ్లకు బదులు బ్యాటరీతో నడిచే రూ. 142500 విలువైన చెత్త సేకరణ వాహనాలను ప్రభుత్వం అందిస్తోంది. ఎక్కడ పడితే అక్కడ చెత్త వేయకుండా ఇప్పటికే ఇంటింటికీ చెత్తబుట్టలను సైతం ప్రభుత్వం అందజేసింది. అయితే ఇంటి ముందుకు వచ్చే ఈ వాహనాలలో చెత్తను వేసి ప్రజలు తమ గ్రామాన్ని అభివృద్ధిలో ముందంజలో నిలిపేలా కృషి చేస్తోంది.

బ్యాటరీతో నడిచే వాహనం ప్రత్యేకతలు....

రూ. 142500 విలువైన ఈ వాహనాలకు డీజిల్, పెట్రోల్‌తో పనిలేకుండా విద్యుత్ చార్జింగ్‌తో పనిచేస్తాయి. ఒకసారి పూర్తి చార్జింగ్ చేస్తే 90కిలో మీటర్లు నడుస్తుంది. సుమారు 5క్వింటాళ్ల వరకు చెత్తను మోసే అవకాశముంది. టీవీఎస్ మోపెడ్ మాదిరిగా ఉండే ఈ వాహనాన్ని ఎవరైనా అతి సునాయాసనంగా నడపవచ్చు. ఇంటిముందుకు వాహనం వచ్చే సమయంలో దీనికి అమర్చినటువంటి మైక్ ద్వారా ప్రచారం కల్పించనున్నారు.

10 వాహనాల పంపిణీ ..

మండలంలోని 22 గ్రామ పంచాయతీలలో ఇప్పటికే 10 గ్రామాలకు పంపిణీ చేశారు. వాటిలో మొదటి విడతలో భాగంగా అక్కారం, రిమ్మనగూడ, కొడకండ్ల, బూర్గుపల్లి, సింగాటం, పిడిచెడ్, అహ్మదీపూర్, దిలాల్‌పూర్, బంగ్లావెంకటాపూర్, బెజుగామాలు ఉన్నాయి. 14వ ఫైనాన్స్ గ్రామ పంచాయతీ నిధులతో కొనుగోలు చేసిన ఈ వాహనాల బాధ్యత ఆయా గ్రామ పంచాయతీలదే. ప్రతిరోజు గ్రామాల్లో ఉండే పారిశుద్ధ్య కార్మికులు ఎవరైనా బ్యాటరీ సాయంతో నడిచే వాహనాల ద్వారా ఇంటింటికీ తిరిగి చెత్త సేకరించి... దానిని డంపింగ్ యార్డుల్లో వేసేందుకు ఎంతో అనువుగా ఉంది.

అన్ని గ్రామాల్లో అందజేస్తాం..



ఇప్పటికే 10 గ్రామాల్లో బ్యాటరీ సాయంతో నడిచే చెత్త సేకరణ వాహనాలను అందించడం జరిగింది. మిగతా గ్రామాల్లో సైతం అందించేందుకు ఏర్పాట్లు చేపడుతున్నాం. నిధులు తక్కువగా ఉండే గ్రామాలలో వీటిని పంపిణీ చేసేందుకు ఇతర నిధుల సేకరణ కోసం వేచి చూస్తున్నాం. వీలైనంత తొందరగా అన్ని గ్రామాల్లో పంపిణీ చేయడం జరుగుతుంది. ప్రజలు ఎక్కడ పడితే అక్కడ చెత్త వేయకుండా చెత్త సేకరణ కోసం ఇంటిముందుకు వచ్చే గ్రామ పంచాయతీ సిబ్బందికి సహకరించి గ్రామాభివృద్ధికి కృషి చేయాలి. –ఈఓపీఆర్డీ యాదయ్య

న్యూస్ బాక్స్

దళితులపై దాడి సరికాదు

గజ్వేల్‌రూరల్: గ్రామాల్లో దళితులపై దాడులు పెరిగిపోతున్నాయని... ప్రభుత్వం ఈ విషయంలో చొరవ చూపి వెంటనే దాడికి పాల్పడిన వారిని శిక్షించాలని తెలంగాణ అంబేడ్కర్ సంఘం సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు చిప్పల పెద్ద యాదగిరి డిమాండ్ చేశారు. సోమవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ నియోజకవర్గంలోని కొండపాకలో డీసీసీబీ చైర్మన్ చిట్టి దేవేందర్‌రెడ్డి కొండపాక మాజీ సర్పంచ్ శ్రీనివాస్‌పై తన అనుచరులతో దాడి చేయించాడన్నారు. దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలను చేపడుతామన్నారు.సమావేశంలో కనకయ్య, టీఆర్ఎస్‌కేవీ నాయకులుశ్రీకాంత్,మల్లేశం,రాములు,నర్సింలు ఉన్నారు.

కుమ్మరి సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న గాడిపల్లి భాస్కర్

గజ్వేల్‌రూరల్:

కుమ్మరులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు తనవంతు కృషి చేస్తానని గజ్వేల్–ప్రజ్ఞాపూర్ నగర పంచాయతీ చైర్మన్ గాడిపల్లి భాస్కర్ అన్నారు. సోమవారం గజ్వేల్ పట్టణంలోని పోచమ్మ దేవాలయం వద్ద నూతన సంవత్సర కుమ్మరి సంఘం క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమానికి ప్రాధాన్యత కల్పిస్తుందన్నారు. అదేవిధంగా కులవృత్తులను కాపాడేందుకు సైతం చర్యలు చేపడుతుందన్నారు. కార్యక్రమంలో ఓబీసీ కులాల ఐక్యవేదిక అధ్యక్షుడు వేలాద్రి, గజ్వేల్‌శాఖ అధ్యక్షుడు యాదగిరి, మండల అధ్యక్షుడు సత్యనారాయణ, జిల్లా కార్యదర్శి స్వామి, కుమ్మరి యువజన సంఘం నాయకులు సంతోశ్, ఉపాధ్యక్షుడు రమేశ్, ఆనంద్, యాదగిరి, సత్యనారాయణ, వెంకటయ్య పాల్గొన్నారు.

నాచగిరికి నయా శోభ

వర్గల్(గజ్వేల్): జిల్లాలో సుప్రసిద్ధమైన నాచగిరి శ్రీలక్ష్మీ నృసింహ క్షేత్రం సోమవారం నూతన సంవత్సర శోభతో అలరారింది. భారీగా తరలివచ్చిన భక్తులతో నాచగిరీశుని సన్నిధానం కిక్కిరిసింది. ఉదయం నుంచే భక్తుల తాకిడి నెలకొనగా హైదరాబాద్, సికింద్రాబాద్ జంట నగరాలు, ఉమ్మడి మెదక్ జిల్లా భక్తులతో ఆలయ పరిసరాలు కిటకిటలాడాయి. నూతన సంవత్సరం సందర్భంగా ఆలయ అర్చకులు శ్రీ నృసింహ స్వామి వారికి, లక్ష్మీ అమ్మవారికి విశేష అభిషేకాలు జరిపారు. పూల మాలలు, పట్టు వస్త్రాలు, ఆభరణాలతో మూల విరాటులను విశేషంగా అలంకరించారు. స్వామి వారి దర్శనానికి వచ్చిన భక్తులకు ఇబ్బంది కలగకుండా ఆలయ చైర్మన్ కొట్టాల యాదగిరి, ఆలయ ఈఓ సుధాకర్‌రెడ్డి, దేవస్థాన సిబ్బంది తగు జాగ్రత్తలు తీసుకున్నారు. భక్తులు స్వామివారి దర్శనానికి భారీగా తరలిరావడంతో క్యూలైన్లు కిక్కిరిసిపోయాయి. గర్భగుడిలో కొలువుదీరిన నాచగిరీశుని దర్శనం కోసం భక్తులు గంటల తరబడి నిరీక్షించాల్సివచ్చింది. అయినప్పటికి భక్తులు ఓపికగా తమ ఇష్టదైవాన్ని దర్శించుకుని తరించారు.



విశేషాలంకరణలో స్వామి,అమ్మవారు



భక్తులతో కిక్కిరిసిన నాచగిరి

నాచగిరీశుని దర్శించుకున్న 50,000 మంది భక్తులు..

నూతన సంవత్సరం రోజున నాచగిరి క్షేత్రాన్ని దాదాపు 50,000 మంది భక్తులు సందర్శించినట్లు భావిస్తున్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు భక్తులతో నిండిన ఆలయ పరిసరాలు జాతరను తలపించాయి. దర్శనం, లడ్డూ, పులిహోర టికెట్ల ద్వారా రూ. 3 లక్షల ఆదాయం సమకూరడం పోటెత్తిన భక్తులకు నిదర్శనమన్నారు.

లోకల్ వాయిస్

24 గంటల కరెంట్‌తో రైతులకు మేలు



జగదేవ్‌పూర్(గజ్వేల్): రైతు శ్రేయస్సు కోసమే సీఎం కేసీఆర్ 24 గంటల కరెంట్‌ను ఇస్తున్నారు. గతంలో ఏ ప్రభుత్వం ఇవ్వని కరెంట్ సీఎం కేసీఆర్ ఇస్తున్నారన్నారు. గత ప్రభుత్వాలు 6 గంటల కరెంట్ ఇవ్వడానికే నానా తంటాలు పడ్డాయి. కానీ సీఎం కేసీఆర్ 24 గంటల నిరంతర కరెంట్ ఇవ్వడంపై బాధలు తప్పాయి. రైతు రాజు కావాలన్న లక్ష్యంతో సీఎం కేసీఆర్ రైతుల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతున్నారన్నారు. –రైతు, ఊర్దుమారెడ్డి

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో...



వెండితెర



గజ్వేల్:MCA (సంతోష్) - 11.00,2.00,6.009.00
గజ్వేల్:హలో (యాదగిరి)-11.00,2.00,6.009.00
దుబ్బాక:హలో (శ్రీనివాస)-11.00,2.00,6.009.00

న్యూస్ బాక్స్

రైతుల శ్రేయస్సే సీఎం కేసీఆర్ లక్ష్యం



రంగారెడ్డి

జగదేవ్‌పూర్(గజ్వేల్): రైతు శ్రేయస్సు కోసమే సీఎం కేసీఆర్ 24 గంటల కరెంట్‌ను ఇస్తున్నారని టీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గుండా రంగారెడ్డి అన్నారు. సోమవారం ఆయన జగదేవ్‌పూర్‌లో మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వం ఇవ్వని కరెంట్ సీఎం కేసీఆర్ ఇస్తున్నారన్నారు. గత ప్రభుత్వాలు 6 గంటల కరెంట్ ఇవ్వడానికే నానా తంటాలు పడ్డాయన్నారు. కానీ సీఎం కేసీఆర్ 24 గంటల నిరంతర కరెంట్ ఇవ్వడంపై రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు. రైతు రాజు కావాలన్న లక్ష్యంతో సీఎం రైతుల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతున్నారన్నారు. రైతులు ఆటోమెటిక్ స్టార్టర్లను తొలగించి ప్రభుత్వానికి సహకరించాలని సూచించారు. ఆటోమెటిక్ స్టార్టర్ల వల్ల భూగర్భజలాలు తగ్గే అవకాశం ఉంటుందని, పంటకు కావాల్సిన నీరు మాత్రమే వాడుకోవాలని సూచించారు.

నేడు తాగునీటి సరఫరాలో అంతరాయం

గజ్వేల్: హైదరాబాద్ మెట్రో వాటర్‌వర్క్స్ పైప్‌లైన్ మరమ్మతు పనులు జరుగుతున్న నేపథ్యంలో 'మిషన్ భగీరథ' నీటి సరఫరాకు మంగళవారం అంతరాయం జరుగుతుందని ఆ పథకం గజ్వేల్ డిప్యూటీ ఈఈ నాగర్జునరావు తెలిపారు. గజ్వేల్, దుబ్బాక నియోజకవర్గాలలో ఈ అంతరాయం ఉంటుందని, ఈ విషయాన్ని ప్రజలు గమనించాలని కోరారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

గజ్వేల్: గజ్వేల్ మండలం కొడకండ్ల 33/11కేవీ సబ్‌స్టేషన్‌లో మరమ్మతు పనుల కారణంగా 2గంటల పాటు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఆ శాఖ గజ్వేల్ ఇన్‌చార్జి ఏడీఈ అనిల్ తెలిపారు. మండలంలోని కొడకండ్ల, రిమ్మనగూడ, బూర్గుపల్లి, రాయవరం గ్రామాల్లో ఈ కారణంగా ఉదయం 11గంటల నుంచి మధ్యాహ్నం 1గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని, ఈ విషయాన్ని ప్రజలు గమనించాలని కోరారు.

జిమ్‌తో ఆరోగ్యం



జగదేవ్‌పూర్(గజ్వేల్): జిమ్‌తో ఆరోగ్యంగా ఉంటారని ప్రతి యువకుడు తప్పనిసరిగా జిమ్‌ను అలవాటు చేసుకోవాలని ఎస్ఐ శ్రీశైలం అన్నారు. సోమవారం మండలంలోని అలిరాజ్‌పేటలో జిమ్‌ను గ్రామస్తుడు సురేశ్ ఏర్పాటు చేయగా ఎస్ఐ శ్రీశైలం, సినీనటుడు అనిల్‌మొగిలి కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతం ప్రతి ఒక్కరికి జిమ్ ఎంతో అవసరమన్నారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు సంతోశ్, కరుణాకర్, ఎంపీటీసీ మధుసూదన్‌రెడ్డి ఉన్నారు.

సందడిగా కొత్త ఏడాది





జగదేవ్‌పూర్‌లో ప్రత్యేకాలంకరణలో కొండపోచమ్మ రంగవల్లులు తీర్చిదిద్దుతున్న యువతి

గజ్వేల్/గజ్వేల్‌రూరల్ : గజ్వేల్ నియోజకవర్గంలో ప్రజలు కోటి ఆశలతో కొత్త సంవత్సరానికి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సంబరాలు హోరెత్తించారు. ప్రధానంగా యువత జోష్‌లో మునిగి తేలారు. ఆదివారం అర్ధరాత్రి రోడ్ల పైకి వచ్చి నృత్యాలు చేస్తు నూతన సంవత్సరానికి ఆహ్వానం పలికారు. నియోజకవర్గంలోని ములుగు, మర్కూక్, వర్గల్, కొండపాక, జగదేవ్‌పూర్, గజ్వేల్ మండలాల్లోనూ ఈ వేడుకలు ఘనంగా జరిగాయి. ఎలాంటి సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు భద్రతా ఏర్పాట్లు చేపట్టారు.

కొండపాక (గజ్వేల్): మండల పరిధిలోని దుద్దెడలో ఆదివారం స్వయంభు శంభు దేవాలయం, మర్పడ్గలోని విజయ దుర్గా సమేత సంతాన మల్లికార్జున స్వామి దేవాలయం, కొండపాకలోని ఆనంద నిలయంలోని, సిర్సనగండ్లలోని రుక్మిణీ సత్యభామా సమేత వేణుగోపాల స్వామి దేవాలయాలు భక్తులతో కిట కిటలాడింది. సిర్సనగండ్లలో 2017కు వీడ్కోలు పలుకుతూ 2018 సంవత్సరానికి ఆహ్వానం పలుకుతూ తెల్లవారుజామున భజన భక్తులు నగర సంకీర్తన చేశారు. బందారంలో ఎంపీటీసీ భర్త ఎగుర్ల వెంకటేశం ఆధ్వర్యంలో నూతన సంవత్సరానికి ఆహ్వానం పలుకుతూ బైక్ ర్యాలీ తీస్తూ కొత్త సంవత్సరానికి శుభాకాంక్షలు తెలిపారు.

ములుగు(గజ్వేల్): ములుగు, మర్కూక్ మండలాల్లోని ప్రజలు, యువకులు సోమవారం నూతన సంవత్సర వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా యువకులు ఆదివారం రాత్రి 12 గంటలవరకు ఆడుతూ పాడుతూ పాత సంవత్సరానికి వీడ్కోలు పలికి కొత్త సంవత్సరానికి స్వాగతం పలికారు.

జగదేవ్‌పూర్(గజ్వేల్): మండలంలోని అన్ని గ్రామాల్లో యువత, నాయకులు, చిన్నపెద్ద అన్ని వర్గాల ప్రజలు ఘనంగా నిర్వహించారు. తెల్లవారుజామునే వాకిళ్లల్లో కల్లాపులు చల్లి తీరొక్క రంగులతో ముగ్గులు వేశారు. ఇంటి ముగింట కొత్త ఏడాది శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

ఘనంగా నర్సారెడ్డి జన్మదిన సంబరాలు



గజ్వేల్‌లో నర్సారెడ్డి జన్మదిన వేడుకల్లో నాయకులు



వర్గల్‌లో పేదలకు దుప్పట్ల పంపిణీ

గజ్వేల్: రాష్ట్ర రోడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఆర్డీసీ) చైర్మన్, మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి జన్మదిన వేడుకలను సోమవారం గజ్వేల్‌లో ఆయన అభిమానులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నగర పంచాయతీ పరిధిలోని ప్రజ్ఞాపూర్ ఆశాజ్యోతి కేంద్రంలో అనాథ చిన్నారుల మధ్య కేక్‌ను కట్‌చేసి పండ్లు పంపిణీ చేశారు. పట్టణంలోని ప్రభుత్వాస్పత్రిలోనూ రోగులకు పండ్ల పంపిణీ జరిగింది. ఆ తర్వాత పాత తహసీల్దార్ కార్యాలయంలో అన్నదాన కార్యక్రమాన్ని భారీ ఎత్తున చేపట్టారు. కార్యక్రమంలో గజ్వేల్ ఎంపీపీ చిన్నమల్లయ్య, జెడ్పీటీసీలు జేజేల వెంకటేశంగౌడ్, ఎంబరి రాంచంద్రం, నాయకులు గోపాల్‌రెడ్డి, ఊడెం కృష్ణారెడ్డి, నాయిని యాదగిరి, ఎన్సీ రాజమౌళి, మహిపాల్‌రెడ్డి, సమీర్, రహీం, గంట శంకరయ్య, నిమ్మ రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

వర్గల్(గజ్వేల్): గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే, తెలంగాణ ఆర్డీసీ చైర్మన్ తూంకుంట నర్సారెడ్డి జన్మదినోత్సవ సంబరాలు తన సొంత గ్రామం వర్గల్‌లో సోమవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా టీఆర్ఎస్ నేతలు రంగారెడ్డి, తోట ముత్యాలు, విద్యాకుమార్, గోపాల్‌రెడ్డి, జెడ్పీటీసీ పోచయ్య, తాళ్ల ప్రభుదాస్‌గౌడ్, మల్లారెడ్డి తదితర నేతలు కేక్ కట్ చేసి సంబరాలకు శ్రీకారం చుట్టారు. పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. రోగులకు పండ్లు పంపిణీ చేశారు. గ్రామస్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో పార్టీ అభిమానులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

Zone Guide

నేడు మర్పడ్గలో ఆర్ద్రా మహోత్సవం




సంతానమల్లికార్జునస్వామి ఆలయం

కొండపాక (గజ్వేల్): కల్యాణీ చాలుక్యుల కాలంలో వెలసిన కొండపాక మండలంలోని మర్పడ్గలోని విజయదుర్గా సమేత సంతాన మల్లికార్జున స్వామి దేవాలయంలో మంగళవారం ఆర్ద్రా మహోత్సవాన్ని నిర్వహించడం జరుగుతుందని విజయదుర్గా సేవా సమితి ప్రతినిధి మార్యా రవీందర్ తెలిపారు.ఆర్ద్రా నక్షత్రం పౌర్ణమిని తిథిని పురస్కరించుకొని ఉదయం 8 గంటల నుంచి విశేష పూజలు, రుద్ర హవనం, నవావరణ హోమం నిర్వహిస్తున్నట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు. క్షేత్ర నిర్వాహకులు చెప్పెల హరినాథ శర్మ నేతృత్వంలో జరిగే ఉత్సవంలో ఉదయం 8 గంటలకు గణపతి పూజ, స్వస్తిహవచనం, నక్షత్ర దిక్పాలక నవగ్రహ దేవతా స్థాపన రుద్ర కలశ స్థాపన సంతాన మల్లికార్జున స్వామికి మహన్యాస పూర్వక విశేష పంచామృత అభిషేకం, రుద్రాభిషేకం, రుద్ర హవనం, నవావరణ హోమం , పూర్ణాహుతీ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. అనంతరం అన్న ప్రసాద వితరణ ఉంటుందన్నారు. కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని దేవుడి కృపకు పాత్రులు కావాలని రవీందర్ కోరారు.

ఇంటర్వ్యూ





అనిల్
అంశం : ఉచిత విద్యుత్
గజ్వేల్ విద్యుత్ శాఖ ఇన్‌చార్జి ఏడీఈ

గజ్వేల్:

సాక్షి: గజ్వేల్ సబ్‌డివిజన్ పరిధిలో ఎన్ని వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు ఉన్నాయి ?

జవాబు: సబ్‌డివిజన్ పరిధిలోని గజ్వేల్, ములుగు, వర్గల్, జగదేవ్‌పూర్, మర్కూక్ మండలాల్లో 22వేల వ్యవసాయ కనెక్షన్లు ఉన్నాయి.

సాక్షి: 24గంటల ఉచిత విద్యుత్ ప్రారంభమైందా..?

జవాబు: 24గంటల ఉచిత విద్యుత్ సరఫరా సిద్దిపేట జిల్లాకు ప్రారంభమై చాలా రోజులవుతుంది.

సాక్షి: ఆటోమెటిక్ స్టార్టర్ల తొలగింపు కార్యక్రమం ఎంతవరకు వచ్చింది ?

జవాబు: సబ్‌డివిజన్ పరిధిలోని సింగాటం, అనంతరావుపల్లి, కొడకండ్ల, బంగ్లా వెంకటాపూర్, పాములపర్తి, నెంటూరు తదితర గ్రామాల్లో ఇప్పటికే రైతులకు అవగాహన కల్పించి ఆటోమెటిక్ స్టార్టర్ల తొలగింపు ప్రక్రియను ముమ్మరం చేశాం. ఈ నెలాఖరులోగా సబ్‌డివిజన్‌లోని అన్ని గ్రామాల్లో తొలగింపు కార్యక్రమం పూర్తి చేస్తాం.

సాక్షి: 24గంటల విద్యుత్ సరఫరా నేపథ్యంలో రైతులకు మీరిచ్చే సూచనలు ?

జవాబు: ఆటోమెటిక్ స్టార్టర్ల తొలగింపు చాలా కీలకం. అవసరాన్ని బట్టి వ్యవసాయ పంపుసెట్లను రైతులు వాడుకోవడం మేలు.ఇది ఎంతగానో మేలు చేస్తుంది.

సాక్షి: వ్యవసాయ విద్యుత్ కనెక్షన్ల మంజూరుకు దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయా ?

జవాబు: సబ్‌డివిజన్ పరిధిలోని ఆయా మండలాలకు చెందిన అక్టోబర్ నాటికి పెండింగ్ దరఖాస్తులు పరిష్కరించాం. నవంబర్, డిసెంబర్ నెలలకు సంబంధించి 60 దరఖాస్తులు మాత్రమే పెండింగ్‌లో ఉన్నాయి.

ఈ గోతులు ఇంతేనా?



హుస్నాబాద్‌రూరల్: హుస్నాబాద్ మండలం కిషన్‌నగర్ సమీపంలో మిషన్ భగీరథ పనుల కోసం రోడ్డుకు ఇరువైపులా తవ్విన గుంతలను పూడ్చకపోవడంతో ప్రమాదకరంగా మారాయి. అధికారులు స్పందించి గుంతలు పూడ్చి వేయాలని స్థానికులు కోరుతున్నారు.

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 9490977500

‘ఉపాధి’కి ఊతం ఏది?

- అవగాహన కల్పించడంలో విఫలమవుతున్న సిబ్బంది
- ఆరునెలలుగా మండలంలో మందకొడిగా పనులు
- వ్యవసాయ అభివృద్ధి పనుల గురించి తెలియక నష్టపోతున్న రైతులు
- పనులు దొరకక కూలీల ఇబ్బందులు

హుస్నాబాద్‌రూరల్: ఉపాధిహామీ పథకం కింద ఎన్నో వ్యవసాయ అనుబంధ పనులు చేపట్టే అవకాశం ఉన్నా అధికారులు, సిబ్బంది నిర్లక్ష్యంతో అవి రైతులు, కూలీల దరికి చేరడం లేదు. ఈ పనుల ద్వారా రైతులకు ప్రయోజనం కలగడంతో పాటు కూలీలకు పనులు కల్పించే అవకాశం ఉన్నా అవగాహన కల్పించేవారు కరువయ్యారు. దీంతో కొన్ని చోట్ల రైతులు పనులు చేయించుకోవడానికి ముందుకు రావడం లేదు.

భూగర్భ జలాలు పెంపొందించే పనులు..

ఉపాధిహామి పథకంలో బాగంగా వ్యవసాయ భూ గర్భ జలాలు పెంచడానికి పామ్ పాండ్స్, చిన్ననీటి కుంటలు, చేపల చెరువుల తొవ్వడం, గుట్టల ప్రాంతంలో కందకాలు తవ్వే పనులు చేపట్టారు. ఈ పనుల ద్వార కూలీలకు సైతం పనులు దొరికాయి. పనులు జరిగిన ప్రాంతంలో భూ గర్భ జలాలు సైతం పెరిగాయని రైతులు చెబుతున్నారు. కానీ ఆరు నెలలుగా మండలంలో ఉపాధి హామీ పనులు జరగక కూలీలు ఇబ్బంది పడుతున్నారు.

వ్యవసాయ అనుబంధ పనులు..

పంట కాల్వలు, వర్మికంపోస్టు తయారీ యూనిట్లు, భూ అభివృద్ధి పనులు చేసేందుకు ఉపాధిహామీ పథకంలో అవకాశం కల్పించారు. రైతుల వ్యవసాయ భూముల్లో 20మీ.వెడల్పు–20మీ పొడవుతో నీటి గుంత నిర్మాణానికి ప్రభుత్వం రూ.2.71 లక్షలు, 12–12 మీటర్లకు రూ.59 వేలను ప్రభుత్వం బిల్లులు అందిస్తుంది. ఈ పనులు చేయడం ద్వారా ఆ రైతు కుటుంబంతో పాటు అనేక మందికి పని దొరుకుతుంది. మెట్ట ప్రాంతం రైతులు నీటి గుంత నిర్మించుకుంటే ఒక వర్షానికి ట్యాంకులోకి వచ్చిన నీటితో పంటలకు నీరందించవచ్చు. వర్షాలు ఆశించిన స్థాయిలో కురవని సమయంలో సైతం పంటను కాపాడుకోవచ్చు. వీటితో పాటు వ్యవసాయ భూములకు సరిహద్దు కట్టలు నిర్మించడం, కళ్లాల నిర్మాణం, బావుల్లో పూడిక తీత, పశువుల దహార్తి తీర్చుటకు నీటి తొట్టీల నిర్మాణం, పశుగ్రాసం పెంపకం, పశువుల పాకల నిర్మాణం వంటి పనులను ఉపాధి హామీ పథకం కింద చేపట్టవచ్చు.



మీర్జాపూర్ గుట్టల్లో తవ్విన కంటూరు కందకాలు

రైతులకు అవగహన లోపం....

సిబ్బంది నిర్లక్ష్యం...

ఉపాధిహామిలో వ్యవసాయ అభివృద్ధికి ఇలా చాల పనులు ఉన్నప్పటికీ రైతులకు అవగాహన కల్పించడంలో ఉపాధిహామీ సిబ్బంది విఫలమవుతున్నారు. ఉపాధిహామి సిబ్బంది తీరుతో ప్రభుత్వం ఇచ్చే కొద్ది పాటి వరాలు పల్లె రైతులకు అందని ద్రాక్షగానే మిగిలిపోతున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి వ్యవసాయానికి, ఊరుకు ఉపయోగపడే పనుల గురించి గ్రామాల వారిగా అవగాహన కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

అవగాహన కల్పిస్తాం..



వ్యవసాయ రంగానికి ఉపయోగపడే పనుల గురించి గ్రామాల వారిగా రైతులకు అవగాహన కల్పిస్తున్నాం. వారికి అవసరమైన పశువుల పాకలు, పశువులకు తాగునీటి తొట్టిలు నిర్మింస్తున్నాం. వ్యవసాయ భూముల్లో నీటి గుంతలు తొవ్వకోవాలని చెప్పినా భూమి వృథా అవుతుందని ఎవరూ ముందుకు రావడం లేదు. వాటి వల్ల కలిగే ప్రయోజనాల గురించి మళ్లీ అవగాహన కల్పిస్తాం. రైతులకు ఉపయోగపడే పనులు చేయిస్తాం.

–కొత్త అశోక్‌రెడ్డి,ఎంపీడీఓ

న్యూస్ బాక్స్

గీత కార్మికులపై ప్రభుత్వానిది సవతి ప్రేమ

హుస్నాబాద్: ఎన్నికల్లో లబ్ధి కోసమే తెలంగాణ ప్రభుత్వం గీత కార్మికులపై సవతి ప్రేమ చూపిస్తుందని బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ కన్వీనర్ పచ్చిమట్ల రవీందర్‌గౌడ్ మండిపడ్డారు. సోమవారం ఆయన మాట్లాడుతూ..ఎన్నికల సమయంలోతెలంగాణ ప్రభుత్వం తాటి చెట్టుపై నుంచి మృతి చెందిన గీత కార్మికులకు రూ.2 లక్షల నుంచి రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించిందన్నారు. కానీ గడిచిన మూడున్నర ఏళ్లలో మృతి చెందిన ఏ ఒక్క కార్మికుడికి కూడా రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వలేదన్నారు. విచ్చలవిడిగా ఏర్పాటు చేస్తున్న బార్లు, వైన్ షాపులు, గ్రామాల్లో అనధికార బెల్టుషాపులతో కల్లు గీత వృత్తి కనుమరుగయ్యే పరిస్థితి నెలకొందని రవీందర్‌గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు.

నిరంతర విద్యుత్ సరఫరాపై హర్షం

అక్కన్నపేట(హుస్నాబాద్): తెలంగాణ ప్రభుత్వం వ్యవసాయానికి 24 గంటల విద్యుత్ సరఫరా చేయడం హర్షనీయమని రైతు సంఘం మండలాధ్యక్షుడు పిచర వేంకటేశ్వర్లురావు అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ..గత ప్రభుత్వాల హయంలో కరెంట్ కష్టాలతో అన్నదాతలు ఆత్మహత్యలు చేసుకున్నారన్నారు. కేసీఆర్ ప్రభుత్వం అధికారంలో వచ్చిన తర్వాత రైతులకు మంచి రోజులు వచ్చాయన్నారు.

మృతి చెందిన గొర్రెలకు ఇన్సూరెన్స్ చెల్లించాలి

మద్దూరు(హుస్నాబాద్): గొల్ల కుర్మల అభివృద్ధికి ప్రభుత్వం అందించిన గొర్రెలకు ఇన్సూరెన్స్ డబ్బులు అందించాలని లద్నూర్ గొల్ల, కుర్మల సోసైటీ చైర్మన్ బెడద కొమురయ్య ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం ఆయన మాట్లాడుతూ.. కేసీఆర్ గొల్ల కుర్మల అభ్యున్నతి కృషి చేస్తున్నాడన్నారు. గొల్ల కుర్మలకు గొర్రెలు అందించినందుకు సంఘం తరుపున కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వం అందించిన గొర్రెల్లో కొన్ని రోగాల వచ్చి మరణిస్తున్నాయన్నారు. వాటికి ఇన్సూరెన్స్ ద్వారా పరిహారం అందించాలని కోరారు. కార్యక్రమంలో కర్రె బాలయ్య, గుత్తి ఐలయ్య, బెజాడి బాలమల్లు, కొమురయ్య పాల్గొన్నారు.

హ్యాపీగా న్యూ ఇయర్

హుస్నాబాద్:డివిజన్ వ్యాప్తంగా నూతన సంవత్సర ప్రారంభ వేడుకలు ఘనంగా జరిగాయి. పట్టణంలోని మైనార్టీ బాలికల రెసిడెన్సియల్ పాఠశాల, బీసీ సంక్షేమ హస్టల్‌లో ఎమ్మెల్యే సతీష్‌కుమార్ విద్యార్థులతో కలిసి నూతన సంవత్సర వేడుకలను జరుపుకున్నారు. కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ రాయిరెడ్డి రాజిరెడ్డి, నగర పంచాయతీ చైర్మన్ సుద్దాల చంద్రయ్య, ఎంపీపీ భూక్య మంగ, ఏఎంసీ చైర్మన్ లింగాల సాయన్న, టీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కర్ర శ్రీహరి, దేవేందర్‌రావు తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే సతీశ్‌కుమార్‌కు కేక్ తినిపిస్తున్న విద్యార్థులు

ఏసీపీ కార్యాలయంలో...

నూతన సంవత్సర వేడుకలను స్థానిక ఏసీపీ కార్యాలయంలో పోలీసులు ఘనంగా నిర్వహించారు. అనంతరం ఏసీపీ ఆధ్వర్యంలో డివిజన్‌లోని పోలీస్ అధికారులు సీపీ శివకుమార్‌ను కలిసి పుష్ప గుచ్చం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో సీఐలు శ్రీనివాస్‌జీ, చంద్రశేఖర్ గౌడ్, ఎస్ఐలు సంజయ్, తిరుపతి, పాపయ్య నాయక్, లక్ష్మణ్‌రావు, కే. సతీశ్ పాల్గొన్నారు.



ఏసీపీ మహేందర్‌కు శుభాకాంక్షలు చెబుతున్న సిబ్బంది

లోకల్ వాయిస్

రోడ్డు విస్తరణ పనులు చేపట్టాలి



హుస్నాబాద్: హుస్నాబాద్ పట్టణంలోని గాంధీ చౌరస్తా నుంచి మల్లెచెట్టు చౌరస్తా వరకు రోడ్డు విస్తరణ పనులు చేపట్టాలి. రోజు రోజుకు పట్టణం విస్తరించి వాహనాల రాకపోకలు పెరుగుతున్నాయి. ఈ రహదారి ఇరుకుగా ఉండటంతో వాహన రాకపోకలకు ఇబ్బందులు తలెత్తుతున్నాయి. ప్రభుత్వం నిధులు మంజూరు చేసి రోడ్డును వెడల్పు చేయాలి.

అయిలేని మల్లికార్జున్‌రెడ్డి,
సింగిల్ విండో డైరెక్టర్

మరిన్ని జోన్ వార్తలు
12వ పేజీలో...



మన హుస్నాబాద్
సాక్షి సిద్దిపేట
మంగళవారం | జనవరి | 2 | 2018

వెండితెర



వెంకటేశ్వర థియేటర్:
హలో!
(ముల్కనూర్)
అన్నపూర్ణ టాకీస్:
ఎంసీఏ(మిడిల్ క్లాస్ అబ్బాయి)



పొట్లపల్లికి.. పోటెత్తిన భక్తులు..

హుస్నాబాద్‌రూరల్: పొట్లపల్లి స్వయం భూ రాజేశ్వర స్వామి దర్శనం కోసం సోమవారం భక్తులు భారులు దీరారు. నూతన సంవత్సరం ప్రారంభం రోజు కావడంతో చుట్టు పక్కల గ్రామాల నుంచి యువతీ, యువకులు స్వామి వారి దర్శనానికి భారీగా తరలివచ్చారు. అర్చకులు వెంకటనర్సింహశర్మ ఆధ్వర్యంలో ఆలయంలో ప్రత్యేక పూజలు జరిగాయి.

ఎడ్యుకేషన్ హబ్‌గా హుస్నాబాద్

తీర్చిదిద్దుతామన్న ఎమ్మెల్యే సతీశ్‌కుమార్

హుస్నాబాద్: డిగ్రీ, పాలిటెక్నిక్ కళాశాలతో పాటు అన్ని రెసిడెన్షియల్ పాఠశాలు నెలకొల్పబడిన హుస్నాబాద్ రానున్న కాలంలో ఎడ్యుకేషన్ హబ్‌గా అభివృద్ధి చెందుతుందని ఎమ్మెల్యే సతీశ్‌కుమార్ అన్నారు.పట్టణంలోని మైనార్టీ బాలికల రెసిడెన్సియల్ పాఠశాలలో ప్యూరిఫైడ్ వాటర్ ప్లాంట్‌ను ఎమ్మెల్యే సోమవారం ప్రారంభించారు. పాఠశాలలో విద్యాబోధన, సౌకర్యాలు, ఉపాధ్యాయులు, విద్యార్థుల హాజరు శాతాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ..విద్యార్థులు ప్రాథమిక స్థాయి నుంచి ఆంగ్లంపై పట్టు సాధించాలని ఆకాంక్షించారు. ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకొని విద్యార్థులు ఉన్నత స్థానానికి చేరుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ రాయిరెడ్డి రాజిరెడ్డి, నగర పంచాయతీ చైర్మన్ సుద్దాల చంద్రయ్య, ఎంపీపీ భూక్య మంగ, ఏఎంసీ చైర్మన్ లింగాల సాయన్న, జెడ్పీటీసీ బిల్లా వెంకట్‌రెడ్డి, టీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి కర్ర శ్రీహరి, పేర్యాల దేవేందర్‌రావు, ప్రిన్సిపాల్ దామోదర్‌రెడ్డి, టీఆర్ఎస్ మండలాధ్యక్షుడు వెంకట్రాంరెడ్డి, ఎడబోయిన తిరుపతిరెడ్డి, కౌన్సిలర్లు ఇంద్రాల సారయ్య, గోవింద్ రవి, లక్ష్మణ్ నాయక్, దండి లక్ష్మి, అన్వర్‌పాష, సహేరా బేగమ్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే సతీశ్‌కుమార్

డబుల్ బెడ్రూం ఇళ్ల నిర్మాణాలను పరిశీలించిన ఎమ్మెల్యే

హుస్నాబాద్ పట్టణంలో నిర్మిస్తున్న డబుల్ బెడ్రూం ఇళ్ల పనుల్లో జాప్యం చేయవద్దని ఎమ్మెల్యే సతీష్‌కుమార్ గుత్తేదారులకు సూచించారు. సోమవారం డబుల్ బెడ్రూం నిర్మాణ పనులను ఎమ్మెల్యే పరిశీలించారు. పనులు జరుగుతున్న తీరుపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..నాసిరకంగా పనులు చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. నిర్మాణాలను గడువు లోగా పూర్తి చేయాలని గుత్తేదారులు, అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ రాయిరెడ్డి రాజిరెడ్డి పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

తెలంగాణ వికాస సమితి వారు రూపొందించిన 2018 క్యాలెండర్‌ను ఎమ్మెల్యే సతీశ్‌కుమార్ సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..నూతన సంవత్సరంలో అన్ని వర్గాల ప్రజలకు ఆనందంగా ఉండాలని ఆకాంక్షించారు. తెలంగాణ వికాస సమితి అనేక సామాజిక కార్యక్రమాలు నిర్వహించి ప్రజలను చైతన్యవంతులుగా తీర్చిదిద్దాలని ఎమ్మెల్యే కోరారు. కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ రాయిరెడ్డి రాజిరెడ్డి, నగర పంచాయతీ చైర్మన్ సుద్దాల చంద్రయ్య, ఎంపీపీ భూక్య మంగ, తెలంగాణ వికాస సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు కవ్వ లక్ష్మారెడ్డి, నాయకులు చింతకింది శ్రీనివాస్, సీతారాంరెడ్డి, కక్కెర్ల రవీందర్, బూట్ల రాజమల్లయ్య, కిషన్ నాయక్, తిరుపతిరెడ్డి, సావుల వెంకటస్వామి,కౌన్సిలర్లు ఇంద్రాల సారయ్య, దండి లక్ష్మి పాల్గొన్నారు.

విశ్వనాదాలు కవితా సంపుటి ఆవిష్కరణ

హుస్నాబాద్: నూతన సంవత్సరంలో నగర పంచాయతీ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని మాజీ ఎంపీపీ ఆకుల వెంకట్ ఆకాంక్షించారు. నగర పంచాయతీ సమావేశ మందిరంలో సోమవారం స్ఫూర్తి సంస్థ ఆధ్వర్యంలో న్యూ ఇయర్ వేడుకలను నిర్వహించారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు. అనంతరం రచయిత కామారపు విశ్వనాథం రచించిన విశ్వనాదాలు కవితా సంపుటిని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రచయిత శ్రీదాస్యం లక్ష్మయ్య మాట్లాడుతూ..వాస్తవ విషయాలే కవితా వస్తువుగా స్వీకరించి రచించిన కథా సంపుటి విశ్వనాదాలు అని అన్నారు. విశ్రాంత జీవితంలో అనుభవాలే కవితలుగా మరల్చిన రచయిత విశ్వనాథమని అన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్ గాదెపాక రవీందర్, స్ఫూర్తి అసోసియేషన్ అధ్యక్షుడు పందిల్ల శంకర్, రచయితలు కామారపు విశ్వనాథం, గుండోజు శంకర్, రాంకిషన్‌రావు, వీర సోమయ్య, కొండ చిన్నమల్లయ్య, సుజాత దేవి, బూట్ల రాజమల్లయ్య, నాగిల్ల కృష్ణమూర్తి, స్ఫూర్తి ప్రతినిధులు మంచాల రవీందర్, కక్కెర్ల రవీందర్, సుదర్శన్, పూల గోపాల్‌రెడ్డి, సాంబమూర్తి పాల్గొన్నారు.



పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న వివిధ సంఘాల ప్రతినిధులు

కోలాటాల ప్రదర్శన

హుస్నాబాద్: తెలంగాణ కోలాటం అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం కోలాట నృత్య ప్రదర్శనలు నిర్వహించారు. ఇటీవల హైదరాబాద్‌లో జరిగిన ప్రపంచ తెలుగు మహాసభల్లో ఈ ప్రాంత మహిళలు కోలాట ప్రదర్శనలు చేసి ప్రశంసలు పొందారు. కౌన్సిలర్ గాదెపాక రవీందర్ మహిళలకు సర్టిఫికెట్లను అందించారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు చొప్పరి శ్రీనివాస్, బండి పుష్ప, వెంకటేశం, మహిళా కళాకారులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

బ్యాడ్మింటన్ పోటీలు



విజేతలకు బహుమతులు అందిస్తున్న పీఈటీ వెంకటనర్సయ్య

హుస్నాబాద్: జేవీన్ అకాడమి ఆధ్వర్యంలో నూతన సంవత్సరం సందర్భంగా ఆదివారం రాత్రి పట్టణంలో బ్యాడ్మింటన్ పోటీలను నిర్వహించారు. అనంతరం క్రీడా కారులు కేక్‌ను చేసి నూతన సంవత్సర ప్రారంభ వేడుకలు నిర్వహించారు. అనంతరం క్రీడా పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందించారు. కార్యక్రమంలో పీఈటీ జంగపల్లి వెంకటనర్సయ్య, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

ముంగిట్లో ముగ్గులు



కోహెడ(హుస్నాబాద్): కొత్త సంవత్సరాన్ని పురస్కరించుకొని గ్రామాల్లో సందడి నెలకొంది. మహిళలు, యువతులు ఇంటి ముంగిట ముగ్గులు వేసి.. న్యూ ఇయర్ –2018కు స్వాగతం పలికారు.

Zone Guide

నేడు ముత్తిరెడ్డి పర్యటన

మద్దూరు(హుస్నాబాద్): మండలంలోని పలు గ్రామాల్లో చేపట్టనున్న అభివృద్ధి పనుల శంకుస్థాపనకు జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి ఈ నెల 2న హాజరు కానున్నట్లు ఎంపీపీ మంద మాధవియాదగిరి, బద్దిపడిగ కృష్ణారెడ్డి, మలిపెద్ది మల్లేషం తెలిపారు. సోమవారం వారు మాట్లాడుతూ..మద్దూరు, లద్నూర్, బెక్కల్ లో స్మశాన వాటికల నిర్మాణం, వంగపల్లిలో సీసీ రోడ్డు నిర్మాణం, బెక్కల్‌లో దూర్గామాత ఆలయ నిర్మాణానికి భూమి పూజ తదితర కార్యక్రామాల్లో ఎమ్మెల్యే పాల్గొననున్నట్లు చెప్పారు. అనంతరం వివిధ పార్టీలకు చెందిన పలువురు ఎమ్మెల్యే సమక్షంలో టీఆర్ఎస్‌లో చేరనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో బర్మ రాజమల్లయ్య, మాడిశెట్టి శోభారాణి, గుండె వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

హుస్నాబాద్‌రూరల్: హుస్నాబాద్ మండలం పోతారం (ఎస్) విద్యుత్ సబ్‌స్టేషన్‌లో పరిధిలో మంగళవారం ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పలు చోట్ల మరమ్మతుల దృష్ట్య విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ మోహన్ సోమవారం తెలిపారు. రైతులు, వినియోగదారులు సహకరించాలని కోరారు.

3న విద్యుత్ సమస్యల పరిష్కారానికి గ్రీవెన్స్‌డే

హుస్నాబాద్: విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేధికను ఈ నెల 3న స్థానిక సెక్షన్ కార్యాలయంలో నిర్వహించనున్నట్లు ఏడీ గోపాల్‌రెడ్డి సోమవారం తెలిపారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం, విద్యుత్ హెచ్చు తగ్గు సమస్యలు, మీటర్ సమస్యలు, విద్యుత్‌లో బిల్లుల్లో సమస్యలు, కొత్త సర్వీస్‌లు ఇచ్చుటలో జాప్యం, యాజమాన్య బదిలీ, విద్యుత్ సరఫరా పునరుద్ధరణ, టారిఫ్, కేటగిరీ మార్పు, ట్రాన్స్‌ఫార్మర్ల మరమ్మత్తుల వంటి సమస్యలను ఫోరంలో ఫిర్యాదు చేసి సమస్యలు పరిష్కరించుకోవాలని ఏడీ సూచించారు.

ఇంటర్వ్యూ

సుద్దాల చంద్రయ్య
అంశం : పట్టణ అభివృద్ధి
నగర పంచాయతీ చైర్మన్



హుస్నాబాద్:

ప్రశ్న: హుస్నాబాద్ పట్టణ అభివృద్ధి కోసం ఏలాంటి చర్యలు తీసుకుంటున్నారు.

జవాబు: మంత్రి హరీశ్‌రావు, ఎమ్మెల్యే సహకారంతో అత్యధిక నిధులతో పట్టణ సమగ్రాభివృద్ధి కోసం కృషి చేస్తున్నాం.

ప్రశ్న: పట్టణంలోని అనేక వార్డుల్లో సీసీ రోడ్లు, మురికి కాల్వల నిర్మాణం చేపట్టలేదు?

జవాబు: మంత్రి కేటీఆర్ పట్టణ అభివృద్ధికి రూ.15 కోట్లు మంజూరు చేశారు. ఆ నిధులతో అన్ని వార్డుల్లో సీసీ రోడ్లు, మురికి కాల్వల నిర్మాణాలు పూర్తి చేస్తాం.

ప్రశ్న: పట్టణాభివృద్ధికి నిధులు విడుదల అయ్యాయా?

జవాబు: ప్రస్తుతం రూ.5 కోట్లు విడుదల అయ్యాయి. మరో పది కోట్ల రూపాయలకు ప్రతిపాదనలు పంపించాం.

ప్రశ్న: పట్టణాన్ని సుందరీకరించడానికి ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు.

జవాబు: పట్టణంలోని ఆరు కూడళ్లను సుందరీకరణ చేసేందుకు మంత్రి హరీశరావు నిధులు మంజూరు చేశారు.

ప్రశ్న: ఒక్కో కూడలికి ఎన్ని నిధులు మంజూరయ్యాయి.

జవాబు: ఒక్కో కూడలికి రూ.10లక్షలు మంజూరయ్యాయి.

ప్రశ్న: పనులు ఎప్పుడు ప్రారంభమవుతాయి.

జవాబు:జవాబు: అధికారులు ఎస్టిమేషన్ చేసి ఉన్నతాధికారులకు పంపారు. త్వరలోనే పనులు ప్రారంభమవుతాయి.